ఆధునిక తెలుగు వ్యాకరణం

894.8275
శివ -- ఆధు
40607

సంపాదకుడు
ఎమ్. రామప్ప

రచయిత
డా॥ఎన్. శివరామమూర్తి

అంతర్జాతీయ తెలుగు సంస్థ
హైదరాబాదు-500027 ఇండియా

40607

అంతర్జాతీయ తెలుగు సంస్థ

1975లో జరిగిన మొదటి ప్రపంచ మహాసభలలో చేసిన నిర్ణయం ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంతర్జాతీయ తెలుగు సంస్థను స్థాపించింది. అప్పటి భారత రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దిన్ ఆలీ అహమ్మద్ 1976 సెప్టెంబరు 8న ప్రారంభించారు. అప్పటి విద్యా, సాంస్కృతిక శాఖామాత్యులు శ్రీ మండలి కృష్ణారావు ఈ సంస్థ మొదటి అధ్యక్షులు. ఆ తర్వాత విద్యా సాంస్కృతిక శాఖామాత్యులు శ్రీ భవనం వెంకట రామారెడ్డి కొంతకాలంపాటు యీ సంస్థ అధ్యక్షులుగా పని చేశారు. మళ్ళీ 1981లో శ్రీ మండలి వెంకట కృష్ణారావు [illegible] అక్టోబరు, నవంబరు, డిసెంబరులలో శ్రీ మామిడిహూడి గోపాలకృష్ణ అధ్యక్షులుగా ఉన్నారు. ప్రస్తుతం శ్రీ వందేమాతరం రామచంద్రరావు యీ సంస్థ అధ్యక్షులు

ఈ సంస్థ కేవలం ఇతర రాష్ట్రాలలోను, ఇతర దేశాలలోను ఉన్న తెలుగువారికి సాంస్కృతికంగాను, భాషాపరంగాను సహాయ, సహకారాలను అందించడానికి ఏర్పడినది. క్రిందటి ఆరు సంవత్సరాల్లోను తెలుగువారికి తన శాయశక్తులా సహాయ సహకారాలందించింది.

ఉపాధ్యాయ శిక్షణ శిబిరాలు :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక సహాయంతో యింతవరకు సంస్థ 8 ఉపాధ్యాయ శిక్షణ శిబిరాలు నిర్వహించింది మొదటిది హైదరాబాదులో అయిదు గురు మారిషస్ ఉపాధ్యాయుల కోసం నిర్వహించింది. రెండవకోర్సు కూడ హైదరాబాదులోనే జరిపాం. మూడోదిమద్రాసులోను, నాలుగోది పాండిచ్చేరిలోను, అయిదోది గుడియాత్తంలోను,ఆరోది బెంగుళూరులోను జరిపాం. ప్రతికోర్సులోను 40 నుంచి 47 మందివరకు పాల్గొన్నారు. ఇందులో మొదటికోర్సు 4 మాసాలు రెండోది 3 వారాలపాటు. మిగతా నాలుగు కోర్సులు ఒక్కొక్కటి రెండువారాల పాటు జరిగాయి. ఈ శిబిరంలో తెలుగుభాష ఆధునిక పద్ధతుల్లో ఎలా బోధించాలి అన్న విషయం గురించి బోధించడం జరిగింది వివిధ కోర్సుల్లో ఉపాధ్యాయులు చాల ఉత్సాహంతో పాల్గొన్నారు.

భాషాబోధనలో కోర్సులు – పుస్తకాలు :

తెలుగుభాష నేర్చుకోనేవారికి కూడా ఆధునిక పద్ధతుల్లో సంస్థ కోర్సు

ఆధునిక తెలుగు వ్యాకరణం

సంపాదకులు

మాతేటి వీరామప్ప

రచయిత

డా॥ యన్. శివరామమూర్తి

అంతర్జాతీయ తెలుగు సంస్థ

హైదరాబాదు

ఇండియా

(C) సర్వహక్కులు అంతర్జాతీయ తెలుగు సంస్థవి

మొదటి ముద్రణ 1000 ప్రతులు

మార్చి 1981

C.4213

494825

వెల రూ. 12-00

అమెరికను డాలర్లు 2



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ధన సహాయంతో అంతర్జాతీయ తెలుగు సంస్థ డైరెక్టరుగారిచే ప్రకాశితమైనది. ముద్రణ : సమతా పవర్ ప్రెస్, బసంత్ థియేటర్ దగ్గర, హైదరాబాదు.

ఇందులో

ఆధునిక ప్రామాణిక తెలుగు	1
పరిభాష	1
ధ్వని ప్రకరణం	11
పద ప్రకరణం	33
వాక్య ప్రకరణం	91
సహాయాల ప్రకరణం	128
లిపి ప్రకరణం	153

మా మాట

అంతర్జాతీయ తెలుగు సంస్థ స్థాపించి ఆరు సంవత్సరాలు కావస్తుంది. క్రిందటి నాలుగు సంవత్సరాల్లో మారిషస్ తెలుగు ఉపాధ్యాయులకొక శిక్షణ శిబిరం, భారతదేశంలో వివిధ రాష్ట్రాలలో తెలుగు బోధిస్తున్న ఉపాధ్యాయులకు అయిదు శిక్షణ శిబిరాలు నిర్వహించాం. ఈ శిక్షణ శిబిరాల్లో ఆధునిక తెలుగు వ్యాకరణంకూడ బోధించవలసిన అవసరం ఏర్పడింది. ఆధునిక తెలుగు అవసరాన్ని సమాజం గుర్తించి అన్ని రంగాలలోను క్రమేపి ఆధునిక తెలుగు వాడకం ఎక్కువౌతుంది. ఆలా వాడుక తెలుగు ఉపయోగం పెరుగుతున్న కొద్ది, దీనికొక వ్యాకరణం వ్రాయించి అచ్చు వేస్తే ఉపయోగపడుతుందని అనిపించింది. ఇటాలియనులకు, రష్యనులకు తెలుగు చెప్పేటప్పుడు ఈ అవసరం యింకా పెరిగింది. వీటి ఫలితమే మీ చేతిలో ఉన్న యీ 'ఆధునిక తెలుగు వ్యాకరణం'.

తెలుగు వర్ణనాత్మక వ్యాకరణమ్మీద కృషి చేసిన డా॥ శివ రామమూర్తికి యీ పని అప్పగించాము. దీని రాత ప్రతి తయారయి నంతనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు దీని ముద్రణకు తక్షణ మంజూరు చేశారు. ఇలా ప్రోత్సహించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారికి మా సంస్థ తరఫున కృతజ్ఞతలు.

ఈ వ్యాకరణం బాగా ఉపయోగపడేందుకు దీన్ని యింకా మెరుగు పరచడానికి తగిన సలహాలిచ్చి తోడ్పడతారని ఆశిస్తూ,

మాచేటి రామప్ప
డైరెక్టరు

నా మాట

ఆధునిక వ్యావహారిక తెలుగుమీద ఎన్నో పరిశోధనలు జరిగాయి. జరుగుతున్నాయి. దీని అవసరాన్ని గుర్తించి భవిష్యత్తులోకూడ జరుగుతూనే ఉంటాయి అయితే యింతవరకు ఆధునిక తెలుగు గురించి పూర్తి వ్యాకరణం రాలేదు. ఒకటో, రెండో వ్యాకరణాలు వచ్చినా అవి బాల వ్యాకరణాన్ని జాగ్రత్తగా అనుకరించినవనే చెప్పాలి

ఈ వ్యాకరణం ఆధునిక భాషా శాస్త్ర దృష్టితో ఆధునిక తెలుగును విశ్లేషించి రాసిన చిన్న వ్యాకరణం ఆధునిక తెలుగు అన్నది చాల విస్తృ చార్థంలో వాడే పదం ఈ పదం గురించి ముందు ముందు వివరించడం జరిగింది. ఆధునిక తెలుగు కడతటికి వ్యాకరణం రాయడం చాల కష్టమైన పని. ఆధునిక తెలుగులో ఒక శైలికి మాత్రమే యీ వ్యాకరణం పనికొస్తుంది. ఎక్కడో తప్ప మాండలికాల జోలికి పోలేదు. దీనిలో సహ శైలుల ప్రకరణం కూడ చేర్చాం. కాని యీ సహశైలుల ప్రకరణంలోకూడ మిగతా శైలుల గురించి ఒక్కరవ్వ స్పృశించడం మాత్రమే జరిగింది. ఇది సమగ్రమైన పరిశీలన కాదు. అయినా నేడు మనం వాడుతున్న తెలుగులో ఒకశైలి గురించి, అందులోని వ్యాకరణ విశేషాల గురించి క్షుణ్ణంగా సోదాహరణంగా పరిశీలించడం జరిగింది. ఆధునిక తెలుగుకు ఈ రోజు కొత్త స్థితి కలిగింది దీనివల్ల తెలుగు రాజభాషగాను, మాధ్యమంగాను ప్రభుత్వంవారు ప్రోత్సహిస్తున్న నాటినుంచి స్కూళ్ళలోను, కళాశాలల్లోను యీ తెలుగు ఉపయోగిస్తే సరిపోతుందని నిర్ణయాలు జరిగినా యిది యింకా సరిగ్గా అమలులోకి రాలేదు కాని యిది త్వరలో అమలు జరుగుతుంది. సమాజిక ఆలోచనలో వస్తున్న మార్పు ఎవ్వరూ ఆపలేరు. ఇటువంటి పరిస్థితుల్లో వాడుక తెలుగుకు ఒక మంచి వ్యాకరణం అవసరం. ఇప్పటికీ చాలమంది వాడుక తెలుక్కి వ్యాకరణం లేదనే వారున్నారు. న్యాయంగా ఆలోచిస్తే మనం వాడుతున్న తెలుగుకే ఎంతో చిక్కైన వ్యాకరణం ఉంది

ఇందులో చాల మట్టుకు నేను 1983లో రాసిన పిహెచ్.డి. సిద్ధాంత వ్యాసమే ఆధారం. ఆ తర్వాత 12 సంవత్సరాల్లో చాల కొత్త పరిశోధనలు వచ్చాయి. ఇవి కొత్త సిద్ధాంతాలతో వ్యాకరణ విశేషాల్ని విశ్లేషించి

రాయడం జరిగింది. ఇటువంటి వాటి జోలికి పోలేదు. నిర్వచనాల్లో గొడవలు, సిద్ధాంత చర్చల్లో బేధాభిప్రాయాల జోలికి పోలేదు. అందువల్ల యిది కేవలం వర్ణనాత్మకంగానే నిలిచిపోయింది. ఇంతలో అక్కడక్కడ సవరణలు చేయ వలసిన అవసరం ఉంది ఈ వ్యాకరణం ఉపయోగించేవారు యిటువంటి సలహాలు యిచ్చి దీన్ని యింకా ఉపయోగపడేట్టు సహాయపడమని కోరు తున్నాను.

కృతజ్ఞతలు

దీని రాతప్రతిని ప్రచురణకు అంగీకరించి, యీ వ్యాకరణం ఉపయో గించేవారికి యింకా బాగా ఉపయోగపడడానికి సలహాలిచ్చిన మా సంస్థ బోర్డు సభ్యులు డా॥ వావిలాల గోపాలకృష్ణయ్యగారికి, శ్రీ దేవులపల్లి రామానుజరావు గారికి, డా॥ మోటూరి సత్యనారాయణగారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. దీని రాత ప్రతి కొంతభాగం చదివి సవరణలపు సలహాలిచ్చిన డా॥ బూచరాజు రాధాకృష్ణగారికి, డా॥ ముదిగొండ వీరభద్రశాస్త్రిగారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఎప్పుడూ ఉత్సాహపరిచి దీని ముద్రణ చురుకుగా చేయించిన మా మైక్వరు మాచేటి రామప్పగారికి, దీని ప్రూఫులు దిద్దడంలో సాయపడిన మా కమ్ముడు వై. జగన్నాధనాయుడికి, జాగ్రత్తగా అచ్చువేసిన శ్రీ సమతా పవర్ ప్రెస్ వారికి, కవర్ డిజైను తయారుచేసి యిచ్చిన అమర్ మోహనులకు కృతజ్ఞతలు.

ఎన్. శివరామమూర్తి

ఆధునిక ప్రామాణిక తెలుగు

1 ఆధునిక తెలుగు

ఆధునిక తెలుగు అంటే ప్రస్తుతావసరాలకు ఉపయోగించే తెలుగు అని చెప్పుకోవచ్చు. తెలుగుతో ప్రస్తుతమైన అవసరాలు చాల ఉన్నాయి. ముఖ్యంగా ఒకరితో ఒకరు మాట్లాడేటప్పుడు ఉపయోగించే తెలుగు, ఒకరితో మరొకరు లిపి మూలకంగా అభిప్రాయాలను తెలుపుకోవడానికి ఉపయోగించే తెలుగు, తెలుగు నేర్చుకొనే పిల్లల అవసరాలను, భాషాబోధనలో ముఖ్యమైన ఉద్దేశాలను పురస్కరించుకొని పాఠశాలల్లో ఉపయోగించే తెలుగు, పత్రికల్లోను, రేడియో, టి.వి. మొదలయిన ప్రచార/ప్రసార సాధనాలలో ఉపయోగించే తెలుగు, సాహిత్య జగత్తులో ప్రజలకు తమభాష స్పష్టంగా అర్థమవుతుందని కవులువాడే తెలుగు-ఇలా ఆధునిక అవసరాలు చాల చెప్పుకోవచ్చు ఇంకా క్లుప్తంగా చెప్పుకోవాలంటే నిత్య వ్యవహారంలో సమాజానికి ఉపయోగించే తెలుగును-ఆధునిక తెలుగుగా చెప్పుకోవచ్చు.

మీద చెప్పుకున్న అవసరాలకు ఎటువంటి తెలుగు వాడాలా అని ప్రశ్నించుకుంటే-వాడుక తెలుగు ఈ ప్రయోజనాన్ని సాధిస్తుందని చెప్పుకోవచ్చు.

2 ఆధునిక వాడుక తెలుగు

"ఆధునిక వ్యావహారిక తెలుగు", వాడుక తెలుగు అన్నది చాల విస్తృతార్థం ఉన్నమాట 1971 జనాభా లెక్కల ప్రకారం మనదేశంలో తెలుగు మాట్లాడేవారు 4,47,54,850 మంది. వీరిలో 3,71,37,282 మంది ఆంధ్ర రాష్ట్రంలోను; 76,17,568 మంది ఇతర రాష్ట్రాలలోను ఉన్నారు. విదేశాలయిన మారిషస్, మలేషియా, ఫిజి, శ్రీలంక, బర్మా, సింగపూర్, దక్షిణ ఆఫ్రికా మొదలయిన దేశాలకు ఎప్పుడో వలస వెళ్ళిన తెలుగువారు రమారమి 6లక్షల మంది ఉంటారు. తెలుగు ప్రాంతానికి మనదేశంలో మరే ప్రాంతానికి లేని మరో విశిష్టత

కూడ ఉంది. తెలుగు మాట్లాడే ప్రాంతం చుట్టూ తమిళం, కన్నడం, మరాఠీ, ఒరియా, హిందీ భాషీయులతో సత్సంబంధాలు కలిగి ఉంది. ఈ అయిదు ప్రాంతాల్లోను కొన్ని వేలమంది ద్విభాషీయులున్నారు. ఆధునిక వ్యావహారిక తెలుగు అంటే మీదటెప్పిన అన్ని రకాల తెలుగువారు మాట్లాడే తెలుగు అని అర్థం. ఏ భాషా వ్యవహారంలోనైనా కార్యక్రమం సక్రమంగా జరుగుతూ ఉంటే ఆ భాష గురించి ఆలోచనే ఉండదు. ఉదాహరణకి బ్రైబల్ భాషలో ఏది ప్రామాణికం. ఏది అప్రామాణికం, ఏ భాషలో బోధించాలి అనే ప్రశ్నలు రావు. కాని అదే తెలుగో, ఇంగ్లీషో అయితే ఏది ప్రామాణికం, ఏ భాషారూపం బోధించాలి, ఏ భాషా రూపం వ్రాతలో ఉపయోగించాలి అనే ప్రశ్నలు ఎప్పటికప్పుడే కలగుతాయి అంతేకాక ఆ భాషలో భిన్న భిన్న వ్యవహారాలు-నియంతృత్వ ధోరణిలో నడుస్తూ ఉంటే ఇన్ని ప్రశ్నలు ఉదయించవు. ఒకప్పుడు తెలుగులో సాంప్రదాయ శైలి నియంతృత్వ ధోరణిలోనే వ్యవహరింపబడిందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఇది చాలాకాలం నిలిచింది. కారణం దాని వ్యవహారం చాలా తక్కువ మందికి పరిమితమై ఉండేది. నేటి పరిస్థితి చాలా భిన్నమైంది. ఎందుకంటే భాషను అభ్యసించే వారి సంఖ్య వందల నుంచి లక్షలకు చేరింది. అలాగే సమాజంలో భాషయొక్క ఉపయోగం కూడా పెరిగింది.

3 ప్రామాణికత

ప్రమాణం, ప్రామాణికత అనే మాటలు మనం నిత్యజీవితంలో వింటూంటాం. ప్రమాణం అంటే ఒక కొలబద్ద వంటిదని అర్థం. ప్రతిపదార్థం యొక్క విలువదాని అవసరాన్ని బట్టి, అందులోని గొప్పదనాన్ని బట్టి దాన్ని వాడుకొనే సమాజమే నిర్ణయిస్తుంది. లోకంలో ప్రతివస్తువు విలువ దాన్ని వాడుకొనే వారిమీద ఆధారపడి ఉంటుంది. కాని మిగతా పదార్థాలలాగా, వస్తువులలాగా భాషా రూపాల విలువని నిర్ణయించడం కష్టం. ఎందుకంటే భాషా రూపాన్ని త్రాసులోపెట్టి తుయ్యలేం. ఈ రూపాల్ని వెలకట్టి మనం కొనలేం. ఈ సామాన్య సత్యం అందరికి తెలిసిందే. అందువల్ల భాషా రూపాలను డిపెండెంట్ వేరియబుల్స్ అంటారు. బంగారం, వెండి మొదలైనవి ఇండిపెండెంట్ (స్వతంత్ర) వేరియబుల్స్ అంటారు. అలాగే మన అలవాట్లలో కొన్ని మంచివి, కొన్ని చెడ్డవిగా సమాజం పరిగణిస్తుంది. ఇందులో కొన్ని ఆర్థికంగాను, ఆరోగ్యపరంగాను, విలువైనవిగా చెప్పుకోవచ్చును. అందువల్ల వీటి విలువ సమాజంలోని ప్రతి

మనీషి గుర్తించగలడు. కాని భాషారూపాల విలువ మనం రూక ప్రమాణానికి గాని, కొల ప్రమాణానికి అనువుగా లేనివి.

కొన్నిటి విలువ వాటిని వాడే మనుషుల మీద ఆధారపడి ఉంటుంది. భాషారూపాలు కూడా ఆటువంటి వాటిలో ఒక తరగతికి చెందినవి.

4 మాండలికాలు

ఈ సువిశాల ప్రపంచంలో ఎక్కడ మాట్లాడే తెలుగైనా యీ తెలుగు భాషలో భాగమే. ఆంధ్రరాష్ట్రంలో అన్నిరకాల వారు మాట్లాడే తెలుగు, మలేషియా, ఫిజీ శ్రీలంక, మొదలైన దేశాల్లో మాట్లాడే అతిభిన్నమైన తెలుగు భాష ఇందులో భాగమే. అన్ని భాషల్లోలాగానే తెలుగు భాషలో కూడా సహజంగా మాండలికా లేర్పడ్డాయి. భాషా స్వరూపాలు అక్కడి పరిపాలకులు, అభ్యసించే విద్యను బట్టి కూడా మారుతూఉంటాయి. ఉదాహరణకి కోస్తాప్రాంతంలో వాడి నన్ని గౌరవ వాచక సర్వనామాలను తెలంగాణా ప్రాంత భాషలో వాడరు. కోస్తా ప్రాంతంలో వాడు అతను, వారు, తమరు మొదలైన గౌరవ వాచక సర్వనామాలు ఉపయోగిస్తూ రకరకాల జాతుల, అధికారుల మధ్య గౌరవాన్ని సూచించడానికి ఉపయోగిస్తారు. దానికి ముఖ్యమైన కారణం సమాజంలోను/ఆ భాషలోను జరిగిన సంస్కృతీకరణ. తెలంగాణాలో సామాన్యుడు మాట్లాడే భాషను మనం చూస్తే - ఎక్కువగా ఆడు (వాడు) అనే మాటే కనబడుతుంది ఈ సర్వనామాల్ని బట్టి క్రియారూపాలు కూడా మారుతాయి. ఇక్కడి నైజాం పరిపాలనలో వివిధ జాతుల మధ్య మనం కోస్తాలో పాటించినంత గౌరవ వ్యత్యాసాలు లేనట్లే కన్పిస్తుంది. అలాగే రాయలసీమలో కూడా కోస్తాలో వాటినంత విస్తృత సర్వనామ ప్రణాళిక లేదు. (ఈ విషయాలమీద యింకా పరిశోధన జరగాల్సి ఉంది). ఇటువంటివి సాంస్కృతికంగా వివిధ ప్రాంతాల్లో కలిగిన వ్యత్యాసంవల్ల భాషలో కలిగే మార్పులు. అలాకాకుండా కేవలం భాషలో కలిగిన ధ్వని మార్పులవల్ల కూడా వివిధ ప్రాంతాల్లోను, వివిధ జాతులు మాట్లాడే భాషలో వ్యత్యాసం కనబడుతుంది. కొన్ని ఉదాహరణలు గమనించండి :

వచ్చాడు	ఒచ్చాడు	ఒచ్చినాడు
వచ్చినాడు	ఒచ్చిండు	అచ్చిండు

ఆంధ్ర రాష్ట్రంలో మాట్లాడే తెలుగులో ఈ రూపాలున్నాయి. ప్రామాణిక భాషలో ఈ రూపాలన్ని చోటుచేసుకొనడానికి అవకాశం ఉండదు. ఇటు పంటి అన్ని రూపాలు ప్రామాణిక భాషలో చోటు చేసుకోగలిగితే ప్రామాణిక రూపం, అప్రమాణికి రూపం అనే ప్రశ్నే ఉండదు. అందువల్ల ఈ రూపాల్లో ఏ కొన్నింటికో ప్రామాణిక భాషలో చోటు లభిస్తుంది. ప్రామాణిక భాషలో చోటు లభించడానికి కొన్ని ముఖ్యమైన కారణాలున్నాయి ముఖ్యంగా రూపాలు ప్రతి భాషలోనూ, సాహిత్యంలోనూ ప్రచురంగా చోటుచేసుకోవాలి. నవలల్లో పాత్రలనుబట్టి మాండలికాలు మారుస్తూ వ్రాసిన కొద్ది రచనలలోని రూపాలు ప్రామాణిక మైనవిగా మారే అవకాశం లేదు. ఎందుకంటే ఇవి ఏ కొద్ది నవలల్లో కొద్దిమంది మాత్రం చదివే అవకాశం ఉంటుంది.

5 ప్రామాణిక రూపం - ఆవశ్యకత

వివిధ మాండలికాలు కలిగిన ఏ భాషకైనా ఒక ప్రామాణిక రూపం అవసరం వివిధ రకాలుగా వ్యవహరించే మానవ సమాజానికి, సామాజికంగా కొన్ని కట్టుబాట్లుండడం అవసరం. ఎవరి యిష్టం వచ్చినట్లు వారు చెయ్యగలిగితే సమాజంలో నానా చిక్కులు ఏర్పడతాయి అందువల్ల ప్రతి సమాజానికి, ప్రతి సంస్థకి, ప్రతి ప్రభుత్వానికి కొన్ని నిర్ణీత సూత్రాలున్నాయి ఈ సూత్రాల ననుసరించి మాత్రమే పనిచేస్తుంటాయి. ఈ సమాజమూ, సంస్థలూ, ప్రభుత్వమూ. అందువల్ల సామాజికంగా వీటిలో ఉండే సూత్రాలు చాలావరకు స్థిరమైనవి. కాని అందులోని సభ్యులు మారుతూనే ఉంటారు. సమాజ అవసరాన్ని బట్టి మార్పులు జరుగుతుంటాయి. వీటిని కొత్తగా చేర్చుకోవలసి ఉంటుంది. అందువల్ల సమాజ నిర్మాణ సూత్రాలు అందులోని సభ్యులకంటే స్థిరత్వం కలిగి ఉంటాయి. భాష కూడా ఒక సంస్థ లాంటిదే. ఇందులోని సభ్యులు చావుపుట్టుకల వల్ల మారుతున్నా దాన్ని ఉపయోగించే సూత్రాలు కొద్ది మార్పులతో అలాగే ఉంటాయి. ఈ కాద్ది మార్పులకు భౌతికంగాను, సామాజికంగాను కలిగిన కారణాల వల్లనే. సమాజంలో ఈ సూత్రాలే ఆ సమాజాన్ని ఒకటిగా బంధిస్తాయి. ఈ సూత్రాలే ఆ సమాజానికి కొలబద్దగా వ్యవహరిస్తాయి. ఆ ప్రామాణిక రూపం మాట్లాడే వారికి గౌరవాన్ని ఆపాదిస్తుంది.

అందువల్ల తెలుగువారి నందరిని ఒకటిగా ఉంచడానికి కొన్ని ప్రమాణాలు అవసరం. అందులో భాష ఒకటి. ఎన్నో మాండలికాలున్నాయి కదా, ఇవన్నీ

తెలుగు వారి కందరిని ఒకటిగా ఉంచవా? అనే ప్రశ్నకు ఉంచవనే చెప్పాని ప్రామాణిక రూపం లేకుండా ప్రతి మాండలికంలోనూ పాఠ్య పుస్తకాలు, మిగతా పుస్తకాలు, ప్రభుత్వ నిబంధనలు, ఉత్తర్వులు ప్రచురించడం కష్టం. ఒకటికి నాలుగింతలు పనిగా మారుతుంది ఇది పనిలో నాలుగింతలు కావడమే కాకుండా నాలుగు రకాల ఆలోచనలకు దారితీస్తుంది అయితే మాండలికాలు వ్రాతల్లో ఉపయోగించకూడదా అంటే కొన్ని పరిస్థితుల్లో ఉపయోగించవచ్చును. ప్రాథమికంగా వయోజనుల విద్యకోసం, స్కూళ్ళలో ప్రాథమిక తరగతుల్లోను, ఆయా మాండలికాలను ఉపయోగించడంలో కొంత అర్థం ఉంది కాని కొంత కాలం తర్వాత ప్రామాణిక తెలుగుకి మారవలసి ఉంటుంది. దీనికి ముఖ్యమైన కారణమేమిటంటే 90 శాతం రచనలు ఎప్పుడూ ప్రామాణిక తెలుగులోనే వస్తున్నాయి. అందువల్ల మిగతా రచనలు చదవాలంటే ప్రామాణిక తెలుగుతో పరిచయం కలగాలి

6 ప్రామాణిక రూపం - ఉత్పత్తి

పత్రికల్లోను, పాఠశాలల్లోను, సామాన్య జనులు చదివే సాహిత్యంలోను వాడే భాష సాధారణంగా ప్రామాణిక భాషగా చలామణి అవుతుంది. అంటే యిది ఏ ప్రభుత్వంగాని, సంస్థగాని యిది ప్రామాణికం-మీరు దీన్ని అనుసరించండి అని ప్రత్యక్షంగా చెప్పకపోయినా, పరోక్షంగా పాఠ్యగ్రంథాల ద్వారాను, ఇతర సాహిత్య వ్యాసంగం వల్లను ఒక ప్రామాణిక భాషను కొన్ని సంస్థలు సమాజానికి అందిస్తూ ఉంటాయి. అంతే కాకుండా రచయితలు ఆ జాతిమొత్తం జనాభాలో చాలా కొద్ది శాతం అయినా వారు వ్రాసేది ప్రామాణికం అని మొత్తం జనాభా చేత పరిగణించేటట్టు చేసే శక్తి వారికుంది.

మొదట తెలుగులో ఎక్కువ సాహిత్యము, పత్రికా సాహిత్యము - నేటి ఉభయ గోదావరులు, కృష్ణా, గుంటూరుల నుంచి వచ్చిందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. అలాగని మిగతా ప్రాంతాల నుంచి సాహిత్య సృష్టి జరగలేదని కాదు. అంతేకాకుండా మొత్తం ఆంధ్ర రాష్ట్రంలో యీ ప్రాంతంలో భూములు సారవంతమైనవి వ్యవసాయానికి నీటి సరఫరా సమృద్ధిగా జరిగేది. ప్రజల్లో ధనవంతులు ఉండడం వల్ల, తద్వారా నాగరికత, ఆ తర్వాత కళల గురించి ఆలోచించే అవకాశం, స్థిమిత ఉండడం వల్ల ఈ ప్రాంతం నుండి ఎక్కువగా

సాహిత్యసేవ జరిగిందని చెప్పుకోవాలి. ఇంకా ముఖ్యంగా తొలుతొల్త రాజమండ్రి, విజయవాడ, మొదలైన ప్రాంతాల్లో ముద్రణాయంత్రాలు స్థాపించి సాహిత్యాన్ని వెలుగులోకి తేవడానికి కారకులైనారు ఇక్కడివారు. అందువల్ల ఈ ప్రాంతంలో శిష్టులు వాడే తెలుగు శిష్ట వ్యావహారికంగా చలామణి అయింది. ఇప్పుడు ఈ శిష్ట వ్యావహారికం చదువుకొన్న వారందరికి పరిచయమే. ఎందుకంటే స్కూలు పుస్తకాల్లో గ్రాంథికమే రాసి ఉన్నా, వ్యావహారిక రూపాన్ని వాడడం వల్లనే. ఒక రూపం ప్రామాణిక రూపం కావడానికి అక్కడి సామాజిక స్థితిగతులు కూడా ముఖ్యమైన కారణం. అలాగే ఇంగ్లీషు భాషకు లండన్ మాండలికం, ఫ్రెంచిలో పారిస్ మాండలికం, బెంగాలిలో కలకత్తా మాండలికం ప్రామాణికాలయ్యాయి.

7 బాల-ప్రౌఢ వ్యాకరణాల ప్రభావం

1868లో శ్రీ పరవస్తు చిన్నయసూరి బాల వ్యాకరణం, ఆ తరువాత 1885లో ప్రౌఢవ్యాకరణం బహుజనపల్లి సీతారామాచార్యుల వారివి వెలువడ్డాయి. బాల వ్యాకరణం కవిత్రయాన్ని ప్రామాణికంగా తీసుకుంది. అంటే నన్నయ, తిక్కన, ఎఱ్ఱన కవుల్ని ప్రామాణిక కవులుగా తీసుకొంది. వారు 11, 12, 13 శతాబ్దాలకు చెందినవారు. ఈ రెండు వ్యాకరణాల్లో బాల వ్యాకరణం చాల ఖ్యాతి గడించింది. గ్రాంథిక వాదులు దీన్ని రమారమి వేదంగా పరిగణించి 14 వ శతాబ్దం తర్వాత వ్రాసిన పుస్తకాల పరిష్కారంలో కొన్నిటిని దిద్దడం కూడా మొదలు పెట్టారు. దీన్ని శ్రీ గిడుగు రామమూర్తి పంతులుగారు తీవ్రంగా ఖండించారు.

బాల వ్యాకరణం కళాశాల విద్యార్థులకు పాఠ్యగ్రంథంగా నిర్ణయించి అందులో కొన్ని పరిచ్ఛేదాలు బి ఏ; బి.యస్ సి; క్లాసుల్లో ప్రవేశపెట్టారు. స్కూలు విద్యార్థులకు కూడ ఇందులోని కొన్ని అంశాలను బోధిస్తూ ఉండేవారు.

వ్యాకరణం ఆనే సరికి తెలుగు విద్యార్థులకు చెప్పలేనంత భయం కలిగేది. ఈ వ్యాకరణం వల్లనే తెలుగు నేర్చుకోవడం చాల కష్టమని కూడ అనిపించేది. కొందరు ఉపాధ్యాయులు బోధించే వ్యాకరణం తరగతుల్లో నూటికి పదిమంది కూడా హాజరయ్యేవారు కాదు. దీనికి మరొక కారణం కూడా ఉంది. వ్యాకరణం బోధించే ఉపాధ్యాయుడికే సరిగ్గా తెలుగు వ్యాకరణతత్త్వం అర్థమయ్యేది కాదు.

ఇక ఆయన విద్యార్థులకు ఎలా చెప్పగలడు? భాషాశాస్త్రంలాగ వ్యాకరణం ప్రత్యేకంగా నేర్పే అలవాటు లేకపోయింది, అందరిలాగే ఆ ఉపాధ్యాయుడు కష్టపడి మార్కులకోసం వ్యాకరణం చదువుకొనేవాడు. కళాశాలల్లో సాధారణంగా పని సర్దుబాట్లలో ఆ ఉపాధ్యాయుడికి వ్యాకరణం మీద ప్రత్యేక అభిలాష ఉన్నా లేకపోయినా వ్యాకరణం బోధించే బాధ్యత ఆయనది అయ్యేది. ఇక తప్పనిసరి అయి బోధిస్తూండే వారు. అందువల్ల వ్యాకరణమంటే ఇటు బోధించే ఉపాధ్యాయుడికి, అటు నేర్చుకొనే విద్యార్థికి కూడా కొరకరాని కొయ్యగా పరిణమించి తెలుగు మాతృభాషీయులకు తెలుగంటే ఒకరకమైన ఏవగింపు కలిగింది. ఇందులో ఎక్కువ భాగానికి కారణం యీ వ్యాకరణాలే. ముఖ్యంగా ఈ వ్యాకరణాలు గ్రాంథికంలో సూత్ర పద్ధతిలో రాయబడి ఇది తప్పు ఇది ఒప్పు అని చెప్పేవిగా ఉండేవి. కాబట్టి ఈ తప్పొప్పులు విద్యార్థుని నేర్చుకొనడానికి అనువుగా లేకపోవడం వల్ల తెలుగుభాషా బోధనలో కొన్ని చిక్కులేర్పడ్డాయనడంలో సందేహం లేదు ఇదిలా ఉండగా వ్యాకరణంమీద మోజున్న పండితులు తెలుగునకున్న వ్యాకరణ దీపం చిన్నది అని అంటూనే ఉన్నారు. ఇక్కడ చెప్పకోవలసిందేమిటంటే తెలుగుకు ఉన్న వ్యాకరణ దీపం అందరికి వెలుగు నివ్వలేదన్నది సత్యమే. అంతేకాకుండా తెలుగులో ఈ సాంప్రదాయశైలి మాత్రమే వ్యాకరణబద్ధంగా ఉంటుంది. మిగతా వ్యవహార మాండలికాలకు వ్యాకరణ బద్ధంగా ఉండిఉండాలనే అభిప్రాయం విద్యార్థుల్లో పాతుకుపోయింది. దీనికి చిన్నయసూరి గారి "వ్యాకరణ విరుద్ధంబగు భాష గ్రామ్యంబు"-వస్తాడు తెస్తాడు, వచ్చే, తెచ్చేని అనే సూత్రం ఎక్కువ కారణం.

8 వ్యావహారిక భాషోద్యమానికి కారణం

వ్యావహారిక భాషోద్యమానికి ముఖ్యంగా పరోక్షమైన అనాటి సామాజిక స్థితిగతులు. 1860 తర్వాత భారతదేశంలోనే కాక ప్రపంచమంతటా సమాజంలో ఒక నవచైతన్యం కలగడం ప్రారంభించింది. సాంప్రదాయకంగా వచ్చిన కొన్ని దురాచారాల్ని ఖండించడం, సామాజిక సమానతకోసం నినాదాలు చెయ్యడం, స్వాతంత్ర్యం కోసం తపించడం మొదలైనవి ఈ కాలంలో కలిగిన సామాజిక చైతన్యంలో మార్పులు. సామాజిక చైతన్యం కలిగిన కొద్ది కాలానికే భాషలో కూడా చైతన్యం కలిగింది. 1897 ఆ ప్రాంతంలో రాయబడ్డ గురజాడ అప్పారావు

గారి రచనలు సమాజంలో దురాచారాల్ని ఎత్తి పొడవడమే కాకుండా అప్పటి వరకు పాతుకుపోయిన గ్రాంథిక వాదాన్ని కాదని ఆయన ఈ న్యాయాల్కం, ముక్యాల సరాలు మొదలైనవి వ్యావహారికంలో వ్రాశారు. అందువల్ల ఆయన ప్రారంభించిన వ్యావహారిక ఉద్యమం చాలా ఒడిదుడుకులు కలిగినా చివరికి వ్యావహారిక ఉద్యమం విజయం పొందింది. దీనికి కారణం సమాజంలో కలిగిన మార్పే. ప్రస్తుత నవ సమాజ, సమ సమాజ, నిర్మాణాన్ని గురించి ఆలోచించే ఈ సమాజంలో భవిష్యత్తుకో వ్యావహారికం నిలపడం, గ్రాంథికం రెండో స్థానాన్ని చేరుకోవడం తప్పదు. ఏదో కొద్దిమంది గ్రాంథికాన్ని కాపాడాలని ప్రయత్నించినా అంత విజయవంతం కాదు. ఎందుకంటే, ఇది కేవలం భాషావాదమ్మాత్రమే కాదు. ఇది సామాజిక భాషావాదం అందుకే భాష విలువ, అభివృద్ధి కేవలం తనను వాడే ప్రజల మీద ఆధారపడి ఉంటుందని చెప్పుకొన్నాం.

ఆనాడు వచ్చిన సామాజిక చైతన్యం ఈనాటి నవసమాజానికి పునాది. ఆషాడ గురజాడ, గిడుగు రామమూర్తి పంతులుగారు జరిపిన వ్యావహారిక భాషోద్యమం ఈనాటి లెక్కలేనన్ని రచనలకి, పత్రికలకి పునాది. చాలామంది కవులు, రచయితలు వెలిశారు. తెలుగులో నేను వ్రాయగలను అనే మనస్సంకల్పం, మనశ్శక్తి ప్రసాదించింది ఈ వాదం. వ్యావహారికంలో రచనలు చెయ్యకూడదనకొంచే మన సాహిత్యంలోనూ ఏవో కొద్ది రచనలు మాత్రమే వెలువడేవి. ఇంత విస్తృత పరిధిలో రచనలు జరిగేవి కావు రచయితలు ఉద్భవించే వారు కారని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. అందువల్ల పరోక్షంగా ఇటువంటి పరిణామానికి వ్యావహారిక భాషోద్యమమే కారణం.

9 మాతృభాషా బోధనలో ఆధునిక ప్రామాణిక తెలుగు ఆవశ్యకత

భారతదేశంలో క్రిందటి రెండు దశాబ్దాల నుంచి మాతృభాషాబోధన ఆవశ్యకత పెరిగింది. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి రాజభాష ఉండాలని, దీనితోబాటు ప్రాంతీయ భాషలు అభివృద్ధిపరచుకోవాలని, ప్రాంతీయ భాషలలోనే విద్యాభ్యాసం జరగాలని, రాజ్యాంగం కూడ నడపాలని కొన్ని ఊహలు పాలకుల్లోను, ప్రజల్లోనూ కలిగాయి. నేడు ప్రాంతీయ భాషల కున్నంత గౌరవం, బ్రిటిషు పాలనలో లేదు. 1958 వ సంవత్సరం వరకు

తెలుగు ఉపాధ్యాయుల్ని చిన్నచూపు చూసి మిగతా ఉపాధ్యాయుల కంటే తక్కువ జీతాలివ్వడమే ఇందుకు తార్కాణం. సమాజంలో ఆయా భాషలపై గౌరవం, ఆయా కాలాల్లో పరిపాలిస్తున్న, రాజకీయ నాయకులిస్తున్న పోషణ మీద ఆధారపడి ఉంటుందన్న సత్యం మనందరికి తెలిసిందే. 16 వ శతాబ్ది ముందు సంస్కృత భాషను బాగా రాజులు పోషించడంవల్ల ఎక్కువ సాహిత్యం ఆ భాషలోనే రాగలిగింది. అలాగే బ్రిటిషు పరిపాలనలో ఆంగ్లానికున్న గౌరవం మిగతా భాషలకు లేదు.

ప్రపంచం మొత్తమ్మీద భారతదేశంలో భాషాబోధన ప్రత్యేకమైన స్థానాన్ని ఆక్రమించుకుంది. స్కూలు విద్యార్థులు కనీసం మూడు భాషలైనా నేర్చుకోవాలి. ఒకటి ప్రాంతీయ భాష. రెండు రాజభాష, మూడు అంతర్జాతీయ భాష. ప్రాథమిక, ఉన్నత స్కూళ్ల టైంటేబిల్‌లు మనం జాగ్రత్తగా పరిశీలిస్తే వారంలో ఉన్న 38-40 పీరియడ్లలో 18 నుంచి 20 పీరియడ్లు భాషాబోధనకే వినియోగిస్తున్నాం. హర్యానా, మధ్యప్రదేశ్, ఒరిస్సా, ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రాలలో ఉపయోగించే టైంటేబిళ్ళ పరిస్థితి కూడ ఇంతే. అంతేకాకుండా స్కూలు బడ్జెట్‌లో దమ్మిడిలో 40 శాతం భాషాబోధనకే ఖర్చుపెడుతున్నాం. ఇంత డబ్బు ఖర్చు[redacted] భాషా బోధనలో మనం సాధించే ఫలితాలు చాలా ఆధ్వాన్నంగా ఉందన్న పరిస్థితి అందరికీ తెలిసిందే.

సంవత్సరానికి కనీసం 150 గంటల చొప్పున మొత్తం ప్రాథమిక ఉన్నత స్కూళ్లలో 10 సంవత్సరాలలో 1500 గంటలపాటు స్కూలులో తెలుగు నేర్చుతున్నాం, ఇంటిదగ్గర రోజుకు కనీసం అరగంట చెప్పున మరో 750 గంటలు తెలుగోసం వినియోగిస్తాడు విద్యార్థి. ఇదికాక రోజూ తెలుగు వింటూనే ఉంటాడు కాని పరీక్షల్లో మార్కులు చూస్తే రెండో భాష అయిన ఆంగ్లానికి మాతృభాష అయిన తెలుగుకి ఓకే స్థాయిలో ఉంటాయి పైగా తెలుగు కష్టమని భావపడే విద్యార్థుల సంఖ్య చెప్పనక్కరలేదు, ఇటువంటి పరిస్థితికి కారణా లేమిటి? అని ప్రశ్నించుకుంటే కొన్ని జవాబులు దొరుకుతాయి.

తెలుగు మాతృభాషగా చదువుకుంటున్న విద్యార్థికి క్లాసులో గంటసేపు చదువుకుంటున్న సాంప్రదాయశైలికి రోజు 15 గంటలసేపు నిత్య వ్యవహారంలో ఉండే వ్యావహారిక శైలులమధ్య వ్యత్యాసం పాటించి గుర్తించుకోవడం చాలా

కష్టమే అవుతుంది. ఈ వ్యత్యాసాలు గుర్తించుకోవడం కన్నా కొత్తగా నేర్చుకుంటున్న ఆంగ్లమే మేలనిపిస్తుంది. ఎందుకంటే కొత్తగా నేర్చుకుంటున్న ఆంగ్లం మీద తెలుగు ప్రభావం చాలా తక్కువ కాని గంటసేపు నేర్చుకున్న సాంప్రదాయ శైలిమీద రోజూ వ్యవహారంలో ఉండే 15 గంటల వ్యావహారిక శైలి ప్రభావం చాలా ఎక్కువ. ఇదే పరిస్థితిలో క్లాసులో కూడ వ్యావహారికమే బోధిస్తే-విద్యార్థికి సులువుగా అవగతమవడానికి దోహదం చేస్తుంది. ఇంతకి తెలుగు భాషాబోధనలో ముఖ్యోద్దేశాలేమిటా అని ఆలోచించడం చాలా అవసరం. ఈ క్రింది వాటిని ముఖ్యోద్దేశాలుగా పరిగణించవచ్చును :

1. ప్రామాణిక భాషాబోధన, సాంప్రదాయ శైలి బోధన.
2. భాషా వ్యవహారంలో ఎక్కువ పదజాలాన్ని ఉపయోగించేటట్లు చెయ్యడం వల్ల వివిన్న పద్ధతుల్లో అభిప్రాయ వ్యక్తీకరణకు తోడ్పడుతుంది.
3. ప్రామాణిక భాషాబోధన వల్ల సార్వజనీనమైన అర్థాల్ని బోధించడం.
4. ఆ భాషలోని సాహిత్యం చదవడానికి - తద్వారా ఆ సమాజపు సంస్కృతిని ఆకళింపు చేసుకోవడానికిగాను.
5. భాషలోని శైలి పద్ధతుల్ని అవగతం చేసుకోవడానికి.
6. సృజనాత్మక రచనలకు, సాధారణ రచనలకు భాషను ఉపయోగించే శక్తి సంపాదించడానికి.
7. .....పరీక్షలు పాసవడానికి.

మీద ఉద్దేశాల్ని పరిశీలిస్తే - మనం వీటిల్లో ఏవి ఎంతవరకు సాధిస్తున్నామో ఖచ్చితంగా చెప్పలేం.

10. తెలుగులో వ్యవహారికం ప్రవేశపెట్టడంవల్ల లాభాలు

శ్రీ యం. డబ్ల్యు యస్. డి. సిల్వా గారు 1976 లో చేసిన పరిశోధనల వల్ల కొన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆయన ఈ పరిశోధనలో తెలుగు, కన్నడ, తమిళాలలో నేటి భాషాబోధనలో ఉన్న తారతమ్యాల పరి

శీలన చేశారు. తెలుగులో లాగానే తమిళంలో కూడా పాఠశాలల్లో రెండు శైలులు వాడే పరిస్థితి ఉంది. చెందమిళ్ అని ప్రాచీన తమిళానికి చెందిన రూపం. ఒకటి నేటి తమిళం. అయితే తెలుగులో పాఠ్యగ్రంథాలు యింకా సంప్రదాయ శైలిలో ఉన్నా, విద్యార్థులు పరీక్షా పత్రాలు ఏ శైలిలో అయినా రాయవచ్చునను పద్ధతి తెలుగులో కొంత మార్పు తెచ్చిందనడంలో సందేహం లేదు. వ్యావహారిక తెలుగు స్కూళ్ళలోను, కళాశాలల్లోను, విశ్వవిద్యాలయాల్లోను ఉపయోగింపవచ్చని ఆంధ్రా యూనివర్సిటీ నియమించిన కమిటీ సిఫార్సు చేసింది. దీని ప్రకారం వ్యావహారిక భాషలో పరీక్షలు వ్రాయడం ప్రారంభించారు. ఇది కొన్ని మంచి ఫలితాల్నిచ్చింది అని డ. సిద్ధాగాతి అభిప్రాయం.

—o—

పరిభాష

ఈ వ్యాకరణంలో వాడిన పరిభాష యిక్కడ యిచ్చిన అర్థాల్లో వాడబడింది.

1. నామవాచకం : విభక్తి ప్రత్యయాన్ని గాని, బహువచన ప్రత్యయాన్నిగాని తీసుకొన గలిగే శక్తి గల స్వతంత్రపదం.

రాముడు, సీత, లక్ష్మి, కలం

2. క్రియ : కాలప్రత్యయాలను తీసుకొన గలిగే శక్తిగల స్వతంత్ర పదం.

పాడు, చేయు, వెళ్ళు

3. విభక్తి ప్రత్యయం : వాక్యంలో క్రియా రూపంతోనామ వాచకానికున్న కారక (కర్త. కర్మ మొదలైన)సంబంధాన్ని సూచించే ప్రత్యయం.

వాణ్ణి పిలిచాను, వాడికి ఇచ్చాను

4. బహువచన ప్రత్యయం : ఒకటి కంటే ఎక్కువ సంఖ్యను సూచించే ప్రత్యయం.

లత - లతలు, గుర్రం - గుర్రాలు

5. కాలప్రత్యయం ; భూత, భవిష్యత్. వర్తమాన కాలాలను సూచించే ప్రత్యయం,

పాడాను, పాడుతాడు

6. ప్రత్యయం : స్వతంత్ర పదాలతో వాడినప్పుడు మాత్రమే అర్థాన్ని సంతరించుకోగల ధ్వని రూపం.

అన్నకి, సీతని

7. పదం : అర్థవంత మైన ధ్వనిరూపం.

అన్నం, మున్నం

8. స్వతంత్ర పదం : తనంతతాను అర్థాన్నివ్వగలిగే ధ్వని రూపం,

అక్క. అమ్మ

9. అస్వతంత్రపదం : స్వతంత్ర పదాలతో వాడి నప్పుడు మాత్రమే అర్థాన్నివ్వగలిగేది.

రాముడి, రాముడు + ఇ

10. ఏకాచ్కాలు : ఒకే అచ్చు కలిగిన పదాలు.

రా, పో, తే, లే

11. అవ్యయం : నామప్రత్యయాన్ని గాని, క్రియాప్రత్యయాన్నిగాని తీసుకునే శక్తి లేనివి,

కంటె,

12. నామ ప్రత్యయాలు : నామవాచకాలతో చేరే ప్రత్యయాలు

విభక్తిప్రత్యయం, బహువచనప్రత్యయం

13. క్రియాప్రత్యయాలు : క్రియాధాతువులతో చేరే ప్రత్యయాలు.

ఇ, తే, తా

14. ఉభయ ప్రత్యయాలు : క్రియలతోను. నామవాచకాలతోను, చేరేప్రత్యయాలు. రా, అండి- వే, (పాడురా, పుస్తకంరా, చేయండి, పుస్తకమండి)

15. కృత్తులు : క్రియారూపాలకు ప్రత్యయాలు చేర్చగా ఏర్పడిన నామవాచకాలు.

పాడు - పాట, చేయు - చేత

16. తద్ధితాలు : నామవాచకాలకు ప్రత్యయాలు చేర్చినప్పుడు ఏర్పడే నామవాచకాలు.

17. కృత్ప్రత్యయాలు : క్రియారూపాల నుంచి నామవాచక రూపాల నిష్పత్తి కోసం చేర్చే ప్రత్యయాలు.

పాడు - పాట్ + అ

18. తద్ధిత ప్రత్యయాలు : నామవాచకాల నుండి మరికొన్ని నామవాచకాల నిష్పత్తి కోసం చేర్చే ప్రత్యయాలు.

ఉప్పు-ఉప్పరి

19. సమాసం ; రెండుపదాల సముదాయం. విడదీసి మధ్య మరో పదం చొప్పించడానికి వీలులేనటు వంటివి.

కన్నీరు, పన్నీరు, ముక్కాలు

20. క్రియాధాతువు; ఏ ప్రత్యయము చేరని క్రియారూపం.

[illegible], పాడు, విను, తిను

21. సర్వనామాలు ; నామవాచకాల స్థానంలో సర్వంగా వాడ బడే రూపాలు.

వాడు, ఆది, అవి.

22. ఉత్తమ పురుష ; తనగురించే చెప్పే సర్వనామం.

నేను - మేము

23. మధ్యమ పురుష ; ఎదుటివాని గురించి చేప్పే సర్వ నామం.

నువ్వు - మీరు

24. ప్రథమపురుష : ఏక్కడో ఉన్నవారి గురించి చెప్పే సర్వనామం.

25. స్త్రీలింగం ; స్త్రీవాచకాలను సూచించేపదాలు.

ఆమె, సీత, లక్ష్మి.

26. పుంలింగం: పురుషవాచకాల్ని తెలిపేపదాలు.

రాముడు, రవి

27. నపుంసకలింగం: స్త్రీ, పురుషవాచకాల్ని కాకుండా మిగతా వాటిని తెలిపేపదాలు.

చిలక, చీమ, ఆవు, మేక

28. విశేషణం: గుణాన్ని విశేషించి చెప్పే శక్తిగల పదం

మంచి, చెడ్డ, ఆ, ఈ

29. విశేషణ పూర్వపదబంధం: పూర్వభాగంలో విశేషణం కల్గిన పదబంధం.

మంచి పుస్తకం, చిన్నకలం

30. క్రియాసమాసం: రెండుగాని అంతకంటె ఎక్కువగాని క్రియాధాతువులతోకూడి సమాసలక్షణాలు కలది.

ఏలబడు, సాగదీయు

31. ప్రశ్నార్థకాలు: ప్రశ్నలను అడిగేటప్పుడు ఉపయోగించే పదాలు.

ఎప్పుడు, ఎక్కడ, ఏ

32. అనిశ్చిత సర్వనామాలు: ఖచ్చితమైన స్థితిని చెప్పలేని సర్వనామాలు.

కొంత, కొన్ని, కొందరు, కొంచం

33. మనుష్య వాచకాలు: మనుష్యుల్ని సూచించే సర్వనామాలు.

వాడు, ఆమె, వారు

34. మనుష్యేతర వాచకాలు: మనుషులు కాని వాటి గురించి తెలిపేపదాలు

అవి, ఇవి

35. పర్యాయరూపం: ఒక రూపానికి మరోచోట వాడదగిన మరో రూపం

రా, వన్, చూడు, చూస్

36. సంఖ్యావాచకం: సంఖ్యలనుచెప్పేపదాలు.

ఒకటి, రెండు, వంద, వెయ్యి

37. సంబోధన ప్రథమ: సంబోధనలో ఉపయోగించే ప్రథమ రూపం.

రాముడా, కృష్ణుడా, రవీ, లక్ష్మీ

38. క్రియారూపనిష్పత్తి: క్రియారూపాలు ఏర్పడే పద్ధతి.

వస్తాడు, వన్ + తా + డు

39. ప్రకృతి: ఏ ప్రత్యయం చేరని రూపం.

పాడు, వినూ, తిను

40. కాలబోధక ప్రత్యయం: కాలాన్ని సూచించేప్రత్యయం.

పాడుతాను(తా) వింటాను(వా) విందిని(ఇన్)

41. వ్యతిరేకార్థక ప్రత్యయం: వ్యతిరేక అర్థాన్ని సూచించే ప్రత్యయం.

చూడకండి(ఆక్) పాడని(ఇన్)

42. సర్వనామ ప్రత్యయం: సర్వనామాన్ని సూచించే ప్రత్యయం.

చూస్తాను(ను) పాడుతాడు(డు)

43. ప్రార్థనాద్యర్థకం: ప్రార్థనను సూచించే క్రియారూపం.

చూడండి, వినండి, వినవే

44. సమాపకక్రియ: తనంత తాను పూర్తి అర్థాన్నివ్యగలిగే క్రియ.

వెళ్తాడు, చూడండి, పాడింది, పాడాలి, పోసి

45. అసమాపకక్రియ: తనంతతాను పూర్తిఅర్థాన్ని వ్యగలిగేది.

చేసి, విని, చూస్తూ, పాడుతూ, రావి, పోవి

46. వ్యతిరేక ప్రార్థనాద్యర్థకం: ప్రార్థనను సూచించే క్రియా రూపాల్లో వ్యతిరేకతను సూచించేరూపం.

చూడకండి, వెళ్ళకండి, చూడకే

47. నిషేదార్థకం: నిషేధించే అర్థాన్ని సూచించేరూపం.

చూడకు, చెయ్యకు, చూడకండి

48. విశ్చయార్థకం: నిశ్చయాన్ని సూచించే క్రియారూపం.

చూడాలి, చెయ్యాలి, వెళ్ళాలి

49. అన్నంత రూపం: అన్‌తో అంతమయ్యేరూపం.

చూడన్ ఇయ్యు (న్) చూడనియ్యు

వెళ్ళన్ ఇయ్యు (న్) వెళ్ళనియ్యు

50. క్త్వార్థకం: అయిపోయిన పని గురించి సూచించే అసమాపక క్రియారూపం.

చేసి, తిని, వెళ్ళి

51. శత్రర్థకం: జరుగుతున్న పని గురించి సూచించే క్రియారూపం.

చేస్తూ, వెళ్తూ, తింటూ

52. క్రియాజన్య విశేషణం. గుణాన్ని విశేషించి శ్చేగల క్రియారూపం.

చేసినపని, వెళ్ళినమనిషి, వచ్చేగండం

53. అభూతకాలరూపం: భూతకాలం కాని రూపం.

చూచే, వెళ్ళే, తినే

54. అప్యర్థకం: (ఇ)నా ప్రత్యయం చేర్చగా ఏర్పడినరూపం.

చూసినా, చేసినా, వినినా

55. చేదర్థకం: (ఇ)తే ప్రత్యయం చేర్చగా ఏర్పడినరూపం.

చూసితే, వెళ్తే, వస్తే

56. సంపూర్ణవిధి : సంపూర్ణమైన పనిని తెలిపే క్రియా రూపం

పాడేక, వెళ్ళేక, చేసేక, విన్నాక

57. హార్ట్‌టివ్ : ద్దాం/దాం అనే ప్రత్యయాలు చేర్చగా ఏర్పడిన రూపాలు.

వెళ్దాం, చేద్దాం, చూద్దాం, ఉందాం

58. విశేషణాత్మక పదబంధం .విశేషణం కలిగిన పదబంధం.

మంచిపుస్తకం, చెడ్డకథ

59. ఉద్దేశ్యం : ఉద్దేశింపబడిన నామవాచకం.

చేసిన + పని, వెళ్ళిన + మనిషి, ఇద్దరు + మనుష్యులు

60. నిర్దిష్టార్థకం . నిర్దిష్టంగా చెప్పేపదం. .

తిరుపతి కొండ

61. ప్రత్యక్షకర్మ : ద్వితీయావిభక్తితోకూడి కర్మగా వ్యవహరించగల రూపం.

పుస్తకాన్ని కొన్నాను, రాముణ్ణి పిలిచాను

62. పరోక్షకర్మ : చతుర్థీ విభక్తిక్రియతో కూడి కర్మగా వ్యవహరించగల రూపం.

సీతకి యిచ్చాను, అయనకు రాదు

63. సహాయకక్రియ : ముఖ్యమైన క్రియ పక్కన చేరగల క్రియాప్రకృతి.

ఆరబోయు, పడగొట్టు, చెయ్యగల

64. సహజాతకర్మ : క్రియారూపాన్ని పోలి కర్మగాఉన్న నామవాచకరూపం.

ఒక నవ్వు నవ్వాడు

65. పరానుబంధం : పదానికి ముందు (వచ్చే) భాగంలో చేర్చేది.

?

గమనిక :

ఈ వ్యాకరణంలో వాడిన కొంత పరిభాషకే అర్థాలివ్వబడ్డాయి. కొన్నిటికి పదాల్నిబట్టి అర్థాల్ని గ్రహించవచ్చు. కాబట్టి వివరణలు యివ్వలేదు.

ధ్వని ప్రకరణం

ఆధునిక ప్రామాణిక తెలుగులో ముప్పై వర్ణాలున్నాయి. అయి దచ్చులు, ఇరవై మూడు హల్లులు. అచ్చుల్లోను హల్లుల్లోను దీర్ఘత్వం వర్ణమే. హల్లుల్లో మహాప్రాణం కూడ వర్ణమే. కొన్నిశైలుల్లో మహాప్రాణత వర్ణంకాదు.

అచ్చులు : 5

ఇ ఉ
ఎ ఒ
అ

హల్లులు : 23

ప	త	ట	చ	క
బ	ద	డ	జ	గ
మవ	న	ణ		
	వ		య	
	ఫ			
స	ష	శ		హ
ల	ళ			
ర				

దీర్ఘం—1

మహాప్రాణత—1

ఉదాహరణలు :

అక్కడ	ఇక్కడ	ఎక్కడ
అప్పు	ఉప్పు	ఒప్పు
కిట్టు	కుట్టు	కొట్టు

రెక్క	ఉక్క	ఒక్క	
పుట్ట	పిట్ట	పెట్ట	పొట్ట

దీర్ఘానికి ఉదాహరణలు :

ఆడు	ఈడు	ఏడు	
కారు	కూరు	కోరు	
కీడు	కూడు	కోడు	
ఏడు	ఊడు	ఓడు	
నూరు	నారు	నోరు	నీరు

అగు	ఆగు	ఇక	ఈక	పెడ	పేడ

హల్లులు :

పాట	బాట		
తాత	దాత	సాంతం	శాంతం
ఓటు	ఓడు	సాకు	షాకు
చారు	జారు	కాఫీ	కాపీ
కట్టు	గట్టు	లంగా	రంగా
నల్లి	మల్లి	లక్క	నక్క
రాణీ	రానీ	తాపు	టాపు
		చాల	శాల
		షాపు	చాపు

మహాప్రాణాలు

సుందర్ రెడ్డి గడ్డం
40607
హైదరాబాద్-500 044

ఆధునిక వ్యావహారికంలోకూడ మహా ప్రాణాలు అవుదుగా వినిపిస్తుంటాయి. సంఖ్యావాచకాలలోను, ఒత్తిపలికేటప్పుడు తప్ప వ్యవహారంలో అచ్చ తెలుగు మాటల్లో

లేవు సంస్కృతం మొదలైన భాషలనుంచి ఎరువు తెచ్చుకొన్న పదాల్లో మహా ప్రాణాలు విన్పిస్తుంటాయి.

భక్తుడు	భర్త	ఖాదీ	కథ	ఫలితం
స్థలం	ఘోష			

హల్లుల్లో కూడ దీర్ఘత్వం వర్ణభేదకమని చెప్పుకున్నాం.

మొగ	మొగ్గ
గడ	గడ్డ
బొమ	బొమ్మ
మను	మన్ను

వర్ణాల వ్యాప్తి నిర్వచనం :

ణ, ళ లు తప్ప అన్ని హలుల్లు పదాదిన, పద మధ్యన అచ్చుల మధ్య మాత్రం ఉంటాయి. పదం చివరకూడ హల్లులు రావచ్చు.

ప్	-	ఉభయోష్ఠ్య శ్వాస స్పర్శం
త్	-	దంత్యశ్వాస స్పర్శం
ట్	-	మూర్ధన్యశ్వాస స్పర్శం
చ్	-	తాలవ్య శ్వాస స్పర్శం
క్	-	కంఠ్య శ్వాస స్పర్శం
బ్	-	ఉభయోష్ఠ్యనాదస్పర్శం
ద్	-	దంత్యనాదస్పర్శం
డ్	-	మూర్ధన్యనాదస్పర్శం
జ్	-	తాలవ్య నాదస్పర్శం
గ్	-	కంఠ్యనాదస్పర్శం

మ్	-	ఉభయోష్ట్యానునాసికం
క్	-	దంతోష్ట్యానునాసికం
న్	-	దంత్యానునాసికం
ణ్	-	మూర్ధన్యానునాసికం
వ్	-	దంతోష్ఠ్య అంతస్థం
య్	-	తాలవ్య అంతస్థం
ఫ	-	దంతోష్ఠ్య ఊష్మం
స్	-	దంతోష్మం
శ్	-	తాలవ్యోష్మం
ష్	-	మూర్ధన్యోష్మం
హ్	-	కంఠ్యోష్మం
ర్	-	దంత మూలీయ తాడితం
ల్	-	దంత మూలీయ పార్శ్వికం
ళ్	-	మూర్ధన్య పార్శ్వికం

మహాప్రాణాలు :

ఫ	-	ఉభయోష్ఠ్య మహాప్రాణశ్వాస స్పర్శం
థ	-	దంత్య మహాప్రాణ శ్వాసస్పర్శం
ఠ	-	మూర్ధన్య మహాప్రాణ శ్వాసస్పర్శం
ఛ	-	తాలవ్య మహాప్రాణ శ్వాసస్పర్శం
ఖ	-	కంఠ్య మహాప్రాణ శ్వాసస్పర్శం
భ	-	ఉభయోష్ఠ్య మహాప్రాణ నాదస్పర్శం
ధ	-	దంత్య మహాప్రాణ నాదస్పర్శం
ఢ	-	మూర్ధన్య మహాప్రాణ నాదస్పర్శం
ఘ	-	కంఠ్య మహాప్రాణ నాదస్పర్శం

7. అనునాసికం + అంతస్థం

8. అంతస్థం + అంతస్థం

1. అప్పు అత్త అట్ట అచ్చు అక్క
అబ్బు అద్దకం అడ్డు ఆజ్ఞ అగ్గి
యుద్ధం వజ్రుల కర్ర కల్లు ఆతృత
ఉత్సవం ద్రవం ఆశ్చర్యం కస్తూరి ఇష్టం
కర్త ఖర్దరు అర్ధం

ఆప్తుడు చాపట్టరు ప్రయోగం
అప్సర కన్యాకుబ్జం శతాబ్ది
భ్రమ బ్రాహ్మణుడు ఉత్పత్తి
సత్కారం జట్కా చట్రం
పొట్లం ఇడ్లీ వజ్రం
దిక్పాలురు వక్త ఆక్టు
క్రమం క్లుప్తం పరీక్ష
అగ్రహారం గ్లాని కర్పూరం
ఆర్డరు కోర్టు అర్చన
అర్జీ పార్కు వర్గం
వర్షం శ్రమ శ్లోకం
పుష్పం ఆవిష్కరణ స్పర్శ
కష్టం స్కూలు హృదయం
ఆహ్లాదం

2. ఉష్మా రత్నం స్నానం
కృష్ణ

ఆత్మ		పద్మ	రాట్నం
రుక్మిణి		రుగ్మత	కర్మ
వర్ణం		జ్ఞానం	స్మశానం
బ్రహ్మ			

3.

ంప	అంపకం
ంబ	ఆంబ
ంత	అంత
ంద	అందం
ంధ	గ్రంధం
ంథ	పంథా
ంట	గంట
ండు	పండు
ంచ	కంచు
ంజ	వంజరం
ంక	వంకీ
ంగ	బంగారు
ంఘ	జంఘాలుడు
మ్క-	చెమ్కీ, చెమ్చా
మ్ర	నమ్రత
ంశ	అంశం
ంస	హంస
న్ప	కాన్పు
ంచ	తేంచు

4.

మ్మ	తుమ్మెద
న్న	వెన్నెల
ణ్ణ	వాణ్ణీ

	న్మ	చిన్మయానందుడు
	ణ్మ	మృణ్మయి, కిరణ్మయి
5.	ప్య	ఆప్యాయత
	బ్య	బ్యాంకు
	త్య	త్యాగం
	ద్య	ఉద్యోగం
	ధ్య	ధ్యానం
	ట్య	నాట్యం
	ళ్య	పాఠ్యాంశం
	చ్య	అచ్యుతుడు
	జ్య	రాజ్యం
	క్య	వాక్యం
	గ్య	ఆరోగ్యం
	ఖ్య	ప్రఖ్యాతి
	ర్య	చర్య
	ల్య	బాల్య
	త్వ	త్వరగా
	ట్వ	బట్వాడా
	ద్వ	ద్వారం
	ధ్వ	ధ్వని
	జ్వ	జ్వరం
	క్ష్వ	పక్ష్వం
	ర్ష్వ	గర్ష్వం
	ల్ష్వ	కాల్ష్వ
	శ్వ	ఆశ్వం
	స్వ	స్వతంత్రుడు

సంయుక్తాక్షరాలు :

నాలుగు వర్ణాలు కలివి :

సంస్కృతి

స్వాతంత్ర్యము

మూడు వర్ణాలు కలవి :

	సంస్కారం
త్త్వము	సంస్థ
చంద్రుడు	వర్జ్యం
తంద్రి	అర్ఘ్యం
పాండ్యరాజు	పార్శ్వం
నంద్యాల	ఆర్ద్రత
ఆంధ్రుడు	రాష్ట్రం
సంధ్య	నిష్క్రమణం
ఆంగ్లం	స్త్రీ

రెండక్షరాలు కల సంయుక్తాక్షరాలు :

1. అననునాసికం + అననునాసికం — ఏకవర్ణ
2. అననునాసికం + అనునాసికం — ఏకవర్ణ
3. అనునాసికం + అననునాసికం — భిన్నవర్ణ
4. అనునాసికం + అనునాసికం — భిన్నవర్ణ
5. అననునాసికం + అంతస్థం
6. అంతస్థం + అననునాసికం

10.	వ్ర	వ్రతం
7.	మ్య	రమ్యం
	న్య	కన్య
	ణ్య	పుణ్యం
	న్వ	అన్వయం
	ణ్వ	కణ్వుడు
8.	వ్వ	దువ్వెన
	వ్య	కావ్యం
	య్య	అయ్యా

సవర్ణాలు :

1. పదాదిలో ఇ, ఎ లతో కొద్ది యకార లక్షణం కలిగిన ఇ, ఎలు ఉ, ఒ లతో కొద్ది వకార లక్షణం కలిగిన ఉ, ఒలు ఉన్నాయి.

యి ఇది	వు ఉన్న
యీ ఈగ	వూ ఊరు
యె ఎక్కడ	వొ ఒక
యే ఏరు	వో ఓడ

2. పదాల్లో రెండో అక్షరంలో అ ఉంటే మొదటి అక్షరంలోని అన్ని అచ్చులు ఆ తో సమస్వరత కలిగిన ధ్వనిని కలిగి ఉంటాయి. అలాగే రెండో అక్షరంలో ఇ ఉంటే మొదటి అక్షరంలో ఇ తో సమస్వరత కలిగిన లక్షణాన్ని కలిగి

ఉంటాయి. అయితే మొదటిది అన్ని అచ్చుల్లోను చాల స్పష్టంగా కనిపిస్తుంది. సంధివశాత్తు రెండో అక్షరంలోని అచ్చు లోపిస్తే మొదటి అక్షరంలో సవర్ణంగా ఉన్న అచ్చు వర్ణ లక్షణాన్ని పొందుతుంది.

అ	అ	కట్టా	కట్టు + ఆ
	—		కట్ట + ఆ
ఇ	ఇ	పిట్లు	పిట్లు
	—	పిట్లు	పిట్ట + లు
ఎ	ఎ	మెట్లు	మెట్టు + లు
	—	మెట్లు	మెట్ట + లు
ఉ	ఉ	ముద్దా	ముద్దు + ఆ
	—	ముద్దా	ముద్ద + ఆ
ఒ	ఒ	మొక్కా	మొక్కు + ఆ
	—	మొక్కా	మొక్క + ఆ
ఆ	ఆ	పాట్లు	పాటు + లు
	—	పాట్లు	పాట + లు
ఈ	ఈ	మీరా ?	మీరు + ఆ
	—	మీరా ?	మీర + ఆ
ఊ	ఊ	పూట్లు	పూటు + లు
	—	పూట్లు	పూట + లు
ఓ	ఓ	కోటొకటి	కోటు + ఒకటి
	—		కోట + ఒకటి

నిన్నమ్మరమ్మంది
పిల్లనుతున్నాను

ముద్దిమ్మన్నాడు
మందన్నాను
ముక్కన్నాడు
కొమ్మనుకున్నాను—

మొదలైన వాటిలో మొదటి అక్షరంలో ఉన్న అచ్చు వ్యత్యాసంవల్ల-రెండు రకాలగా ఉచ్చరించవలసి ఉంటుంది.

3. ఇ, ఈ, ఎ, ఏ లతో కూడిన చ జ ఱ త ల వ్యలక్షణాన్ని కలిగి ఉంటాయి. ఈ తాలవ్యాలు ఊష్మీకరణ పొంది ఉంటాయి కూడ.

చిక్కు	జారు	చుట్టు	జుట్టు
చింత	జెండా	చోటు	జోరు
చెక్రం	చెక్కు	చుట్ట	జూలు
జాడి	జేబు	చోటు	జొన్న

కొన్నిట్లో రెండు రూపాలు స్వేచ్ఛగా వాడొచ్చు.

చదరంగం — చదరంగం

చాల — చాల

4. వ వర్ణానికి రెండు సవర్ణాలున్నాయి : అ, ఆ, ఉ, ఊ, ఓ, ఓ, ఔలతో వ దంత్యోష్ఠ్య లక్షణాన్ని, మిగతాచోట్ల ఉభయోష్ఠ్య లక్షణాల్ని కలిగి ఉంది.

వదిన	విరుగు
వద్దు	వెన్న
వరం	వైరం

5. ర వర్ణానికి రెండు సవర్ణాలున్నాయి. మూర్ధన్యాఋరాలతోను సంయుక్తాఋరంగా వచ్చినప్పుడు మూర్ధన్య లక్షణాల్ని కలిగి ఉంటుంది.

చక్రము	గండ్రగొడ్డలి
రాయి	నారు
రాముడు	రవి

6. న వర్ణానికి మూడు సవర్ణాలున్నాయి. జ అనేది కంఠ్యాలతో వచ్చినప్పుడు, ఞ అనేది తాలవ్యాలతో వచ్చినప్పుడు మిగతా చోట్ల న.

కొంగ	అంచు	నగ
కొఞ+గ	అఞ+చు	

7. గ, జ, ద, బ లు అచ్చుల మధ్యలో ఊష్మీకరణం చెందిన సవర్ణాలను కలిగి ఉన్నాయి.

ఈగ	గజం	గదబ	కబురు

సంధి

ఒక స్వతంత్ర పదం ప్రత్యయాల్తో కలిసినప్పుడు, రెండు స్వతంత్ర పదాలు కలిసినప్పుడు వాటిమధ్య ఉరిగే ధ్వని మార్పులు సంధిగా వ్యవహరిస్తాం.

1. స్వతంత్ర పదంతో అచ్చుతో మొదలయ్యే ప్రత్యయం కలిస్తే, పదం లోని చివరి అచ్చు లోపిస్తుంది.

రెండు + ఓ = రెండో
రాముడు + ఇ = రాముడి
సీత + ఆ = సీతా

2. ద్వితీయాది విభక్తులతో కలిసినప్పుడు లు తో అంతమయ్యే పదాల చివరి అచ్చు లోపిస్తుంది.

రాములు + ను = రాముల్ని
కాలు + తో = కాల్తో
పాలు + లో = పాల్లో

3. రు, రి లతో అంతమైన పదాల చివరి అచ్చులు, ల, న ల ముందు లోపిస్తుంది.

కారు + లో = కార్లో
వారి + ని = వార్ని

4. తి, తో అంతమయ్యే పదాలు త్తో తో కలిసినప్పుడు పదాల చివరి అచ్చు లోపిస్తుంది.

చేతి + తో = చేత్తో
రాతి + తో = రాత్తో

5. టు,టిలతో అంతమైన పదాల చివరి అచ్చు, లో ముందు లోపిస్తుంది.

కోటు + లో = కోట్లో
కోటి + లో = కోట్లో

6. ఇ ఉ ల తో అంతమయ్యే పదాల చివరి అచ్చు—ఏ అచ్చుతో కలిసినా లోపిస్తుంది. అచ్చు లోపించని రూపాలు కూడ అరుదుగా ఉంటాయి.

తమ్ముడు + ఇచ్చాడు = తమ్ముడిచ్చాడు
లక్ష్మి + ఏడ్చింది = లక్ష్మడ్చింది
వాడు + అన్నాడు = వాడన్నాడు

కృష్ణుడు + ఉన్నాడు = కృష్ణుడున్నాడు
రజని + ఒచ్చింది = రజనొచ్చింది

అది + ఇచ్చింది = అదిచ్చింది
ఇది + ఎవరు = ఇదెవరు
ఇది + అక్కడిది = ఇదక్కడిది
అవి + ఉన్నాయి = అవున్నాయి
అది + ఒకటి = అదొకటి

సీత + అన్నది = సీతన్నది
అమ్మ + అన్నది = అమ్మన్నది

9. కు తో అంతమయ్యే పదాలకు గా చేరిస్తే కు లోని ఉచ్చు లోపిస్తుంది. క + గా లు కలిసి గా గా వర్ణసమీకరణం చెందుతాయి.

చిరాకు + గా = చిరాగ్గా
పరాకు + గా = పరాగ్గా
చికాకు + గా = చికాగ్గా

10. ఆనునాసికంతో అంతమయ్యే పదాలు హల్లుల్తో కలిసి నప్పుడు కచటతప లు వికల్పంగా—గజదదబ లవుతాయి. అనునాసిక హల్లు ప్రాయికంగా లొపిస్తుంది.

వస్తున్నానని + చెప్పి = వస్తున్నానంచెప్పి

11. ట్టు, ట్టె లలోని ద్విత్వం ల కారంముందు లోపిస్తుంది

కొట్టు కొట్లో
పెట్టె పెట్లో

12. డు తో అంతమయ్యే పదాల చివరి డు ద్వితీయవిభక్తి ప్రత్యయంతో కలిసినప్పుడు చివరి అచ్చు లోపిస్తుంది. డ్+ని లు కలిసి ణ్ణి గా వర్ణ సమీకరణం చెందుతాయి.

రాముడు + ని = రాముణ్ణి

మొగుడు + ని = మొగుణ్ణి

13. లు, ల నలు పరమైతే మ్ము తో అంతమయ్యే పదాల చివరి మ్ము లోపిస్తుంది. ముందు అచ్చుకి దీర్ఘం వస్తుంది.

అడగడం = అడగడానికి

ఉద్యోగం = ఉద్యోగాలు

14. ప, పు లతో అంతమయ్యే పదాలు పతో ప్రారంభమయ్యే పదాల్తో కలిస్తే మొదటి పదంలోని చివరి అచ్చు లోపిస్తుంది.

కోప + పడు

ఆపు + పెట్టు

15. రెండక్షరాలు కలిగి, కకులతో అంతమయిన పదాల చివరి అచ్చు క తో మొదలయ్యే పదాల్తో కలిస్తే మొదటి పదంలోని అచ్చు లోపిస్తుంది.

నాకు + కాదు = నాక్కాదు

రాక + కోసం = రాక్కోసం

16. అచ్చుతో అంతమయ్యే పదాలు ఇ, ఎలతో కాని, ఉ, ఓ లతో గాని మొదలయ్యే పదాలతో కలిసినప్పుడు వరుసగా యి, వు లు వికల్పంగా ఆగమంగా చేరుతాయి.

ఆమె + ఇచ్చింది = ఆమె యిచ్చింది/ఆమిచ్చింది

ఆవిడ + ఎక్కడ = ఆవిడ యెక్కడ/ఆవిడెక్కడ

సీత + ఉంది = సీత వుంది/సీతుంది

17. అన్నంత రూపాల తర్వాత వచ్చే సహాయక క్రియల మొదటి నాద రహితమైన హల్లులు నాదత పొందుతాయి. అచ్చుతో మొదలయ్యే సహాయక క్రియలముందు నగాగమం వస్తుంది.

కూడ + పెట్టు = కూడబెట్టు

చూడ + కలుగు = చూడగలగు

వెళ్ళ + ఇయ్యి = వెళ్ళనియ్యి

3. పద ప్రకరణం

పదాలు రెండు రకాలు: 1. స్వతంత్ర పదాలు, 2. అస్వతంత్ర పదాలు. స్వతంత్ర పదం తనంత తాను గాని, ఒకటి రెండు ప్రత్యయాల్తో గాని ఉంటుంది. ప్రత్యయాలు సాధారణంగా ఏకాచ్కాలు. వీటిని స్వతంత్ర పదాలతో కలిపి మాత్రమే వ్యవహరిస్తాం. స్వతంత్ర పదం తనంత తానుగా అర్థాన్నివ్వగలదు. అస్వతంత్ర పదం స్వతంత్ర పదంతో కలిసి ఉన్నప్పుడే అర్థాన్నిస్తుంది. స్వతంత్ర పదాలు అవి పొందే ప్రత్యయ నిష్పత్తి ననుసరించి మూడు తరగతులుగా విభజించవచ్చు: 1. నామవాచకాలు, 2. క్రియలు, 3. అవ్యయాలు. బహువచన ప్రత్యయాల్తో గాని, విభక్తి ప్రత్యయాల్తో గాని కలిపి వ్యవహరించగలిగే పదాలు నామాలు. కాలవాచక ప్రత్యయాల్తో వ్యవహరింపగలిగే పదాలు క్రియలు. బహువచన, విభక్తి, కాల ప్రత్యయాల్ని తీసుకునే అర్హత లేనివి అవ్యయాలు.

లక్ష్మికి	లక్ష్మి
కలం	కలాలు
పాడు	పాడుతాను
	పాడాను
ద్వారా	
నుంచి	(అవ్యయాలు)

ప్రత్యయాలు రెండు వర్గాలు. 1. కృత్తద్ధిత ప్రత్యయాలు, 2. నామ క్రియా విభక్తి ప్రత్యయాలు. కృత్తద్ధిత ప్రత్యయాలు శబ్ద సాధన ప్రత్యయాలుగా వ్యవహరిస్తాం. కృత్ప్రత్యయాలంటే క్రియాధాతువులకు గాని, క్రియా సమాసాలకు గాని ప్రత్యయాలు చేరిస్తే నామవాచకాలు నిష్పన్నమౌతాయి. తద్ధిత ప్రత్యయాలంటే నామవాచకాలకి ప్రత్యయాలు చేరిస్తే మరికొన్ని నామవాచకాలు

నిష్పన్నమౌతాయి. నిర్ణీతమైన నామ, క్రియా వర్గాలతో మాత్రమే వర్తిస్తాయి. నామ, క్రియా విభక్తి ప్రత్యయాలు మాత్రం ఆయా వర్గాల్లో ఉండే అన్ని పదాలతోను వర్తిస్తాయి.

ఉదాహరణకి :

'పాడు' అనే క్రియనుంచి పాట అనే నామవాచకం నిష్పన్నమౌతుంది. కాని డు చివరలో ఉండే ప్రతి శబ్దానికి ట అనే ప్రత్యయం చేరి నామవాచకాలు నిష్పన్నం కావు. మాడు – అనే క్రియ నుంచి "మాట" అనే నామవాచకం నిష్పన్నం కాదు. కాకి అనే నామవాచకానికి కాకులు, కాకిని, కాకికి, మొదలైన, బహువచన, విభక్తి ప్రత్యయాలు చేరుతాయి. ఇలా ఏ నామవాచకం తీసుకున్నా యీ ప్రత్యయాలు వరసగా చేరుతాయి.

ఈ ప్రకరణంలో మొదట తద్ధిత ప్రత్యయాల గూర్చి తర్వాత కృత్ప్రత్యయాల గూర్చి, ఆ తర్వాత నామ విభక్తి ప్రత్యయాల గూర్చి తెలుసుకుందాం తద్ధిత ప్రత్యయాలు కొన్ని నామవాచకాల్లో లింగ వివక్షతను చూపిస్తాయి. ఇవి ఎంటివి సాధారణంగా సంస్కృతం నుంచి ఎరువు తెచ్చుకున్నవే.

ఈ క్రిందివి తద్ధిత ప్రత్యయాలు :

3.1 :	(స్త్రీ) లింగము :	(పుం) లింగము :
	-ఇ	-ఁడు
	దేవి	దేవుడు
	సుందరి	సుందరుడు
3.2 :	ఇని	-ఁడు
	కామిని	కాముడు
	నాగిని	నాగుడు
3.3 :	-అ	-ఁడు
	చపల	చపలుడు

	కాంత	కాంతుడు
	విజయ	విజయుడు
3.4 :	ఇని	-ఇ
	కుటుంబిని	కుటుంబి
	యోగిని	యోగి
3.5 :	పుం	నపుంసక లింగము (న)
	-ఉడు	అం
	వైద్యుడు	వైద్యం
	హితుడు	హితం
3.6 :	పుం,స్త్రీ	నపుంసక
	-ఇ	అం
	ప్రధాని	ప్రధానం
	దేశి	దేశం
	వ్యాపారి	వ్యాపారం
	వ్యాపారి	వ్యాపారం
3.7 :	న	స్త్రీ
	అం	-అట
	కులం	కులట
3.8 :	పుం.	నపుం.
	అం	-అత
	తీవ్రం	తీవ్రత

3.9 :	న	న
	-ఉడు	అత
	నాగరికుడు	నాగరికత
3.10 :	న	న
	క్రీర్తి	కీర్తన
3.11 :	న	న
	-అం	-ఇకం
	దైవం	దైవికం
3.12 :	న	న
	-ఇక	-ం
	నాటిక	నాటకం
3.13 :	న	న
	-అం	-ఇక
	కర్ణం	కర్ణిక
3.14 :	న	న
	-ఉడు	-అట
	చప్పుడు	చప్పట
		చప్పట్లు
3.15 :	న	న
	-ఇలి	-ఎడు
	దోసిలి	దోసెడు
	పిడికిలి	పిడికెడు

3.16 :

ాన	న
-ఇ	-ఉవు
మృతి	మృత్యువు

3.17 :

న	న
-ఆం	-ఉక
పాదం	పాదుక

3.18, జూథ్ం మొదలైన వాటికి 'అరి' ప్రత్యయం చేరుతుంది. జూథంలోని చివరి అనునాసికం పోతుంది. తగువు, చదువు, గడుసులలోని రెండో అక్షరంలో ఉ→అ గా మారుతుంది.

టక్కు-	టక్కరి
చదువు	చదవరి
జూదం	జూదరి
తగువు	తగవరి
గడుసు	గడసరి

3.19 : ఈత మొదలైన వాటికి కాడు, కత్తియలు పుం, స్త్రీ లింగాల్లో చేరుతాయి. అందంలోని చివరి అనునాసికం పోతుంది. ఇవి సంధి వశాత్తు ఛాలచోట్ల గాడ్, గత్తియలు.

ఛందం	ఛందగాడు	అందగత్తె
ఈత	ఈతగాడు	ఈతగత్తె
ఆట	ఆటగాడు	ఆటగత్తె
పాట	పాటగాడు	పాటగత్తె
మొన	మొనగాడు	
మాట	మాటగాడు	మాటగత్తె

3.20 : మాటకు, 'కారి' చేరి మాటకారి. మోసము, పైత్యాలలో చివరి 'ము' పోయి 'కారి' చేరుతుంది.

మోసం	మోసకారి
పైత్యం	పైత్యకారి

3.21 :

—అం	—ఇగ
కన్నడం	కన్నడిగ

3.22 :

సాలె	సాలెడు
ఈడు	హీరి

3.23 :

పైకు	పైబ
—అట	చీరి

3.24 : పిడి (కిలి చేరి) పిడికిలి

3.25 :

—	—ణ
ధార	ధారణ
ముద్ర	ముద్రణ

3.26 : కవి (కి' త' చేరి) కవిత

3.27 : చెవి (కి 'ఉడు' చేరి) చెవుడు

3.28 : తెల్ల—మొదలైన వాటికి 'న' చేరుతుంది.

తెల్ల	తెల్లన
పచ్చ	పచ్చన

ఎర్ర	ఎర్రన
నల్ల	నల్లన
పుల్ల	పుల్లన
చప్ప	చప్పన
నన్న	నన్నన

3.29 : 'అతి మొదలైన వాటికి' 'వ' చేరుతుంది. మగలోని చివరి అ→ఉ గా మారుతుంది.

అతి	అతివ
పలు	పలువ
మగ	మగువ

3.30 : పావు (కు లా చేరి) పావులా

3.31 : జాతి వాచకాలైన మంగల, ఎరుకల, మేదర, చాకల, కుమ్మర మొదలైన వాటికి 'ఇ' చేరుతుంది.

మంగల	మంగలి
ఎరుకల	ఎరుకలి
మేదర	మేదరి
చాకల	చాకలి
కుమ్మర	కుమ్మరి

3.32 : ఉప్ప (కు వెన చేరి) ఉప్పెన

3.33 : అరుణ మొదలైన వాటికి 'ఇమ' చేరుతుంది.

అరుణ	అరుణిమ
రక్త	రక్తిమ
పూర్ణ	పూర్ణిమ

3.34 : ముద్దుకు 'ఇయ' చేరుతుంది. ముద్దులోని ద్విత్వం కొన్ని చోట్ల పోతుంది.

ముద్దు	ముద్దియ
	(ముడియ)

3.35 : మేలు, పసిలకు 'ఇమి' చేరుతుంది.

మేలు	మేలిమి
పసి	పసిమి

3.36 : మోపు మొదలైన వాటికి 'ఇక' చేరుతుంది.

మోపు	మోపిక
ముద్ర	ముద్రిక
చంద్ర	చంద్రిక
మాల	మాలిక

3.37 : లో, ముందు మొదలైన అవ్యయాలకి 'గిలి' చేరుతుంది. ముందులోని చివర అక్షరం పోతుంది.

లో	లోగిలి
ముందు	ముంగిలి

3.38 : 'మెలి' కి క చేరి మెలిక

3.39 : మూర మొదలైన వాటికి —ఎడు చేరుతుంది.

మూర	మూరెడు
ముంత	ముంతెడు
కుండ	కుండెడు
వీసె	వీసెడు
గంప	గంపెడు

మూర, ముంత, కుండ, వీసె, గంప మొదలైనవి. వీటిలో మరికొన్ని పదాలు గూడా చేర్చొచ్చు.

3.40 : మాతృ మొదలైన వాటికి క చేరుతుంది.

మాతృ	మాతృక
భూమి	భూమిక

3.41 : పొడి కి —ఉం చేరి పొడుం

3.42 : పొలి కి —ఉసు చేరి పొలుసు

3.43 : గురి కి —ఉతు చేరి గురుతు.

3.44 : ఒండులోని చివరి అచ్చు పోయి డ టగా మారి అరి చేరుతుంది.

ఒండు అరి ఒంటరి

3.45 : జాలు మొదలైన వాటికి –ఆరి చేరుతుంది.

జాలు	జాలరి
మోపు	మోపరి
పొదుపు	పొదుపరి

3.46 : కంచు మొదలైన వాటికి ఆర, ఆరి చేరుతాయి.

కంచు, కమ్మ, ఉప్ప, కంచు మొదలైనవి.

కమ్మి	కమ్మార	కమ్మారి
కంచు	కంచరి	కంచరి
ఉప్పు	ఉప్పర	ఉప్పరి

3.47 : కంచులోని "చ" న గా మారి–ఆరి చేరుతుంది.

కంచు కంసాలి

3.48 : కత్తికి –ఎర చేరి కత్తెర.

3.49 : పర కి –ఆయి చే పరాయి.

పర–మొదలైన వాటికి ఆకు చేరుతుంది. చిర్రు, చిక్కుతో ద్విత్వం పోతుంది. పర, చిరు, చిక్కు– మొదలైనవి.

పర	పరాకు
చిర్రు	చిరాకు
చిక్కు–	చిరాకు

కృత్తులు :

ఈ క్రింవివి కృత్తులు. కృత్తులనగా క్రియా ప్రాతిపదికల నుంచి గాని క్రియా సమాసాల నుంచి గాని ఉత్పన్నమైన నామవాచకాలు.

3.50 : కాయు మొదలైన వాటికి –అ చేరుతుంది.

కాయు	కాయ
కమ్ము	కమ్మ

టక్కు, పుట్టు, మీటు, కట్టు, కొసరు, జుర్రు, నీలు, వెట్టు, ఉరుకు, కుదుపు మొదలైనవి. మూడక్షరాలు కలిగిన క్రియా రూపాల్లో రెండో అక్షరంలోని "ట ' "ఆ ' గా మారుతుంది.

3.51 : ఆడు మొదలైన వాటిలో ద కారంలో నాదల పోయి అ చేరుతుంది.

ఆడు	ఆట
పాడు	పాట
వండు	వంట

3.52 : వంగు మొదలైన వాటిలో గ కారములో నాదలపోయి –అ చేరుతుంది.

వంగు	వంక
వీగు	వీక

మూగు, ముసుగు, ఎరుగు, అలుగు, కాగు వంగు.

3.53 : బలు మొదలైన వాడికి –పు చేరుతుంది,

బలు	బలుపు
గెలు	గెలుపు

బలు, వీలు, ఒలు, గెలు, అరు, పరు, తుడు, కుడు, వీడు.

3.54 : చూచు మొదలైన వాటిలోని చివరి అక్షరం పోయి –పు చేరుతుంది.

చూచు	చూపు
కాయు	కాపు

మాయు, దాయు, ఎంచు, చూచు మొదలైనవి.

3.55 : అచ్చు మొదలైన వాటిలోని చివరి అక్షరం పోయి ప్ప చేరుతుంది.

అచ్చు	అప్ప
మెచ్చు	మెప్ప
హెచ్చు	హెప్ప

3.56 : కూయు ఆదులలోని య్ త గా మారి –ఆ చేరుతుంది.

కూయు	కూత
కోయు	కోత
నేయు	నేత

కూయు, కోయు, మూయు, రాయు, గీయు, పూయు, చేయు, మొదలైనవి.

3.57 : రా ఆదులకు –క చేరుతుంది,

రా	రాక
పో	పోక
పుట్టు	పుట్టుక

3.58 : పండు కు –గు చేరి పండుగు

3.59 : ప్రేలు మొదలైన వాటికి –డు చేరుతుంది.

ప్రేలు	ప్రేలుడు
వేలు	వేలుడు

ప్రేలు, వేలు, నలుగు, లెలుపు, తాకు, దాగు, దారు, ఇరుగు, మొదలైనవి,

3.60 : గోకు–ప్రాకు–లకు–రు/డులు చేరుతాయి.

గోకు	గోకురు/డు
ప్రాకు	ప్రాకురు/డు

3.61 : చచ్చు–లోని–చ్చు పోయి దాని ము దున్న అచ్చు దీర్ఘత్వం పొంది –వు చేరుతుంది.

చచ్చు	చావు

3.62 : పూయు–లోని యు పోయి –వు చేరుతుంది.

పూయు	పూవు

3.63 : దిగు–మొదలైన వాటికి వు/వ లు చేరుతాయి.

దిగు	దిగువు/అవ
ఎగు	ఎగువు/వ
బిగు	బిగువు
నిలు	నిలువు/వ

3.64 : నేర్పు–తొలుకు లకు –అరి చేరుతుంది. తొలుకులోని ఱెంటో అక్షరంలో "ఉ" "అ" గా మారుతుంది.

నేర్పు	నేర్పరి
తొలుకు	తొలకరి

3.65 : కూడు–మొదలైన వాటికి –అలి చేరుతుంది. కాయులోని య వ గా మారుతుంది.

కూడు	కూడలి
తిరుగు	తిరగలి
కాయు	కావలి

3.66 : నడు, కు–అత, అక చేరుతాయి, మడుకు, –ఆర చేరుతుంది.

నడు	నడత, నడక
మడు	మడత

3.67 : దువ్వు–నిల్చు–లకు –ఎన చేరుతుంది. నిల్చు–లోని ల→చ గా మారుతుంది.

దువ్వు	దువ్వెన
నిల్చు	నిచ్చెన

3.68 : నీలు–మొదలైన వాటికి –ఇక చేరుతుంది.

చీలు	చీలిక
తూచు	తూనిక

నీలు, ఎన్ను, పన్ను, నమ్ము, వీలు, పోలు, అల్లు, కదులు, తేలు, కుదురు, చేరు, వీలు, పమ్ము, వూను, ఊను. పొందు, కూడు మొదలైనవి తూచు లోని చు పోయి న్ చేరుతుంది.

3.69 : పొగడు–మొదలైన వాటికి –త చేరుతుంది. కలచు, మడుచు, లోని చివరి అక్షరము పోతుంది. మడుచు, లోని రెండో అక్షరంలోని ఉ–అ గా మారుతుంది.

పొగడు	పొగడ్త
కలచు	కలత
మడుచు	మడత

3.70 : బిగు–ముగు–లకు ఇంపు చేరుతుంది.

బిగు	బిగింపు
ముగు	ముగింపు

3,71 : కను–విను–లకు –కలి చేరుతుంది.

కను	కనుకలి
వినుకలి	వినుకలి

3.72 : విను కి 'ఇకిడి' చేరి –వినికిడి

వినుకిడి	వినికిడి

3.73 : దోచు మొదలైన వాటిలో చ, య, లు వ గా మారి – ఇడిచేరుతుంది.

దోచు	దోపిడి
ఒరయు	ఒరపిడి
రాయు	రాపిడి
మోయు	మోపిడి

3.74 : గిలు –కు –అ చేరి గిలక.

గిలుకు	గిలక

3.75 : వడు–మొదలైన వాటికి–ఉ అక చేరుతుంది.

పడు	పడక
వాడు	వాడుక
పుట్టు	పుట్టుక

వాడక, పుటక–అనే రూపాలు కూడ ఉన్నాయి.

3.76 : వెలయు–లోని యు పోయి ల ద్విత్వంగా మారి –అడి చేరుతుంది.

వెలస్	వెల్లడి

3.77 : మిగులు–లోని చివరి అక్షరం పోయి –అత చేరుతుంది.

మిగులు	మిగత, తా

3.78 : విరియు–లోని యు వ గా మారి –ఇ చేరుతుంది.

విరియు	విరివి

3.79 : లే–కలుగు–లకు –ఇమి చేరుతుంది, కలుగు లోని గు పోతుంది.

లే	లేమి
కలుగు	కలిమి

3.80 : మీరు–లోని రు పోయి –ద చేరుతుంది.

మీరు	మీద

3.81 : పిట్లు, కుక్కలు నుంచి బీట, గుక్కలు.

పిట్లు	బీట
కుక్కు–	గుక్క–

3.82 : కను–మను–లలోని న కారం ద్విత్వంగా మారుతుంది.

కను	కన్ను
మను	మన్ను

క్రియా సమాసాల నుంచి ఉత్పత్తియైన నామవాచకాలు :

3.83 : ఏలబడు మొదలైన వాటికి ఇ చేరుతుంది. పదంలోని రెండో అక్షరం లోని అ–ఉ గా మారుతుంది. ఏలబడు, కిట్టబడు, కొనబడు, మొక్కబడు, తినబడు.

ఏలుబడు	ఏలుబడి
కిట్టబడు	కిట్టుబడి

3.84 : అప్పగించు–మొదలైన వాటిలోని –చు పోయి –త చేరుతుంది.

అప్పగించు	అప్పగింత
చప్పరించు	చప్పరింత

అప్పగించు, చప్పరించు, ఆవులించు, ఎక్కిరించు మొదలైనవి.

3.85 : ఆ, ఇ, ఏ నుంచి ఉత్పత్తియైన నామవాచకాలు :

ప్రథమ పురుష సర్వనామాలు :

	ఏకవచనం :	బహువచనం :
పుంలింగము	వాడు	
	అతడు	

	అతను	
	ఆయన	వారు/వాళ్ళు
	ఇతడు	
	వీడు	
	ఇతను	
	ఈయన	వీరు/వాళ్ళు
స్త్రీ లింగము	ఆమె	
	ఆవిడ	వాళ్ళు
	ఈమె	
	ఈవిడ	వీళ్ళు
నపుంసకం	అది	అవి
	ఇది	ఇవి

ప్రశ్నార్థక ప్రథమ పురుష సర్వనామాలు :

	ఏక :	బహు :
పుంలింగము	ఎవడు	ఎవరు
పుం/స్త్రీ	ఎవరు	ఎవరు
నపుంసక	ఏది	ఏవి

వీటి నుంచి ఉత్పన్నమైన మరికొన్ని : దా... :

అప్పుడు	ఇప్పుడు	ఎప్పుడు
అక్కడ	ఇక్కడ	ఎక్కడ
అన్ని	ఇన్ని	ఎన్ని
అంత	ఇంత	ఎంత

అందరు	ఇందరు	ఎందరు
అవతల	ఇవతల	ఎవతల
అలా (గు)	ఇలా (గు)	ఎలా (గు)

ఈ క్రింది వి అచ్చిత సర్వనామాలు :

కొంత	కొన్ని
కొందరు	కొంచము.

ఈ క్రింది వి అవ్యయాలు :

చాలు	చాలా
దాగు	దాగా
ద్వారము	ద్వారా

ప్రత్యయాత్మక నిష్పత్తి :

నామవాచకాలు :

నామవాచకాలు నాలుగు వర్గాలు. ఇవి ప్రత్యయాల్తో చేరేప్పుడు పొందే మార్పులనుబట్టించి యీ వర్గీకరణ చెయ్యబడింది.

1. ఉ లో అంతమయ్యేవి.
   డు తో అంతమైన మనుష్యవాచకాలు
   డు తో అంతమైన మనుష్య వాచకాలు కానివి.
   ము లో అంతమై రెండక్షరాల కన్న ఎక్కు కలవి.
   ఱు లో అంతమైన మిగతా నామవాచకాలు

2. అ లో అంతమయ్యే నామవాచకాలు

3 ఇ లో అంతమయ్యే నామవాచకాలు

4. ఎ లో అంతమయ్యే నామ వాచకాలు

రాముడు, పండు, ఆనందం, పాము, కన్ను, పడవ, ఉద్యోగస్తుడు

సుందరరావు గ్రంథాలయం
40607
044

బహువచన స్వరూపం :

బహువచనానికి రెండు పర్యాయ రూపాలు. ళ్లు, లు.

ళ్లు ప్రత్యయం యీ క్రింద నిచ్చిన వివిధ నామవాచకాలతో చేరుతుంది.

3.86 : 'రు' లో అంతమయ్యే ఊరు మొదలైన వాటికి చేరుతుంది. ప్రత్యయం చేరే ముందు చివరి అక్షరం లోపిస్తుంది.

ఊరు ఊళ్లు

కుదురు, గోరు, నుదురు, నోరు, పేరు, వెదురు, కుదురు – ఊరు మొదలైనవి.

3 87 : లు తో అంతమయ్యే తాబేలు మొదలైన వాటికి :

తాబేలు తాబేళ్లు

తోడేలు, కుందేలు, కాలు, వేలు, మేలు, తాబేలు మొదలైనవి.

3.88 : లి తో అంతమయ్యే తిరగలి మొదలైన వాటికి.

తిరగలి తిరగళ్లు

చాకలి, మంగలి, గొడ్డలి, నాగలి, మొసలి, రోకలి, వాకిలి, ముంగిలి, ఆకలి, చెక్కిలి, లోగిలి, తిరగలి–మొదలైనవి.

3.89 : డి తో అంతమయ్యే పచ్చడి మొదలైన వాటికి

పచ్చడి పచ్చళ్లు

చలివిడి, మామిడి, గుమ్మడి, బడి, ముడి, మడి, పొడి, గుడి, కోడి, బండి, తిండి, పచ్చడి, మొదలైనవి.

3.90 : ండు తో అంతమయ్యే పండు మొదలైన వాటికి

పండు పళ్లు

గుండు, రెండు, పండు మొదలైనవి.

3.91 : డు తో అంతమయ్యే గూడు మొదలైన వాటికి

గూడు గూళ్లు

కూడు, మూడు, వీడు, నాడు, పెరడు, వాడు, వీడు,గుడు మొదలైనవి.

3.92 : న్ను తో అంతమయ్యే కన్ను మొదలైన వటికి.

కన్ను కళ్లు

పన్ను, చన్ను, కన్ను మొదలైనవి,

3.93 : పెళ్లి కి ళ్లు చేరి పెళ్లిళ్లు.

పెళ్లి పెళ్లిళ్లు

3.94 : అమ్మాయి, కుమారి, బత్తాయిలకు తప్ప ఇ తో అంతమయ్యే మిగతా అన్ని నామవాచకాలకు లు చేరుతుంది.

అమ్మాయి	అమ్మాయిలు
బత్తాయి	బత్తాయిలు
కుమారి	కుమారిలు

అమ్మాయులు – రూపం కూడ ఉంది.

బహువచన ప్రత్యయం చేరేటప్పుడు పదాల్లో కొన్ని మార్పులు జరుగుతాయి.

3.95 : యి తో అంతమయ్యే నామాలలో రాయి, రేయి లప్ప మిగా వాటిలో చివరి య్ ల గా మారుతుంది.

గోయి	గోరులు
నేయి	నేరులు
నూయి	నూరులు

3.96 : చేసు మొదలైన వాటిలో చివరి అక్షరం పోతుంది.

చేను	చేలు
పేను	పేలు
వేయి	వేలు

పేను, వేయి, చేసు మొదలైనవి.

3.97 : ట్టు తో అంతమయ్యే నామాలలో చివరి ట్ పోతుంది.

మెట్టు	మెట్లు
కొట్టు	కొట్లు

3.98 : టి, టు, లతో అంతమయ్యే నామాల చివరి అచ్చు పోతుంది.

కోటి	కోట్లు
పాటు	పాట్లు
కాటు	కాట్లు

3 99 : డు తో అంతమయ్యే మనుష్య వాచకాల చివరి డు పోతుంది.

తమ్ముడు	తమ్ముళ్లు/తమ్ములు
మొగుడు	మొగుళ్లు/మొగులు

3.100 : ము లో ఁంఁుడ్చే నామవాచకాల చివరి ము లోపించి దాని ముంది ఆచ్చుకి దీర్ఘం వస్తుంది.

ద్వారం	ద్వారాలు
లాళం	లాళాలు
మంత్రం	మంత్రాలు
రాజ్యం	రాజ్యాలు
గొళ్ళెం	గొళ్ళేలు

విభక్తి ప్రత్యయాలు నాలుగు :

ద్వితీయా విభక్తి :

3.101 : ద్వితీయా విభక్తికి మూడు పర్యాయ రూపాలున్నాయి. ను, ఉత్తమ, మధ్యమ పురుష సర్వనామాలతోను, ణి, డు తో అంతమయ్యే నామవాచకాలతో చేరుతుంది. అప్రాణి వాచకాలతో ద్వితీయ విభక్తి ప్రత్యయం అసలుగా చేరుతుంది. ని, మిగతా చోట్ల చేరుతుంది.

నేను	నన్ను
మనిషి	మనిషిని
రాముడు	రాముణ్ణి/రాముడిని
పన్ను	పంటిని
రాయి	రాతిని
ధనము	ధనాన్ని
అమ్మ	అమ్మను/ని
అన్న	అన్నను/ని
రాధ	రాధను/ని
ముగ్గు	ముగ్గును/ని
పుస్తకం	పుస్తకం/పుస్తకాన్ని
కోతులు	కోతుల్ని

చతుర్థీ విభక్తి :

3.102 : చతుర్థీ విభక్తికి రెండు పర్యాయ రూపాలు. 1. కు – ఉత్తమ, మధ్యమ పురుష సర్వనామాలతోను అంచు, ఇందు, ఎందుల తోను కి మిగత పదాలతోను చేరుతుంది. స్థలాల పేర్లతో కి అరుదుగా చేరుతుంది.

నేను	నాకు
మీరు	మీకు
చిట్టి	చిట్టికి
దేవు	దేవటికి
సూయి	సూతికి
పాప	పాపకు
పిచ్చుక	పిచ్చుకకు
పాటలు	పాటలకు
కాశి	కాశికి/కాశి

షష్టి విభక్తి :

3.103 : షష్టీ విభక్తికి రెండు పర్యాయ రూపాలు.

–ఇ ప్రత్యయం మనుష్య వాచకాలయి డు, రు లతో అంతమైన పదాల తోను, అతను, ఇతనులతోను అ బహువచన ప్రత్యయంతోను చేరుతాయి.

తమ్ముడు	తమ్ముడి
కృష్ణుడు	కృష్ణుడి
వాడు	వాడి
అతను	అతని
గుర్రాలు	గుర్రాల

సప్తమి :

3.104 : సప్తమికి రెండు పర్యాయ రూపాలు.

న, తేదీ, మీద మొదలైన మాటలతోను, అ–అము తో అంతమైన గ్రామం – మొదలైన మాటలతోను, నీరు, ఏరు, నోరు, పాలు, పగలు మొదలైన వాటిలోను చేరుతాయి.

తేదీ	తేదీన
గ్రామం	గ్రామాన
నీరు	నీట
ఏరు	ఏట
నోరు	నోట
పాల	పాలు
పగలు	పగట

3.105 : ప్రాణివాచకాన్ని సంబోధించేటప్పుడు పదాల చివరి అచ్చులు దీర్ఘత్వాన్ని పొందుతాయి. నామవాచకాల చివరి 'డు' అప్పు 'ద'ప్పుడు పోతుంది. బహువచనంలో 'ఆర' అనేది చేరుతుంది.

రాముడు	రామా, రామ!
	రామూ, రామ
	రాముడా, రామ
తమ్ముడు	తమ్ముడూ
	తమ్ముడా
సీత	సీతా
మనుష్యులు	మనుష్యులారా
అబ్బాయిలు	అబ్బాయిల్లారా

అమ్మాయిలు	అమ్మాయిల్లారా
మల్లెలు	మల్లెలారా
మాలతి	మాలతీ

3.106 : నామాలతో విభక్తి ప్రత్యయాలు చేరేటప్పుడు రెండక్షరాల కంటే ఎక్కువ కలిగి యుండి 'ము'తో అంతమయ్యే పదాల చివరి ము లోపించి ద్వితీయ, చతుర్థీ, షష్ఠి విభక్తుల ముందు 'న్' చేరుతుంది.

గ్రామం	గ్రామాన్ని
	గ్రామానికి
	గ్రామాన

3.107 : పన్ను మొదలైన వాటిలో చివరి అక్షరం లోపించి 'టి' వస్తుంది. ఇల్లు ఒళ్లు లకు ఇం, ఒం అనే రూపాలు, పన్ను, కన్ను లలో దీర్ఘత పోతుంది.

ఇల్లు	ఇంటికి
ఒళ్లు	ఒంటికి
పన్ను	పంటికి
కన్ను	కంటికి

కన్ను, చన్ను: గూడు, గోరు, నోరు, ఏరు, నుదురు, ఇల్లు, ఒళ్లు, పగలు, రోలు, కాడు, కూడు, నాడు, నేడు, పన్ను మొదలైనవి.

3.108 : కాల వాచకాలైన మాపు మొదలైన వాటికి 'అటి' చేరుతుంది.

మాపు	మాపటికి
మొన్న	మొన్నటికి
నిన్న	నిన్నటికి
నేపటి	నేపటిలో
రేపు	రేపటికి

3.112 : రాయి మొదలైన వాటిలో య్' త్ గా మారుతుంది.

రాయి	రాతికి
నూయి	నూతిలో
గోయి	గోతిలో
చేయి	చేతిలో

3.113 : ప్రత్యయాల ముందు బహువచన ప్రత్యయం చివరి 'ఉ' అ గా మారుతుంది.

బళ్లు	బళ్లలో
నూతులు	నూతులలో
కథలు	కథలలో

సర్వనామాలు :

3.114 : సర్వనామాలు రెండు వర్గాలు. 1. మనుష్యవాచకాలు 2. మనుష్యేతర వాచకాలు.

	ఏక	బహు
ఉత్తమ పురుష (ఉ. పు)	నేను	మేం, మనం
మధ్యమ పురుష (మ. పు)	నీపు నువ్వు	మీరు
ఆత్మార్థక	తాను తను	తమరు

3.109 : వీటిలో నే, మే, మన, నీ, మీ, తా, తమ లు ప్రాపంచికలు. ను, వు లు ఏకవచన ప్రత్యయాలు, రు, బహువచన ప్రత్యయం. ప్రథమ ద్వితీయ, షష్టిలలో ఈ క్రిందిపి వాటి రూపాలు.

		ప్రథమ	ద్వితీయ	షష్టి
ఉ.పు	ఏక	నేను	నన్—	నా—
ఉ.పు	బహు	మేము	మమ్ము	మా—
		మనము	మన-	మన-
మ.పు	ఏక	నీవు	నిన్-	నీ-
		నువ్వు		
		నువు		
మ,పు	బహు	మీరు	మిమ్ము	మీ-
ఆత్మార్థకం	ఏక	తను	తన్-	తన-
		తాము	తమ-	తమ-
			తమర్-	

3.110 : ద్వితీయా విభక్తిలో మమ్ము, మన, మిమ్ము అనే రూపాంతరం బహువచన ప్రత్యయం 'లు' చేరుతుంది.

3.111 : రెండో వర్గానికి చెందిన సర్వనామాల్లో ఈ క్రింది మార్పులు జరుగుతాయి.

మనుష్య వాచకాన్ని తెలిపే డు తో అంతమయ్యే వాటికి చివర షష్టీ విభక్తి ప్రత్యయంగా 'ఇ' చేరుతుంది.

అతడు	అతడి
వాడు	వాడి

*బహువచన ప్రత్యయా హల్లుకు దీర్ఘం.

2.112 : మనుష్య వాచకాలు కాని డు తో అంతమయ్యే వాటి చివర డు లోపిస్తుంది, టి చేరుతుంది.

అప్పుడు	అప్పటికి
ఇప్పుడు	ఇప్పటికి
ఎప్పుడు	ఎప్పటికి

3.113 : న్ని తో అంతమయ్యే సర్వనామాలకి ఈటి, టి చేరుతాయి.

అన్ని	అన్నిటికి
	అన్నీటికి
కొన్ని	కొన్నిటిలో
	కొన్నిటిలో
ఎన్ని	ఎన్నిటికి
	ఎన్నిటికి

3.114 : త తో అంతమయ్యే సర్వనామాలు చివర టి చేరుతుంది.

అంత	అంతటికి
కొంత	కొంతటికి
ఎంత	ఎంతటికి

3.115 : ది, వి లతో అంతమయ్యే సర్వనామాలకు యీ క్రింది రూపాలున్నాయి

ప్రథమ	షష్టీ
ఆది	దాని
ఇది	దీని
ఏది	దేని

ఆవి	వాటి
ఇవి	వీటి
ఏవి	వేటి

3.116 : అక్కడ మొదలైన వాటికి చతుర్థీ ప్రత్యయం మాత్రమే చేరుతుంది. అక్కడ, ఇక్కడ, అవతల, ఎక్కడ, ఎవతల, మొదలైనవి. కి ముందు డ – డి గా మారుతుంది.

అక్కడ	అక్కడకు/కి
ఇక్కడ	ఇక్కడకు/కి
అవతల	అవతలకు/కి
ఇవతల	ఇవతలకు/కి
ఎక్కడ	ఎక్కడకు/ఎక్కడికి

సంఖ్యా వాచకాలు :

3.117 : ఈ క్రిందివి ప్రాథమిక సంఖ్యా వాచక రూపాలు.

ఒకటి,ఓ	రెండు	మూడు
నాలుగు	ఐదు/అయిదు	ఆరు
ఏడు	ఎనిమిది	తొమ్మిది
పది		
నూరు		
వంద		
వేయి/వెయ్యి		
లక్ష		
కోటి		

3.118 : 11 నుంచి 19 వరకు సంఖ్యావాచకాలు పదికి ఒకటి, రెండు, ... చేర్చడం వల్ల ఏర్పడతాయి. పదికి పర్యాయ రూపాలున్నాయి.

ఒకటి, మూడులతో	పద
రెండు తో	పన్న్
తొమ్మిది తో	పన్
నాలుగు తో	పధ్
ఎనిమిది తో	పద్ది
మిగతా చోట్ల	పది

3.119 : అయిదు, ఆరు, ఏడు లతో హా చేరుతుంది.

పదిహేను

3.120 : సంఖ్యావాచకాలు పదితో చేరినప్పుడు వాటి పర్యాయ రూపాలు.

'ఒకటి' కి కొండు

'ఐదు' కి 'ఏను'

'రెండు' లోని మొదటి హల్లు పోతుంది.

'తొమ్మిది' లోని మొదటి హల్లు నాదత పొందుతుంది.

పదకొండు	పన్నెండు
పదమూడు	పధ్నాలుగు
పదిహేను	పదహారు
పదిహేడు	పద్దెనిమిది
పందొమ్మిది	

పదుల నిర్మాణం :

3·121 : ప్రాథమిక సంఖ్యావాచకాలకి, పది చేర్చడంవల్ల పదు లేర్పడతాయి. పదికి

రెండు, ఆరులతో	వయ్
నాలుగు, ఎనిమిది, తొమ్మిదిలతో	భై
ఏడు	బ్భై
మూడు తో	ప్పై

అనే పర్యాయ రూపాలున్నాయి.

3.122 : పదితో కలిసినప్పుడు సంఖ్యావాచకాల పర్యాయ రూపాలు.

రెండుకి	ఇర
మూడుకి	ము
నాలుగుకి	నల
ఐదుకి	ఏ
ఆరుకి	అర
ఏడుకి	డె
ఎనిమిదికి	ఎన
తొమ్మిదికి	తొమ్

ఇరవై	ముప్పై
నలభై	ఏభై
అరవై	డెబ్భై
ఎనభై	తొంభై

3.123 : నూరు నుంచి నూటపది వరకు సంఖ్యలు. నూరు అనే దానికి సంఖ్యా వాచకాలు పూర్వభాగంలో చేర్చడం వల్ల ఏర్పడతాయి.

నూరు – సంఖ్యావాచకాలతో కలిసినప్పుడు, నూటలోని చివరి అచ్చు మిగతా అచ్చులతో కలిసినప్పుడు పోతుంది.

నూరు సంఖ్యావాచకాల ముందు నూట–గా మారుతుంది. నూటలోని చివరి అచ్చు అచ్చుల ముందు లోపిస్తుంది.

నూటొకటి 101	నూట రెండు 102
నూటైదు 105	నూటారు 106
నూటేడు 107	నూట తొమ్మిది 109

3.124 : ఓ చేర్చడం వల్ల సార్వనామిక విశేషణ రూపాలేర్పడతాయి.

ఒకటి	ఒకటో
మూడు	మూడో
నాలుగు	నాలుగో
నూరు	నూరో

3.125 : మనుష్య బోధకాలైన సంఖ్యావాచకాల్లో ఒకటికి లింగ బోధకమైన మూడు ప్రత్యయాలు చేరుతాయి.

ఒకడు	పుం. లి.
ఒకరు	పుం. స్త్రీ
ఒకరై	స్త్రీ

3·126 : మనుష్య వాచకాల్ని తెలిపే సంఖ్యావాచక ప్రత్యయానికి మూడు పర్యాయ రూపాలున్నాయి. రెండు, నాలుగులలో రు, మూడు తో గ్గురు, మిగతా చోట్ల గురు వస్తుంది. ఈ ప్రత్యయాల ముందు సంఖ్యా వాచకాలు ఈ క్రింది రూపాల్ని కలిగి ఉంటాయి. మూడు నుంచి 'మంది' కూడ చేరుతుంది.

రెండు	ఇద్ద
మూడు	ము
నాలుగు	నలుగు
ఎనిమిది	ఎనమండు
తొమ్మిది	తొమ్మండు
పది	పదు
ఇద్దరు	ముగ్గురు
నలుగురు	ఐదుగురు
ఆరుగురు	ఏడుగురు
ఎనమండుగురు	పదుగురు

మూడు మంది

3·127 : అర, పావు, అనేవి నగాన్ని, 1/4 ప వంతు తెలిపే రూపాలు. ఇవి సంఖ్యావాచకాల తర్వాత చేరుతాయి. ఇవి చేరేటప్పుడు అరతో ఉన్న, పావుతో ఉమ్–అనే సముచ్చయార్థకాలు వస్తాయి.

మూడున్నర మూడుంపావు

3·128 : సంబోధన ప్రథమ తప్ప మిగతాఅన్ని ప్రత్యయాలు సంఖ్యావాచకాలతో చేరుతాయి. ఒక టి తో మిగతా వాటిలో ఇటి, ఈటి, చేరుతాయి.

రెండు	రెండిటికి
	రెండీటికి
మూడు	మూడిటికి
	మూడీటికి
నాలుగు	నాలుగిటికి
	నాలుగీటికి

3.129 : నూరు–ద్వితీయా, చతుర్థి సప్తమి విభక్తుల ముందు 'నూటి' గా మారుతుంది.

నూటి	నూటికి
	నూటిని
	నూటిలో
	నూరులో

క్రియారూప నిష్పత్తి :

3.130 : క్రియాధాతువు నిర్మాణం ఈ క్రింది నిచ్చిన వివిధ రూపాలున్నాయి.

హ అ	ఫో	రా
(హ) ఆ హ అ	ఆడు	పాడు
(హ) అ హ అ	అడు	వడు
(హ) హ ఆ హ అ	వ్రాయు	రాయు
(హ) అం హ అ	ఎంచు	దంచు
(హ) అ హ హ అ	అచ్చు	నచ్చు
(హ) అ హ అ హ అ	అలుగు	నలుగు
(హ) ఆ హ అ హ అ	మూలుగు	

3.131 : హ ఆం హ అ లో తప్ప మిగతా ఆన్నిట్లోను అనునాసికం సాధారణ హల్లుగా పరిగణింపబడింది. పెట్టు,పిట్టులో తప్ప మిగతా అన్ని చోట్ల 'హహ' అంటే దీర్ఘమే.

3.132 : మొదటి అక్షరంలో అయిదు అచ్చులు, వాటి దీర్ఘరూపాలు ఉన్నాయి. ఏకాచ్కాలతో తప్పమిగతా ఆన్ని ధాతువుల్లోను చివరి అచ్చు మూడు అక్షరాలు గల ధాతువుల్లో రెండో అచ్చు అ, ఇ, ఉ మాత్రమే ఉంటాయి మొదటి అక్షరంలో ఇ, ఒ లు ఉంటే రెండో అక్షరంలో అ, ఇ లు ఉంచవు.

క్రియల వర్గీకరణం :

3.133 : ధాతువుల్లో కలిగే మార్పుల్ని బట్టి క్రియలు ఆరు వర్గాలుగా విభజించవచ్చు.

3.134 : ఒకటో వర్గం: 1. టు తో అంతమయ్యేవి. 2. ట్టు తో అంతమయ్యేవి

1.	కొట్టు	తిట్టు
2.	నాటు	గీటు

3.135 : రెండో వర్గం: 1. ను తో అంతమయ్యేవి అను, కొను, తిను, విను, ఉన్, కను 2 మిగతావి.

1.	అను	వినె	కొను
2.	తన్ను	దున్ను	నాను

3 136 : మూడో వర్గం : చ్చు తో అంతమయ్యే హ అ ఆ హ హ కాక యు, చు, స, తో అంతమయ్యే అన్ని క్రియలు. యు తో అంత మయ్యేవి హ, అ అ హ అ, మిగతావి చు, స తో అంతమయ్యేవి.

చేయు	కోయు
నడు (చు)	తెలుసు
చూచు	పంచు

3.137 : నాలుగో వర్గం : నాలుగు ఏకాచ్చ్‌లైన క్రియలు.

రా పో తే నే

3.138 : అయిదో వర్గం : చ్చు తో ఆంతమయ్యే క్రియలు.

చచ్చు	ఇచ్చు	మెచ్చు
హెచ్చు	గుచ్చు	

3.139 : ఆరో వర్గం : మిగతావి.

అలుకు	అలుగు
కదులు	పాతు

ప్రాతిపదిక నిర్మాణం :

3.140 : 1. క్రియా ధాతువులు.

2. ధాతువులకు ప్రత్యయాలు చేర్చగా ఏర్పడిన రూపాలు.

3. నామవాచకాలకు ప్రత్యయాలు చేర్చగా ఏర్పడిన రూపాలు.

4. 'ఇంచు' చేర్చగా ఏర్పడిన రూపాలు.

5. కొను, పడు మొదలైన సహాయ క్రియలు చేర్చగా ఏర్పడిన రూపాలు.

6. ధ్వన్యనుకరణ రూపాలతో సహాయక క్రియలు చేర్చగా ఏర్పడిన రూపాలు.

క్రియల నుంచి నిష్పత్తి అయిన రూపాలు :

3.141 : 'గు' తో అంతమైన దా గు మొదలైన రూపాల చివరి గు పోయి చు చేరుతుంది.

దాగు	దాచు
కాగు	కాచు
తూగు	తూచు
వంగు	వంచు
పెనగు	పెనచు
వేగు	వేచు

గు తో అంతమైన ఆగు మొదలైన రూపాలు చివరి గు పోయి పు చేరుతుంది.

ఆగు	ఆపు
ఊగు	ఊపు
కాగు	కాపు
రేగు	రేపు
వేగు	వేపు
సాగు	సాపు
కలగు	కలుపు
జరుగు	జరుపు
నలుగు	నలుపు

3.142 : దిగు మొదలైన వాటిలోని గు పోయి ంపు చేరుతుంది.

దిగు	దింపు
తెగు	తెంపు
చినుగు	చింపు

తగ్గునకు – తప్పు అవుతుంది.

తగ్గు	తప్పు

3.143 : లు తో అంతమయ్యే కొన్ని ధాతువులు చివరి లు పోయి పు చేరుతుంది

కదులు	కదుపు
కుదులు	కుదుపు
మెదులు	మెదుపు

3.144 : నెరుము లోని ము పోయి పు చేరుతుంది.

నెరుము	నెరుపు

3.145 : చూచులోని చివరి చు పర్ణం పోయి పు చేరుతుంది.

చూచు	చూపు

3 146 : మాయులోని యు పోయి పు చేరుతుంది.

మాయు	మాపు

3.147 : మూడక్షరాలు కలిగిన ధాతువుల చివరి చు పోయి పు చేరుతుంది

నులుచు	నులుపు
నిలుచు	నిలుపు
నడుచు	నడుపు
అనుచు	అనుపు
కుదుచు	కుడుపు

3.148 : లేచు లోని చు పోయి పు చేరుతుంది.

లేచు	లేపు

3.149 : ఎంచులోని ంచు పోయి రు చేరుతుంది.ఎ, ఏ గా రుమాతుంది.

ఎంచు	ఏరు

3.150 : గీయు లోని యు పోయి టు చేరుతుంది.

గీయు	గీటు

3.151 : దూయునకు దువ్వు అవుతుంది.

దూయు	దువ్వు

3.152 : కారు–మొదలైన వాటికి చు చేరుతుంది.

కారు	కార్చు
తీరు	తీర్చు
తేరు	తేర్చు
దూరు	దూర్చు
ఇగురు	ఇగుర్చు
కుదురు	కుదుర్చు
కాలు	కాల్చు
కూలు	కూల్చు
తూలు	తూల్చు
రాలు	రాల్చు
తేలు	తేల్చు
చీలు	చీల్చు
అదలు	ఆదల్చు
తెములు	తెముల్చు
పగులు	పగుల్చు
పిగులు	పిగుల్చు
ఆను	ఆన్చు
నాను	నాన్చు
మాడు	మాడ్చు
చిముడు	చిముడ్చు
ఏడు	ఏడ్చు
ఊడు	ఊడ్చు

3.153 : పో నుంచి పంపు

పో	పంపు

3.154 : పన్ను నుంచి పమ్ము

పన్ను	పమ్ము

3.155 : వీడు నుంచి వెళ్లు

వీడు	వెళ్లు

3.156 : చిందు నుంచి చెదరు

3.157 : వెనగు, తొలగుల నుంచి—పేను, తోలులు.
దేవు, ఒరయుల నుంచి వెదకు రాయులు.

వెనగు	పేను
తొలగు	తోలు
దేవు	వెదకు
ఒరయు	రాయు

6.158 : దొల, తెర మొదలైన నామవాచకాలకు ప్రత్యయలు చేర్చగా క్రియా రూపాలేర్పడతాయి. చివర ఆ ఇ లు ఉ అవుతాయి.

దొల	దొలుచు/దొలు
తెర	తెరుచు/తెరు
మల	మలుచు
తల	తలుచు
కొల	కొలుచు/కొలు
మడ	మడుచు/మడు
బిగి	బిగుచు
నులి	నులుచు
బల(-)	బలుచు/బలు
పిడి	పిడుచు/పిడు

3.159 : వెల్ల, మొరల నుంచి వెలుగు, మొరుగులు.

వెల్ల	వెలుగు
మొర	మొరుగు

3.160 : కొన-కు రు చేరి కొనరు.

3.161 : చిగురు–కు చు చేరి చిగుర్చు.

చిగురు	చిగుర్చు

3.162 : 'ము' తో అంతమయ్యే నామవాచకాలకిఞ్చు చేరుతుంది. ము పోతుంది

తాండవము	తాండవించు
తారసము	తారసించు
దట్టము	దట్టించు
ఆనందము	ఆనందించు

3.163 : నటన, ఆలోచన లోని న లోపించి – ఇంచు చేరుతుంది.

నటన	నటించు
ఆలోచన	ఆలోచించు

3.164 : ఇ తో అంతమయ్యే కొన్ని నామవాచకాలకి ఇంచు చేరుతుంది.

సుఖి	సుఖించు
సింగారి	సింగారించు

3.165 : సన్యాసి, విహారములలో రెండో అక్షరంలోని దీర్ఘం పోతుంది.

సన్యాసి	సన్యసించు
విహారము	విహరించు

3 166 : నిట్టూర్పు మొదలైన వాటిలో పు లోపించి చు చేరుతుంది.

నిట్టూర్పు	నిట్టూర్చు

3.167 : మూర్పు, కూర్పు, నేర్పు, చేర్పు, నిట్టూర్పు మొదలైనవి.

3.168 : పలుకరింపు, పలవరింపులకు ఇంచు చేరుతుంది.

పలుకరింపు	పలుకరించు
పలవరింపు	పలవరించు

3.169 : కొలుపు మొదలైన వాటికి ఇంచు చేరుతుంది. రెండో అక్షరంలోని ఉ–ఇగా మారుతుంది

కొలుపు	కొలిపించు
గెలుపు	గెలిపించు
పిలుపు	పిలిపించు
చూపు	చూపించు
తప్పు	తప్పించు

3.170 : రంగు మొదలైన వాటికి రించు చేరుతుంది. చివరి అక్షరంలోని ఉ అ గా మారుతుంది.

రంగు	రంగరించు
పలుకు	పలుకరించు
చిలుకు	చిలుకరించు

3.171 : ప్రేరణార్థకానికి 5 పర్యాయ రుపాలున్నాయి :
ను తో అంతమయ్యే అను, తిను, విను, కొను, కను, లకు ఇపించు చేరుతుంది

ఆను	అనిపించు
తిను	తినిపించు

విను	వినిపించు
కొను	కొనిపించు
కను	కనిపించు

3.172 : చు తో అంతమయ్యే ధాతువుల చివరి చు పోయి వించు చేరుతుంది.

వార్చు	వార్పించు
మాన్చు	మాన్పించు
కార్చు	కార్పించు

3.173 : ఏకాచ్కాలైన రా, తే, పో లకు దీర్ఘం పోయి ప్పించు చేరుతుంది

రా	రప్పించు
తే	తెప్పించు
పో	పంపించు

3.174 : అడ్డుకు గించు చేరి అడ్డగించు.

3.175 : మిగతా అన్నిటికి 'ఇంచు' చేరుతుంది.

అలుకు	అలికించు
నలుగు	నలిగించు
తిట్టు	తిట్టించు
కొట్టు	కొట్టించు
పాడు	పాడించు

3.176 : సహాయక క్రియలు చేరగా ఏర్పడిన రుపాలు.

పాడుకొను

అనబడు

ఎండబెట్టు

ఆరగట్టు

ధ్వన్యనుకరణ రూపాలకు ఆడు అను చేర్చగా క్రియారూపాలేర్పడతాయి :

గజగజలాడు
గడగడలాడు
బడబడమను
గణగణమను

కొన్ని నామచాచకాలకు ఆడు – చేర్చగా క్రియా రూపాలేర్పడతాయి :

మాటలాడు
ఆటలాడు
పోట్లాడు
కొట్లాడు

3.177 : సమాపక అసమాపకాలని క్రియారూపాలు రెండు రకాలు. పూర్తి అర్థాన్నిచ్చేది సమాపక క్రియ. తనంత తాను పూర్తి అర్థాన్నివ్వ లేనిది సమాపక క్రియ.

సమాప క్రియలు నాలుగు వర్గాలు :

1. ప్రకృతి + ప్రత్యయం గలిగిన రూపాలు.
2. ప్రకృతి + కాలబోధక ప్రత్యయం + సర్వనామ ప్రత్యయం
3. ప్రకృతి + వ్యతిరేకార్థ ప్రత్యయం + ప్రత్యయం.
4. ప్రకృతి + కాలబోధక ప్రత్యయం + ప్రత్యయం.

1. మొదటి వర్గం :

ప్రార్థనాద్యర్థకం : చూడు
చూడండి

చూడవే

చూడరా

చూడండి. చూడవే, చూడరా లోని చివరి ప్రత్యయాలు – **ఉభయ** ప్రత్యయాలు – ఇవి నామచాచకాలతో కూడ చేరుతాయి.

2. రెండో పర్గం : వర్తమాన భవిష్యద్ రూపం.

		ఏక	బహు
ఉత్తమ పురుష	(ఉ. పు)	చూస్తాను	చూస్తాం
మధ్యమ పురుష	(మ. పు)	చూస్తావు	చూస్తారు
ప్రథమ పురుష	(ప్ర.పు) పుం॥	చూస్తాడు	పుం॥స్త్రీ॥ చూస్తారు
	పుం॥న॥	చూస్తుంది	నం॥ చూస్తాయి.

భూతకాలం :

ఉ.పు		చూడను		చూడం
మ.పు		చూడవు		చూడరు
ప్ర.పు	పుం॥	చూడడు	పు.స్త్రీ॥	చూడరు
	స్త్రీ॥న॥	చూడరు	న॥	చూడవు

వ్యతిరేక అభూత కాలం :

ఉ.పు		చూడను		చూడం
మ.పు		చూడవు		చూడరు
ప్ర.పు	పుం॥	చూడడు	పుం.స్త్రీ॥	చూడరు
	స్త్రీ॥న॥	చూడదు	న॥	చూడవు

3. మూడో వర్గం :

వ్యతిరేక ప్రార్థనాద్యర్థకం/నిషేదార్థకం : చూడకు

4. నాలుగో వర్గం :

హార్టేటివ్ — చూద్దాం

నిశ్చయార్థకం — చూడాలి

అసమాపక క్రియలు మూడు వర్గాలు :

1. ప్రకృతి + ప్రత్యయం
2. ప్రకృతి + కాలప్రత్యం + ప్రత్యయం
3. ప్రకృతి + వ్యతిరేకార్థక ప్రత్యయం + ప్రత్యయం

మొదటి వర్గం :

అన్నంత రూపం — చూడ

క్త్వార్థకం — చూచి

అభూత క్రియాజన్య విశేషణం — చూచే

రెండో వర్గం :

శత్రర్థకం — చూస్తూ

అవ్యర్థకం — చూసినా

భూతకాలిక క్రియాజన్య విశేషణం — చూసిన

చేదర్థకం — చూపితే

మూడో పర్గం :

వ్యతిరేక క్వార్థకం	—	చూడక

3.178 : ప్రార్థనాద్యర్థంలో యు రో అంతమయిన క్రియల చివరి ఉ–ఇ గా మారుతుంది. య ద్విత్వంగా మారుతుంది. మి`లా అన్ని క్రియలు–ఉ అంతంగానే ఉంటాయి.

దిగు	ఎక్కు–	దున్ను
చేయు	—	చెయ్యి

3.179 : కాలాన్ని సూచించే రూపాలు కాల ప్రత్యయంలో పాటు సర్వనామ ప్రత్యయాన్ని కూడ తీసుకుంటాయి. మూడు విధాలైన పురుష బోధకత, రెండు విధాలైన వచనం, ప్రథమ పురుషలో ద్వివిధమైన లింగ వివక్షతను వ్యక్తం చేస్తాయి.

ప్రథమ పురుష :

1. మగ (పుంల్లింగం) — మనుష్య వాచి
2. మగ కాని స్త్రీ – సంపుసక లింగం — మనుష్య వాచి కానిది.

	ఏక	బహు
ఉ.పు	ను	ము
మ.పు	వు	రు
ప్ర.పు	M డు	M F. రు
	F.N ది దు	N యి వ

స్త్రీ నపుంసక లింగంలో ఏకవచనానికి – రెండు పార్శ్వాయ రూపాలు చి అనేది అఘాతకాలంలోను – దు అనేది వ్యతిరేకార్థంలోను వస్తాయి.

నపుంసక – బహువచనంలో కూడ రెండు రూపాలు వి అఘాత కాలంలోను – పు వ్యతిరేకంలోను వస్తాయి.

ఉ.పు – ఏక.	చదువుతాను	పాడుతాను
	వింటాను	
,, ,, బహు	నడుస్తాము	అడుగుతాము
	కొంటాము	
మ.పు – ఏక	చేస్తావు	పడతావు
	పడతావు	ఆనుతావు
,, బహు	తిర్గిప్పుతాను	తింటారు
ప్ర.పు. ఏక పుం:	వస్తాడు	దిగుతాడు
" , న.స్త్రీ :	చేస్తుంది	పాడుతుంది
బహు.పుం.స్త్రీ :	పాడుతారు	ఆడుతారు
,, ,, న.	తిన్నాయి	చూశాయి.

3.180 : అఘాతకాలం : అఘాతకాలం ప్రత్యయానికి కాలము పర్యాయ రూపాలు. రు, టు ప్రథమ స్త్రీ – నపుంసక ప్రత్యయంతోను/ తా – టా మిగతా ప్రత్యయాలలోను వ్యాప్తిలో ఉన్నాయి. ఇందులో మూర్ధన్యాక్షరంతో ప్రారంభమయ్యే ప్రత్యయాలు – కు లో అంత మయ్యే ఆరు క్రియలతో వస్తాయి.

వింటాను	చెప్తాడు
వింటుంది	చేస్తుంది
ఉంటాను	

3.181 : భూపకాలాన్ని సూచిస్తూ : మూడు పర్యాయ రూపాలు ఇవి – అనేది ప్రథమ – నపుంసక – స్త్రీ లింగ ప్రత్యయంతోను, ఏ – ఆ అనేవి మిగతా పర్వనామ ప్రత్యయాలతోను వస్తాయి. ఆ అనేది – ను తో అంతమయ్యే క్రియలతో – వడు, చెడు ఇడు మొదలైన క్రియలతో వస్తాయి. మిగతా కొన్నిట్లో ఆ – ఏ స్వేచ్ఛగా వాడబడతాయి.

ఊగింది	చూపింది
ఉన్నాను	కొన్నాను
ఊగాను	చూపాను
ఊగేను	చూసేను

3.182 : వ్యతిరేక అభూత కాలం : ఆ అనేది వ్యతిరేక అభూతకాల ప్రత్యయం. లు, ల నల ముందు, ఏకాచ్చ్కాల ముందు ఆ లోపిస్తుంది.

కాదు	లేదు
చూడను	వినను
చెప్పను	

3.183 : మూడో వర్గం :

వ్యతిరేక ప్రార్ధనాద్యర్థకం ధాతువుకు – వ్యతిరేక ప్రత్యయమైన అక్ + ప్రార్ధనాద్యర్థక ప్రత్యయం చేర్చగా ఏర్పడతాయి.

చూడకు	వినకు	చెప్పకు

3.184 : హార్టేటివ్‌కి రెండు పర్యాయ రూపాలున్నాయి. చు, యు తో అంత మయ్యే ధాతువులతో ద్దాం – మిగతావోట్ల దాం వ్యాప్తిలో ఉన్నాయి.

పిలుద్దాం	పిలివిద్దాం
కొలుద్దాం	కోద్దాం
తెద్దాం	చూద్దాం

వద్దాం పోదాం
దిగుదాం.

3.185 : ఆలి – అనేది నిశ్చయార్థక ప్రత్యయం :

వీలవాలి చేయాలి
కొట్టాలి వినాలి

అసమాపక క్రియలు :

3.186 : అన్నంత రూపం అ, అన్ – అని రెండు పర్యాయ రూపాలు – అచ్చుల ముందు ఆన్, హల్లుల ముందు – అ – వ్యాప్తిలో ఉన్నాయి.

కొన కొట్ట చేయ వీలవ
చేయనియ్యి, పాడనియ్యి

3.187 : ఇ అనేది క్త్వార్థక ప్రత్యయం. కొన్నిచోట్ల కొను లోని చివరి అక్షరం లోపిస్తుంది. అయి లోని చివరి అచ్చు లోపిస్తుంది.

పుట్టి అని.
చేసి అలిగి

చేయి పుచ్చుకుపోయాడు
పెద్ద వాడైపోయాడు

3.188 : ఏ ఆనేది అభూతకాల క్రియాజన్య విశేషణ ప్రత్యయం :

కొట్టే కొనే
చేసే కదిలే

3.189 : ఉ అనేది శత్రర్థక ప్రత్యయం. అభూతకాల ప్రత్యయానికి ఉ చేర్చగా శత్రర్థక రూపాలేర్పడతాయి.

కొడుతూ	వింటూ
చేస్తూ	పోతూ

3.190 : ఇనా – అనేది అప్యర్థక ప్రత్యయం.

పాడినా	పిలిచినా	తిన్నా
అలిగినా		మానినా

3.191 : 'అ' – అనేది క్రియాజన్య విశేషణ ప్రత్యయం. భూతకాల ప్రత్యయం ఇన్ కు విశేషణ ప్రత్యయం అ – చేరి భూతకాల క్రియాజన్య విశేషణ రూపం ఏర్పడుతుంది. ఈ ప్రత్యయం ముందు ఉండు – అనేది ఉన్న్గా మారుతుంది. వినిన మొదలైన వాటిలో రెండో అక్షరంలోని అచ్చు లోపిస్తుంది.

పెట్టిన	వినిన
పాడిన	విన్న
ఉన్న	

3.192 : సంపూర్ణ విధి ప్రత్యయం :

పాడేక	పిలిచేక
అలిగెక	చదివేక

3.193 : వ్యతిరేక అన్నంతం అన్నంత ప్రత్యయం ముందు వ్యతిరేక ప్రత్యయమైన అక్ చేరుతుంది.

కొట్టక	కొనక
చేయక	పిలవక

3.194 : వ్యతిరేక క్రియాజన్య విశేషణం. వ్యతిరేక ప్రత్యయమైన 'అన్' అనే దానికి ఇ అనే క్రియాజన్య ఏకవచన ప్రత్యయం చేర్చగా ఏర్పడుతుంది :

కొనని	దిగని
పిలవని	ఆడని

3.195 : వ్యతిరేక క్వార్థకం : ప్రాపదికకు – అన్ అనే వ్యతిరేక ప్రత్యయం చేర్చగా ఏర్పడుతుంది :

కొనక	వినక
చేయక	చెప్పక

3.196 : చేదర్థకం : ఇ అనేది చేదర్థక ప్రత్యయం. న, న లతో అంతమయ్యే ప్రాపదికల ముందు ఇ లోపిస్తుంది.

దిగితే	పాడితే
కొడితే	పిలిస్తే
పాడుకుంటే	పిలిపిస్తే
చేస్తే	వింటే
ఉంటే	పోతే

3.197 : **ధాతువుల్లోని మార్పులు :** ధాతువులకు క్రియాప్రత్యయాలు చేరేటప్పుడు ధాతువుల్లో కొన్ని మార్పులు జరుగుతాయి.

3.198 : ట్టు తో అంతమయ్యే రూపాలు – అభూతకాల ప్రత్యయమైన తా ముందు, హార్ట్‌టివ్ దా ముందు డ గను, తూ ముందు డు గను – మిగతా చోట్ల ట్టు – తో అంతమై ఉంటాయి.

కొట్టు	–	కొడతాను
		కొడదాం
		కొడుతూ
		కొట్టేను

3.199 : ను తో అంతమయ్యే – 6 క్రియల చివరి అచ్చు, హల్లుల ముండ లోపిస్తుంది. భూతకాలంలో ఓవరి న ద్విర్వాన్ని పొందుతుంది.

తింటాను
వింటాను
కొందాం
కొంటూ
తిన్నాను
విన్నాను
వినిన విన్న

3.200 . తన్ను – ఉండు లలోని చివరి ను, డు లు హల్లుల ముందు లోపిస్తాయి.

తంతాడు
ఉంటాడు

3.201 : చు తో అంతమయ్యే ధాతువులు

(i) తా, తూ ల ముందు చ న గా మారుతుంది.

పిలుస్తాను	కొలుస్తాను
పిలిపిస్తాను	చూస్తాను

(ii) వ్యతిరేకార్థక ఆ, నిశ్చయార్థక ఆలి ముందు–చ-వ గా మారుతుంది.

పిలవకు	కొలవకు
పిలవాలి	కొలవాలి

(iii) హార్ట్‌టివ్ ద్దాం ముందు వాటి చివరి ఆక్షరం పోతుంది.

పిలుద్దాం	కొలుద్దాం

3.202 : యు తో అంతమయ్యే క్రియలు.

(i) వాటి చివరి య, తా, తూ ఇ, ఎ ం ముందు స గా మారుతుంది:

కోస్తాను	కోస్తూ
కోసి	వేసే

(ii) ద్దాం – ముందు చివరి అక్షరం పోతుంది.

చేద్దాం	వార్ద్దాం	కోద్దాం

(i˝) ప్రథమ త్రీ – సపుంసక ముందు తప్ప భూతకాలిక ఆ – ముందు య – శగా మారుతుంది :

చేశాను	వార్శాను
కూసింది	

3.203 : రా అనే క్రియకు – వస్, వ, ఎచ్చు, రా అనే నాలుగు పర్యాయ రూపాలు వస్, – నాచత లేని ప్రత్యయాలతోను వ– అనేది – ద్దాం తోను, వచ్చు అనేది – ఇ, ఏల తో రా మిగతా చోట్ల వ్యాప్తిలో ఉన్నాయి.

వస్తాను	వస్తూ	వద్దాం
వచ్చి	వచ్చే	రాని

3.204 : పో, పోవ్, పోయ్ – అని పో కి మూడు పర్యాయ రూపాలు. అవి – పోవ్, లచ్చులతోను పోయ్, భూతకాల ప్రత్యయంలోనూ – పో మిగతా చోట్ల వ్యాప్తిలో ఉన్నాయి.

పోవాలి	పోయాను	పోయే
పోయినా	పోను	
పోతాను	పోతే	

3.205 : హల్లులతో ప్రారంభమయ్యే ప్రత్యయాలతో వెళ్లలోన – చివరి అ మాత్రం లోపిస్తుంది :

వెళ్తాను	వెళ్తే	వెళ్దాం

3.206 : చూచు – నకు చూడు అని ప్రారంభమయ్యే, చూస్ నా చదలేని ప్రత్యయాలతో, ద్దాం–తో చూ, చూచ్ మిగతా చోట్ల వ్యాప్తిలో ఉన్నాయి.

చూడు	చూడకు	చూస్తాను
చూడను	చూద్దాం	
చూచే	చూచినా	

3.207 : అనునకు కా, అవు, అయ్ అని మూడు పర్యాయ రూపాలు. కా వ్యతిరేకార్థక ప్రత్యయంతోను, అవు – హల్లులతో మొదలయ్యే ప్రత్యయాలతోను, అయ్ మిగతాచోట్ల వ్యాప్తిలో ఉన్నాయి.

కాను	కాకు	అవుతాను
అవుదాం	అయినా	అయే

3.208 : లేచు, పీచు, ఇచ్చు అను పరుగా లేప్, పీవ్, ఇవ్ వ్యతిరేకార్థక ప్రత్యయాలతో, లేస్, పీస్ ఇస్ నాడల రెని హల్లులతో మొదలయ్యే ప్రత్యయాలతో, లే, పీ, ఇ – ద్దాం – అనే ప్రత్యయంతో లేచ్, పీచ్ ఇచ్ మిగతాచోట్ల వ్యాప్తిలో ఉన్నాయి

లేవను	ఇవ్వను
లేస్తాను	ఇస్తాను
లేద్దాం	ఇద్దాం
లేచినా	పీచినా
ఇచ్చినా	

3.209 : ప్రార్థనార్థకంలో మూడక్షరాలు కలిగిన చు తో అంతమయ్యే రూపాల చివరి చు లోపిస్తుంది :

నిలుచు	నిలు
పిలుచు	పిలు
నడుచు	నడు
గెలుచు	గెలు

3.210 : యు తో అంతమయ్యే ధాతువుల చివరి యు వికల్పంగా దీర్ఘాన్ని పొందుతుంది. రాయు, కూయు, లో మాత్రం అటువంటి దీర్ఘంరాదు:

చేయు	చెయ్యు / చెయ్యి
కోయు	కొయ్యు / కొయ్యి
తీయు	తియ్యు / తియ్యి

3.211 : ఉంచుటకు వ్యతిరేకార్థకంలో ఏ' అనే రూపం వస్తుంది:

లేను	ఉండను	ఉన్నాను

4. వాక్య ప్రకరణం

1. వాక్య నిర్మాణం :

తెలుగులో ముఖ్యంగా రెండు రకాలైన ఆధార వాక్యాలున్నాయి.

1. క్రియలేని వాక్యాలు: 2. క్రియతో కూడిన వాక్యాలు. ఈ రెండో తరగతికి చెందిన వాక్యాల్లో ఒక నామబంధం, ఒక క్రియాబంధం ఉంటాయి. ఇవి సాధారణమైన ప్రాతిపదికలు ధాతువులు కూడ కావచ్చును.

క్రియలేని వాక్యాలు :

అది చెట్టు ఆయన నాన్నగారు
అవి పుస్తకాలు.

క్రియతో కూడిన వాక్యాలు :

రజని వెళ్తున్నాడు ఆమె చదువుతుంది
బండి కదులుతుంది.

ఇవికాక కొన్ని పదాల్నే వాక్యాలుగా వ్యవహరిస్తాం. సాధారణంగా ఇటువంటి వాక్యాల ముందు మరికొంత వాక్యం ఉండి ఉంటుంది. కాని ఈ రెండింటి మధ్య నిర్మాణంలో ఏక్కువ సంబంధం ఉండదు.

అవును కాదు తర్వాత

4.2 : విశేషణాత్మక పద బంధాల్లో చాల వాటిలోని పదాల్ని తారుమారు చెయ్యవచ్చు. ఇలా చేసినపుడు విశేషణం చివర సర్వనామ ప్రత్యయం చేరుతుంది.

మంచి పుస్తకం	పుస్తకం మంచిది
చెడ్డ కథ	కథ చెడ్డది

4.3 : క్రియరహిత వాక్యాల్లో ఉత్తమ, మధ్యమ పురుషల్లో వాక్యం చివర కొన్ని ప్రత్యయాలు చేరుతాయి.

ని—ను — ఉత్తమ పురుష ఏకవచనం
ము — ఉత్తమ పురుష బహువచనం
వు— మధ్యమ పురుష ఏకవచనం
వి— మధ్యమ పురుష ఏకవచనం, బహువచనం
ది—ప్రథమ పురుష ఏకవచనం — స్త్రీ—నపుంసక లింగం.

నేను భాస్కర్‌రావుని	నేను లలితను
మేము పిల్లలం	నీవు జంతువ్వి
పుస్తకాలు వారివి	నీవు రమవు
పుస్తకము చిన్నది	అది సీతది

4.4 : సామబంధం :

సామబంధాలు ముఖ్యంగా రెండు రకాలు : 1. అంతరకేంద్ర పద బంధాలు 2. బహిఃకేంద్ర పదబంధాలు. పరసంబంధాలతో కూడినవి మాత్రమే బహిఃకేంద్ర పదబంధాలు. మిగతా అన్ని అంతరకేంద్ర పదబంధాలు.

అంతర కేంద్ర పదబంధంలోని పదాలు వ్యాకరణాత్మకంగా ఏదో ఒక పదం, పదబంధం తాలూకా లక్షణాల్ని కలిగి ఉంటుంది. బాహ్య కేంద్ర పదబంధాల్లోని పదాలు ఆ పదబంధంతో వ్యాకరణాత్మకంగా ఒకే తరగతికి చెందినవి కావు.

మంచి పుస్తకం	పెద్ద కథ
సీత కన్న	బల్లమీద

అంతరకేంద్రి పదబంధాలు రెండు తరగతులు :

1. సమన్వయ పదబంధాలు.
2. విశేషణాత్మక పదబంధాలు.

సమన్వయ పదబంధాలు మూడు రకాలు :

1. సంకలనాత్మక పదబంధాలు.
2. ప్రతిస్థాపన పదబంధాలు.
3. పర్యాయ పదబంధాలు.

4.5 : సంకలనాత్మక పదబంధంలో సాధారణంగా ఒకే తరగతికి చెందిన రెండు పదాలు కలిసి ఉంటాయి. కొన్ని పదబంధాల్లో సంకలనాత్మక ప్రత్యయం ఉంటుంది. కొన్నిట్లో ఉండదు.

సంకలనాత్మక ప్రత్యయం కలిగిన పదాబంధాలు రెండు రకాలు :

1. వరుసగా ఉండే పదాల కలయిక — బహువచన ప్రత్యయం లేనిది.
2. వరుసగా ఉండే పదాల కలయిక-బహువచన ప్రత్యయంతో కూడినది.

ఉదా 1 సంకలనాత్మక ప్రత్యయం లేకుండా :

1. అమ్మ, నాన్న, చెల్లి, మద్రాసు వెళ్తున్నారు.
   కాగితాలు, కలాలు, పుస్తకలు కొనాలి.
2. సీతారాముల కల్యాణం.

2. సంకలనాత్మక ప్రత్యయంతో కూడినవి :

ఇటువంటి పదబంధంలో సాధారణంగా అందులోని పదాలు సంకలనాత్మక ప్రత్యయంతో కూడి ఉంటాయి. ఈ క్రింది ప్రత్యయాల్ని గుర్తించండి.

అ. సముచ్చయార్థకం : ఆ. దీర్ఘం. ఇ. న్ను, ఈ, ఉం

దీర్ఘం సాధారణంగా పదబంధంలోని అన్ని పదాల చివరను వస్తుంది. కొన్నిట్లో చివరి చువంతప్ప మిగతా అన్నిటికి చేరుతుంది.

ఆవూ దూడా
ఆవూ దూడ
అదీ ఇదీ తీసుకుంటాను.

కొన్నిచోట్ల అవధారణ కోసం పదబంధంలోని రెండు పదాలకు చేరుతుంది.
అదీ తీసుకుంటాను ఇదీ తీసుకుంటాను.
న్ను ఉం అనేవి సంఖ్యావాచక రూపాల్లో వాడుతారు.

రెండున్నర
అయిదుంపావు
పదిన్నర

4.6 : వ్యవస్థాపన పదబంధాలు :

ఈ పదబంధాల్లో రెండు నామవాచకాలు గాని పదబంధాలు గాని ఒకే దానితో ఒకటి సమమైన ప్రపత్తిలో ఉంది – రెండు పదబంధాలు సమానమైన అర్థాన్ని కలిగిఉంటాయి.

మహాత్ముడు గాంధి
ప్రధాని ఇందిరాగాంధి
చెల్లి శారద

4.7 : పర్యాయపదబంధాలు : ఈ పదబంధాల్లో ఏయొక్క రూపాన్నైనా"– కాని, లేక, ఐనా అనుమాన ప్రత్యయం తరువాత ఓ' కాని ఉపయోగిస్తాం.

అది కాని ఇది కాని
ఆయన గాని ఈయన గాని
అదో లేక ఇదో
అమ్మైన నాన్నగారైనా
కాగితమైన పుస్తకమైన
మూడో నాలుగో

4.8 : విశేషణాత్మక పదబంధాలు :

ఒక సామాన్యమైన విశేషణాత్మక పదబంధంలో రెండు రూపాలుంటాయి. ఇందులో మొదటిది విశేషణంగా వ్యవహరిస్తుంది. రెండోది నామవాచకం. ఒకే పదబంధంలో ఎక్కువ పదాలున్నప్పుడు, పూర్వ భాగంలో ఉండే చివరి రూపం మాత్రమే విశేషణ లక్షణాన్ని కలిగి ఉంటుంది.

8. విశేషణం + ఉద్దేశ్యం :

రంగు

ఎర్ర గులాబి తెల్ల కాగితం నల్ల కత్తి

రంగు టుచ్, స్పర్శ సూచించే పదాల చివర న్, ట్ లు చేర్చడం సాధారణంగా చేయబడుతాయి. వ్యావహారిక తెలుగులో ఈ, ఏ న్న ట్ ఎక్కువ ప్రచురంగా వాడుతాం.

ఎర్రటి గులాబి తెల్లటి కాగితం
నల్లని కత్తి

పరిమాణం :

చిన్న కలం	పెద్ద పుస్తకం

రకం :

కొత్త మాట	పాత పాట
మంచి ఆట	

రుచి :

తియ్యని పండు	పుల్లని పండు

స్పర్శ :

వెచ్చని నిట్టూర్పు	మెత్తని పరుపు
చల్లని పానీయము	

ఈ పదబంధాల్లో పదాలు స్థానాలు మారితే విశేషణానికి ఏకవచనంలో 'ని', బహువచనంలో 'వి' చేరుతాయి. అటువంటప్పుడు ఇవి పరిపూర్ణమైన వాక్యాలుగా ఉపయోగింపబడతాయి.

గులాబి ఎర్రటిది	కాగితాలు తెల్లవి
కలం చిన్నది	పుస్తకం పెద్దది
పాట పాతది	పుస్తకం మంచిది.

పరిమాణం + ఉద్దేశ్యం : ఇవి ఉద్దేశ్యం యొక్క పరిమాణాన్ని తెలియ జేస్తాయి. మూకెడు, దోసెడు, విడికెడు, పీసెడు, గ్లాసు మొదలైనవి ఈ తరగతి లోనివి.

లీటరు నెయ్యి
విడికెడు బియ్యం
గ్లాసు పాలు

సంఖ్యావాచకం + ఉద్దేశం :

సంఖ్యావాచకాలు ఉద్దేశ్యానికి ముందు వస్తాయి. ప్రాథమిక సంఖ్యా వాచకాల్లో ఒక్క ఒక (టి) కి తప్ప మిగతా అన్నిచోట్ల ఉద్దేశ్యం బహువచనంలో ఉంటాయి. బహువచన ప్రత్యయంలేని 'వందాకు' మొదలైనవి చాలా అరుదు.

ఒక పుస్తకము	మూడు కలాలు
పది కాగితాలు	వేయి రూపాయలు

సార్వనామిక సంఖ్యావిశేషణంలో మాత్రం ఎప్పుడూ ఉద్దేశ్యం ఏకవచనం లోనే ఉంటుంది.

ఒకటో తరగతి	మూడో మనిషి

మనుష్య వాచకాలకు సంబంధించినవి :

ఇద్దరు మనుష్యులు	ముగ్గురు మనుష్యులు

నిర్దిష్టార్థకం + ఉద్దేశ్యం :

తిరుపతి కొండ	ద్రాక్షపళ్ళు
కృష్ణానది	తాటాకు

నిర్దేశార్థక విశేషణం + ఉద్దేశ్యం :

ఆ రోజు	ఈ మనిషి

సంబంధ బోధక క్రియా విశేషణరూపం ఉద్దేశ్యం :

వర్తమానార్థకం :

చేస్తున్న మనిషి
చదువుతున్న అబ్బాయి
పోతున్న అమ్మాయి
చూస్తున్న లత

తద్ధర్మ విశేషణం + ఉద్దేశ్యం :

చేసే పని	చూసే సినిమా
చదివే పుస్తకం	పోయే బండి

భూతార్థక క్రియావిశేషణం :

చూసిన సినిమా	చదివిన పుస్తకం
రాసిన కథ	పాడిన పాట

షష్ఠీవిభక్తి + ఉద్దేశ్యం :

షష్ఠీ విభక్తిని సూచించే పదం విశేషణంగా వ్యవహరిస్తుంది.

నా మాట	ఆమె పాట
సీత వ్రాత	లక్ష్మణ చరిత్ర

స్థల వాచక విశేషణం + ఉద్దేశ్యం :

ఇక్కడి పని	బయట మనిషి
దగ్గరి యిల్లు	తర్వాతి యిల్లు

కాల వాచకాలు + ఉద్దేశ్యం :

ఇప్పటి పని	తర్వాతి మాట
రేపటి కథ	నిన్నటి పాట

బహుళవ్యాప్తి విశేషణం + ఉద్దేశ్యం :

ప్రతిరోజు	తొందర పని

పరిమాణ + ఉద్దేశ్యం :

అన్ని, కొన్ని. ఇన్ని – మొదలైనవి పరిమాణాన్ని సూచించేవి. వీటిలో ఎప్పుడూ ఉద్దేశ్యం బహుపచనంలో ఉంటుంది.

కొన్ని పుస్తకాలు
అన్ని పుస్తకాలు
ఇన్ని పాలు

రాశినామం + ఉద్దేశ్యం ,

కొంత తేనె	కొంత కథ
నగం పాఠం	పూర్తి పాఠం

అవ్యయం + ఉద్దేశ్యం :

కాస్త నేపు	తర్వాతి మాట

పునరుక్తి పదబంధాలు :

కొన్ని సర్వనామాల పునరుక్తివల్ల ఇవి ఎర్పడతాయి. కొన్ని నామ వాచకాలు కూడ పునరుక్తి కావచ్చు.

1. అప్పుడప్పుడు	కొన్నికొన్ని
2. ఇల్లూలేదు గిల్లూలేదు	కాఫీ గీఫీ

4.9 : బహి : కేంద్రపదబంధాలు :

కుర్చీమీద	పెట్టె క్రింద
సీత కన్న	ఇంటి లోపల

పరాస బంధాల తర్వాత కొన్ని పదాలు చేర్చినప్పుడు ఇవి అంతర కేంద్ర పదబంధాల్లాగానే వ్యవహరిస్తాయి.

కుర్చీ మీది పుస్తకం పెద్ది క్రింది బల్ల
సీత కన్న పెద్దవాడు.

4.10 : పదబంధం ఎంత పొడవైన ఉండవచ్చును. మీద చెప్పిన పద బంధాలకు పూర్వభాగంలో మరికొన్ని రూపాలు చేరవచ్చు.

1. నిర్దేశార్థక సర్వనామాలు.
2. క్రియాజన్య విశేషణాలు.
3. వర్ణనాత్మక విశేషణాలు.
4. సర్వనామాలు.

ఆ మంచి పుస్తకం తెస్తున్న మంచి పుస్తకం
నా మంచి పుస్తకం నా పెద్ద పుస్తకం
అక్కడి మంచి పుస్తకం

ఇటువంటి వ్యాకోచత చాల అనుబంధాలలో సాధ్యమౌతుంది. కాని ఆరేడు విశేషణాల కంటె ఎక్కువగా చేరే పదాలు అరుదు. పెద్ద పదబంధంలో పూర్వ భాగంలో ఉన్న చివరి విశేషణ రూపం మాత్రమే విశేషణంగా వర్తిస్తుంది. మిగతా పదాబంధమంతా ఉద్దేశ్యమె.

కప్ప పిల్ల
పెద్ద/కప్పపిల్ల
మింగుతున్న/పెద్దకప్ప పిల్ల
పిల్లను మింగుతున్న పెద్ద కప్ప పిల్ల
చేప పిల్లను మింగుతున్న పెద్ద కప్ప పిల్ల
చిన్న/చేప పిల్లను మింగుతున్న పెద్ద కప్ప పిల్ల

4.11 : విశేషణాల్లో ఒక దాని తర్వాత ఒకటి వచ్చే--ప్పుడు కొన్ని నిబంధన లున్నాయి.

1. పరిమాణం + రంగు + ఉద్దేశ్యం.
చిన్న ఎర్ర బంతి.

2. రకం + రంగు + ఉద్దేశ్యం.
మంచి నల్ల ద్రాక్ష. పెద్ద పచ్చ కాగితం.

3. పరిమాణం + రకం + ఉద్దేశ్యం
చిన్న మంచి పుస్తకం. పెద్ద చెడ్డ గుర్రము.

4. రుచి + రంగు + ఉద్దేశ్యం.
తియ్యటి ఎర్ర జామి పండు. పుల్లటి నల్ల ద్రాక్ష

5. రుచి + రంగు + ఉద్దేశ్యం.
పుల్లటి మంచి నల్ల ద్రాక్ష.

6. స్పర్శ + రకం + ఉద్దేశ్యం.
చల్లని కొత్తనీరు.

4.12 : క్రియా పదబంధాలు :

క్రియలు ప్రత్యక్ష కర్మ, పరోక్ష కర్మ ఆశ్రయాన్ని బట్ట నాలుగు విధాలు :

1. కర్మను తీసుకోలేనివి : వాటంతట అవి కొన్ని క్రియలు ప్రత్యక్ష కర్మనుగాని, పరోక్ష కర్మనుగాని కలిగియుండవు.

వెనగు	పొడుగు	మరుగు	కేరు

2. ప్రత్యక్ష కర్మను మాత్రమే కలిగేవి.

ఎరుగు	అనుపు	తలుచు	కరుచు

3. పరోక్ష కర్మను కలిగేవి మాత్రమే.

ఎగురు ఎండు ఉండు ఉడుము.

4. ప్రత్యక్ష – పరోక్ష కర్మలను కలిగేవి.

ఇచ్చు అడ్డు అడుగు అలుకు

4.13 : కొన్ని ధాతుపులు సహాయ క్రియలుగా వ్యవహరిస్తాయి. ఇవి రెండు రకాలు.

1. అన్నంత రూపాలతో వచ్చే సహాయక క్రియలు : 2. క్త్వార్థక. శత్రర్థకాలతో వచ్చే సహాయక క్రియలు.

ఆరనిచ్చు	ఎండబెట్టు	అమ్మజూపు
ఆరబోయు	ఎగ్రాకు	ఎగదోయు
చేసిపెట్టు	చూస్తూఉన్నాడు	

క్రియా పదబంధంలో ప్రత్యక్ష పరోక్ష కర్మల స్థితి సహాయక క్రియల మీద ఆధారపడి ఉంటుంది. దీనినుండి సహాయక్రియలు నాలుగు వర్గాలు: ఒకటో వర్గం సహాయక క్రియలు : క్రియా పదబంధంలో సహాయక క్రియ చేర్చడం వల్ల మొత్తం పదబంధంలో కర్మను తీసుకొనే స్థితి మారుతుంది.

కొట్టు	కట్టు	పెట్టు
చల్లు	ప్రాకు	తోయు
అంపు	వేయు	కలచు, పడు

రెండో వర్గం : ధాతువు మీద [illegible] పదబంధం లేనివి.

వచ్చు



మూడో వర్గం : వ్యతిరేకార్థంలో మాత్రమే ధాతువులకు చేరేవి :

కూడు	వలయు	చే కా
ఉండు	అగు	

నాలుగో వర్గం : వ్యతిరేకార్థక అన్నంత రూపంలో మాత్రమే చేరేవి.

తప్పు

సహాయక క్రియలు ధాతువులకు గాని, క్రియా వుబంధాలకు గాని చేర్చవచ్చు.

చేయబోయాడు	వెయ్యబోయాడు
చేయించబోయాడు	రాయించుకోబోయాడు.

4.14 : ఒకటో వర్గం సహాయక క్రియల నుంచి ఈ క్రింది రూపాలేర్పడతాయి.

ప్రేరణార్థకం : కొట్టు

పడగొట్టాడు	ఓడగొట్టాడు
చెదరగొట్టాడు	చెడగొట్టాడు

అనుజ్ఞార్థకం : ఇచ్చు

వెళ్లనియ్యి	చూడనియ్యి
పాడనియ్యి	చెదరనియ్యి

శత్రర్థకం : కల

చెయ్యగలడు	పాడగలడు
చెప్పగలడు	ఏనగలడు

చెయ్యలేడు　　పాడలేడు
చెప్పలేడు　　వినలేడు

చూపు

అమ్మజూపు

పోయు

ఆరబోయు

పెట్టు

ఆరబెట్టు　　ఎండబెట్టు
పొక్కబెట్టు　　చిమడబెట్టు

కట్టు

ఆరగట్టు　　ఎండగట్టు

ఛల్లి

ఎగజల్లు

కోయు

తెగకోయు

పాఱికు

ఎగబాఱికు　　దిగబాఱికు

తీయు

నిలదీయు　　సాగదీయు

అంపు

సాగనంపు

తోయు

దిగదోయు　　ఎగదోయు

రేగు

చెలరేగు

గా

చేయగా

4.15 : రెండో వర్గం సహాయక క్రియల నుంచి నిష్పన్నమయిన రూపాలు :

వినబడింది　　కనబడింది

తుమర్థకం :

చూడొచ్చాడు　　పాడొచ్చాడు.

సంభవనీయత :

పాడవచ్చు	చూడవచ్చు	తినవచ్చు
పాడొచ్చు	చూడొచ్చు	తినొచ్చు

ఆరభమాణార్థకం :

చూడబోయాడు　　వినబోయాడు　　తినబోయాడు

4.16 : మూడో వర్గం సహాయక క్రియల నుంచి నిష్పన్నమయిన రూపాలు :

చూడకూడదు　　పాడకూడదు　　వినకూడదు

అ. వ్యతిరేక నిశ్చయార్థకం.

చూడవద్దు　　తినవద్దు　　వెళ్లవద్దు

ఆ. నిషేధార్థకం :

చూపించవద్దు

ఇ. వ్యతిరేక భూతకాలం :

చూడలేదు　　వినలేదు　　రాలేదు

4.17 : రెండో వర్గం సహాయక క్రియల నుంచి నిష్పన్నమయినవి :

చూడకతప్పదు　　పాడకతప్పదు　　చేయకతప్పదు

4.18 : గౌణోపవాక్యం :

క్త్వార్థక, శతర్థకాలు, అసమాపక క్రియా రూపాలు గౌణోపవాక్యాల్లో ఉపయోగపడతాయి. గౌణ క్రియారూపం, ముఖ్యమైన క్రియా రూపం పూర్వ భాగంలో వస్తుంది. కొన్ని క్రియలు ప్రకృష్టమైన బంధం కలిగి సమాసాల్లాగే వర్తిస్తాయి. క్త్వార్థక, శతర్థకాల తర్వాత ఏ క్రియ అయిన రావచ్చు. కాని యీ క్రింది నిచ్చెన మాత్రం పదబంధాలలాంటి రూపాల్ని కలిగి ఉంటాయి.

పోవు	వెళ్లిపో
పెట్టు	చేసిపెట్టు
వేయు	చేసెయ్యి
ఉండు	చేస్తున్నాను.

క్రిందటి విభాగంలో ఇచ్చిన క్రియా బంధాలకు, అ బంధాల పరికల్పించే ఈ రూపాల మధ్య విపక్షతకు కొన్ని కారణాలున్నాయి :

(i) క్త్వార్థక, శతృర్థక క్రియల తర్వాత ఏ క్రియలయిన రావచ్చు. కాని అన్నంత రూపాల తర్వాత నిర్దిష్టమైన క్రియలు మాత్రమే రావచ్చు.

(ii) గౌణ క్రియలకు – ముఖ్య క్రియలకు మధ్య కొన్ని పదాలు ఇమిడ్చ వచ్చు. ఈ క్రిందివి చూడండి :

అ. వెళ్లిపోయాడు — చచ్చిపోయాడు
బ్రతికిపోయాడు — చేసిపెట్టు
కొనిపెట్టు

ఆ. పరిసమాప్తి :

చేసెయ్యి — చదివెయ్యి

ఇ. కాలావధిక రూపం :

చదువుతున్నాను — వింటున్నాను

ఈ. ముఖ్యమైన క్రియ + గౌణ క్రియ + అవ్యయం + క్రియా పదబంధం

చేసేసి వెళ్తున్నాడు — చేసి వెళ్తున్నాడు
చేసి తర్వాత వెళ్తాడు — చదువుతూ వెళ్తున్నాడు
చేసి అక్కడ పెట్టమన్నాను — తిని ఇక్కడ పెట్టమన్నాను

4:19 : ద్వితీయా విభక్తిక్రియకు – 'ఇంచు' చేర్చిన తర్వాత రెండు కర్మలను కలిగి ఉంటుంది. అందులో ఒకటి ముఖ్య కర్మ, రెండోది అముఖ్య కర్మ. ముఖ్యకర్మ "చేత" అనే అనుబంధాన్ని కలిగి ఉంటుంది. అముఖ్య కర్మ ప్రథమలోకాని ద్వితీయలోకాని ఉంటుంది. సాధారణంగా ముఖ్యకర్మ తర్వాతే అముఖ్య కర్మ వస్తుంది. ఈనిక రూపం – పదాల క్రమం మారవచ్చు.

వాని చేత ఆ పని చేయించాను.
అత చేత ఆ కథ వ్రాయించాను.
ఆ పని వాని చేత చేయించాను.
ఆ కథ అత చేత వ్రాయించాను.

ద్వితీయా విభక్తికాని క్రియలు కూడ కర్మలను కలిగియుండవచ్చు. కాని ఇటువంటివి సహజంగా వాచకాలై యుంటాయి.

ఒక రుమ్మి తుమ్మాడు
ఒక పందు పండింది.

4.20 : నిజ క్రియగా వ్యవహరించే 'అని' అనే క్రియారూపం ప్రత్యేకమైన దాన్ని కలిగి ఉంది. ఈ క్రిందివి కొన్ని గమనించండి. (i) పరోక్ష సంజ్ఞను తీరులో ఉపయోగిస్తారు.

నాన్నగారొస్తానని చెప్పాడు
నాన్నగారొస్తారని జెప్పాడు

(ii) 'అని' అనేది భూతకాల క్రియారూపంలో ఉపయోగించినప్పుడు పరోక్ష సంజ్ఞను తీరును, అభూత కాల క్రియా రూపంతో ఉపయోగించినప్పుడు అసంభావ్యార్థాన్ని తెలియజేస్తుంది.

వర్షం వస్తుందని అనుకున్నాను.
ఆయన వస్తారనుకున్నాను.

(iii) మీది వాక్యాల్లో అని అనేది భూతకాలిక క్రియలతో తప్పకుండా రావాలి. అభూతంలో ఇది వికల్పం. అని అనేది పర్సనివ్ క్లాజులలో కూడ ఉపయోగపడుతుంది.

ఆయన దర్జాగా ఉండాలని బాగా డబ్బు గడించాడు.
క్లాసులో మొదటివాడిగా ఉండాలని కష్టపడి చదువుతాడు.

(iv) కొన్నిచోట్ల 'అని' సంబంధ బోధకంగా సముచ్చయార్థకంగా ఉపయోగపడుతుంది.

ఆయన వస్తారని వెళ్లాం.

(v) ధ్వనులను తెలిపే రూపాల చివరి ఈ రూపం చేరుతుంది :

అది దభీ మని పడిపోయింది.
చెట్టు మీదినుంచి గభీమని దూకాడు.

4.21 : క్రియా బంధం – నామబంధాల మధ్య అన్వయం.

కర్తగా వచ్చే నామబంధాన్ని బట్టి క్రియారూపానికి పురుష, వచన, లింగాలను సూచించే కొన్ని ప్రత్యయాలు చేరుతాయి. నామవాచకాల్ని రెండు రకాలుగా విభజింప వచ్చును.

అ. డం, టం లతో అంతమయ్యే క్రియాజన్య - మవాకాచలు.

చెయ్యడం
వినడం.

ఆ. మిగతా అన్నీ

(i) బహువచన ప్రత్యయం కలిగిన కర్తతో క్రియ బహువచనంలోనే ఉంటుంది.

నీళ్లు కారుతున్నాయి	నీరుకారుతుంది.
మనుషులు వస్తున్నారు	కోకిలలు పాడుతున్నాయి.
మీరు వెళ్తారు	ఇందరు మనుష్యులొచ్చారు.

(ii) ప్రథమ, పురుషలో మాత్రమే లింగ వివక్షం ఉంది.

పుం. ఏకవచనం	పుం. స్త్రీ బహువచనం
స్త్రీ. న. ఏకవచనం	న. బహువచనం
రజని వెళ్తున్నాడు	రజనీ కరుణ వెళ్తున్నారు
ఆవులు వెళ్తున్నాయి.	

(iii) ద్వంద్వ క్రియతో సమన్వయం :

ప్రథమ పురుష పుంలింగం +	ఉత్తమ ఏకవచనం	ఉత్తమ బహువచనం
ప్రథమ స్త్రీలింగం +	"	
ప్రథమ " నపుంసకలింగం +	"	
ప్రథమ " బహువచనం +	ఉత్తమ బహువచనం	
ఉత్తమ " ఏకవచనం +	మధ్యమ పురుష ఏకవచనం	

ఆయన నేను వెళ్తున్నాము	అమ్మానేను వెళ్తున్నాం
అది నేను వెళ్తున్నాం	ఆయనా మేము వెళ్తున్నాం
నేను నీవు వెళ్తున్నాం	

(iv) ఏయోఒన ప్రత్యయంతో : ఏకవచన, బహువచన ప్రత్యయాలు రెండూ వాడవచ్చు.

రాముడో కృష్ణుడో వస్తాడు/డు
లత్మైనా లతైనా వస్తుంది/వస్తాయి.

(v) సంఖ్యావాచకాలలో, ఒక్క 'ఒక' తప్ప మిగతా అన్నిట్లోనూ బహువచనం ఉంటుంది.

రెండు గుర్రాలొస్తున్నాయి.
నలుగురు మనుషులొస్తున్నారు.

(vi) అప్రాణివాచకాల తోను క్రియాజన్య నామ వాచకాలలోను ఎప్పుడూ నపుంసక లింగ సమన్వయం కలిగి ఉంటుంది.

ఆ పని చెయ్యడం అయింది.
ఆయన రావటం నిశ్చయం కాదు.

(vii) రాశి నామవాచకాలలో ఎప్పుడూ ఏకవచనం మాత్రమే ఉంటుంది :

పంచదార బాగుంది
బంగారం మంచిది.

(viii) అంత. ఇంత, ఎంత, కొంతలు ఎప్పుడూ ఏకవచన సమన్వయాన్ని అన్ని, ఇన్ని, ఎన్ని, కొన్నులు బహువచన సమన్వయాన్ని కలిగి ఉంటాయి :

కొంత వెండి — ఎంత పంచదార
ఇంత బంగారం
అన్ని పుస్తకాలు — ఇన్ని చిలుకలు
ఎన్ని తుమ్మెదలు,

4.21 : కర్త, కర్మ, క్రియలు :

నామబంధం కర్త గాని, కర్మగా గాని వర్తించవచ్చు. అది కర్మగా పచ్చేప్పుడు వాక్యంలోని ముఖ్యమైన క్రియలో అది సమన్వయాన్ని కలిగి ఉంటుంది. ఇది ప్రథమా విభక్తిలో ఉంటుంది.

లక్ష్మి భార్యాభర్తలు

4.22 : కర్మలు నాలుగు :

1. ప్రత్యక్ష కర్మ
2. పరోక్ష కర్మ
3. పరానుబంధాలతో వచ్చే కొన్ని కర్మలు
4. సహజాత కర్మలు.

(i) ప్రత్యక్ష కర్మ ద్వితీయా విభక్తితో కూడి ఉంటుంది. కాని ద్వితీయా విభక్తి ప్రత్యయం అప్రాణి వాచకాలతో వికల్పం కనుక అటువంటి చోట్ల కర్మ ప్రథమలో ఉంటుంది. క్రియ ముఖ్యంగా ప్రత్యక్ష కర్మకి సంబంధించి ఉంటుంది.

నేను పుస్తకం కొన్నాను
నేను పుస్తకాన్ని కొన్నాను.

(ii) పరోక్ష కర్మ చతుర్థీ విభక్తి ప్రత్యయాన్ని కలిగి ఉంటుంది. కై, కోసం, కొరకు అనే పరానుబంధాన్ని కూడ కలిగి యుండవచ్చు. గ్రామ నామాలలో చతుర్థీ విభక్తి ప్రత్యయం వికల్పం కాబట్టి ఇటువంటి చోట్ల పరోక్ష కర్మ ప్రథమలోనే ఉంటుంది.

(ii) తృతీయ, సప్తమీలో కూడిన కర్మలు.

ఆయన కలంతో రాస్తున్నాడు.
ఆయన ఇంట్లో ఉన్నాడు.

(iv) సహజాత కర్మలు.

ఒక పాట పాడాడు.

4.23 : కర్త, కర్మల సంబధాన్ని అనుసరించి వాక్యాల్ని ఈ క్రింది విధంగా విభజింప వచ్చును.

1. కర్త + ప్రత్యక్ష కర్మ + క్రియ
2. కర్త + పరోక్ష కర్మ + క్రియ
3. కర్త + ప్రత్యక్ష కర్మ + పరోక్ష కర్మ + క్రియ
4. కర్త + తృతీయ, నప్తమి మొదలైన కర్మలు + క్రియ
5. కర్త + సహజాత కర్మ + క్రియ
6. ప్రత్యక్ష కర్మ + ప్రత్యక్ష కర్మ + క్రియ
7. కర్త + క్రియ
8. కర్తగాని కర్మగాని కానిది + క్రియ.

ఉదా।

ఎ. నేను రాముడిని చూశాను.

బి. నేను రాముడికిచ్చాను.

సి. నేను పుస్తకాన్ని రాముడికిచ్చాను

డి. ఆ పని ఆయన చేత జరిగింది.
నేను ఆయనతో వెళ్తున్నాను.
నేను ఇంట్లో ఉన్నాను.

ఐ. ఒక పలుకు పలికింది.

యఫ్. నన్ను పుస్తకాన్ని చూడనియ్యి

జి. వాన వెలిసింది.

హెచ్. ఉలుబు చేసింది.

4.24 : నామబంధాలు – వాటి సహస్థితి :

ప్రథమ : సంఖ్యావాచకాలు, క్రియాజన్య నామవాచకాలు సాధారణంగా కర్తగా వ్యవహరించవు. మిగతా అన్ని నామవాచకాలు కర్తగా వ్యవహరిస్తాయి.

ద్వితీయ : ద్వితీయా విభక్తి, ద్వితీయా చతుర్థి విభక్తి క్రియలతో మాత్రమే వస్తుంది.

తృతీయ : తృతీయ విభక్తి పరానుబంధం సాధారణంగా ప్రేరణార్థక క్రియలతో వస్తుంది.

ఆయనచే పని జరిగింది.

తృతీయలో తోడ అనేది సాధారణంగా అర్థరీత్యా అన్వయం కలిగిన క్రియతో వస్తుంది.

కూజాతో నీళ్లు తెస్తున్నాడు
నాతో వస్తున్నాడు.

చతుర్థి : ద్వితీయా, చతుర్థి విభక్తి క్రియలతో మాత్రమే వస్తుంది,

పంచమి : మరో నామవాచకంతో మాత్రమే వస్తుంది.

ఆయన పుస్తకము.

సప్తమి : సప్తమీ విభక్తి పరానుబంధంలో స్థలాన్ని సూచించే వాటితో సాధారణంగా వస్తుంది. అక్కడ, ఇక్కడ, ఎక్కడ అనే వాటితో ఈ పరానుబంధం చేరదు.

అక్కడ ఇక్కడ

సంబోధనా ప్రథమ : ప్రార్థనాద్యర్థక క్రియా రూపాలతో వస్తుంది :

హేయ్! పులిని తీసుకొస్తున్నాడు.

సంకీర్ణ వాక్యాలు :

4.25 : రెండు సామాన్య వాక్యాల కలయిక వల్లగాని, లేక ఒక ఉపవాక్యం మరో సామాన్య వాక్యం కలయిక వల్లగాని ఏర్పడతాయి. రెండో దాన్ని ఉపవాక్య సంకీర్ణ వాక్యం అనవచ్చు.

సమాధికరణ వాక్యంలో వ్యాకరణాత్మకంగా సమాన ప్రాధాన్యత గల రెండు సామాన్య వాక్యాలు ఒక సముచ్చయంగా కలసి ఉంటాయి. ఈ సముచ్చయం కొన్ని వాక్యాల్లో కేవలం అవగాహన వల్లనే తెలియబడుతుంది.

ఆ మాటా చెప్పారు, ఈ మాటా చెప్పారు
ఆయనా వచ్చారు, ఈయనా వచ్చారు.

కొన్నిట్లో కూడ ఆనే పదం వాడుతాం. అటువంటప్పుడు వాక్యాల మధ్య సముచ్చయం లోపిస్తుంది.

రావు స్యానయాడు లత కూడా స్యానయింది.

ఉపవాక్య సంకీర్ణ వాక్యంలో క్వాక్యాది క్రియారూపాలు ఎవడ క్యానికి చెరె ఉంటాయి :

ఆ పని చెప్పితే నేను చేస్తాను.
ఆ పని చెప్పినా చేయను.

వాక్యంలో పదాల వరుసక్రమం :

4.26 : నామబంధం + (అవ్యయం) + క్రియాబంధం అన్నది వాక్యంలో సాధారణమైన వరుసక్రమం. కాని ఏదైన పదంలో గాని, పదబంధంలో గాని, ఒత్తి చెప్పాలంటే దాన్ని వాక్యంలో మొదటికి తీసుకురావచ్చును. ఇటువంటి ఊనిక తీసుకురావడానికి క్రియాఽన్య విశేషణాలు కూడ వాడుతారు :

సాధారణ : వాడు వెళ్లాడు
నిశ్చిత : వెళ్లాడు వాడు
ఏవార్థకం : వెళ్లినవాడు

మరికొన్ని చోట్ల విశేషణం + ఉద్దేశ్యం ఉన్న పదబంధాల పరుస మార్చి వివరకొన్ని ప్రత్యయాలు చెప్తాం. కాని సంఖ్యావాచకం + ఉద్దేశ్యం ఉన్న పదబంధాల్లో పరుస మార్చలేం.

చిన్న పుస్తకం

పుస్తకం చిన్నది

తెల్ల బాగితం

బాగితం తెల్లటిది

వాక్యంలో పదాల పరుసలో ఈ క్రింది మార్పులు జరగవు.

నిర్దిష్ట విశేషణం + ఉద్దేశ్యం.

దాక్షి పళ్లు	కృష్ణానది
తాటాకు	గులాబిపువ్వు

పంచమి విభక్తి తర్వాత దానికి సంబంధించిన నామవాచకం వస్తుంది. పరుస మార్చితే రెండో పదం చివర మరో సర్వనామ ప్రత్యయం చేరుతుంది.

నా పుస్తకము	పుస్తకము నాది
అన్నయ్య బట్టలు	భర్త రాకకు

క్రియాజన్య నామవాచకానికి పూర్వమున్న నామవాచకం అప్రాణివాచక మైతే పరుస మార్చబడదు. కాని ప్రాణివాచకమైతే పరుస మార్చవచ్చును

గంట మోగడం	పని చేయడం

ఆయన చదవడం పూర్తయింది.

చదవడం ఆయనది పూర్తయింది.

క్త్వార్థకానికి సంబంధించిన నామవాచకం ఎప్పుడూ క్రియకి పూర్వభాగం లోనే ఉంటుంది.

కాఫీ త్రాగి పుస్తకము చదివి

పని చేసి

ఇన్ ఫినిటివ్ ఆఫ్ పర్పస్ నామ బంధానికి సంబంధించిన నామవాచకం ఎప్పుడూ పూర్వ భాగంలోనే ఉంటుంది.

పని చేయడానికి ఆట ఆడడానికి

పాట పాడడానికి

'గంటలు' అనే మాటకు సంబంధించిన సంఖ్యావాచకం దానికి పూర్వ భాగంలోనే ఉంటుంది :

రెండు గంటలు మూడు గంటలు

అనిశ్చిత ప్రత్యయమైన 'ఓ' కి సంబంధించిన నామవాచకం ఎప్పుడూ పూర్వ భాగంలోనే ఉంటుంది :

ఏది కావాలో

పుస్తకం తీసుకురావాలో లేదో

పెన్ను తేవాలో లేదో

ప్రశ్నార్థకాలు సాధారణంగా క్రియారూపానికి కాని, నామరూపానికి గాని, ముందే ఉంటాయి.

ఎక్కడి వెళ్తున్నాడు?

ఎక్కడ కొన్నాడు?

ఎ. వ్యతిరేకార్థకం :

4.27 : ఇంతవరకు మనం చెప్పుకున్న (అంగీకార సూచక) వాక్యాల్ని వ్యతిరేకార్థంలోకి మార్చవచ్చు.

వ్యతిరేక వాక్యాలు రెండు విధాలుగా ఉత్పన్నమౌతాయి. 1. వాక్యంలోని అంగీకార సూచక క్రియను తీసివేసి ఆ స్థానంలో వ్యతిరేక క్రియను ఉపయోగించడం వల్ల : 2. లేదు, కాదు, వద్దు, మానడం అనే మాటలు ఉపయోగించడం వల్ల. సహాయక అసహాయక క్రియలలో కొన్నింటి వ్యతిరేకార్థక రూపాల గురించి ఇంతకుముందే చెప్పుకున్నాం.

అది చూడు	అది చూడకు
అది చూసిన మనిషి	అది దాన్ని చూడని మనిషి

'అ' అనే వ్యతిరేక ప్రత్యయం తర్వాత – ఉండా అనే క్రియా రూపం చేర్చితే వ్యతిరేక వ్యాఖ్యార్థకం ఏర్పడుతుంది.

చూచి చెప్పాడు

చూడకుండా చెప్పాడు

పూర్వార్థకంలో వ్యతిరేక-అన్నంత రూపానికి పో అనే క్రియ చేర్చితే వ్యతిరేక పూర్వార్థకం ఏర్పడుతుంది.

చూడకపోయినా ఒకటే

చూపకపోతే

సంభావ్యతలో కూడ వ్యతిరేక అన్నంత రూపానికి పో అనే క్రియ చేర్చితే వ్యతిరేక సంభవనీయ రూపం ఏర్పడుతుంది.

పాడకపోవచ్చు	వినకపోవచ్చు

నమ్మకీయ రూపానికి వ్యతిరేకంలో లేక + పో చేరి వ్యంగ్యం సమర్థనీయ రూపం ఏర్పడుతుంది.

చూడలేకపోయాడు

'కొను' అనే క్రియకు నాలుగు పర్యాయ రూపాలున్నాయి. కో, కొ., కొను, కో అనేవి. వ్యవహారం ముందు కో చేరుతుంది :

పాడుకో	చేసుకో
పాడుకోలేదు	చేసుకోలేదు
పాడుకున్నాను	ఆడుకున్నాను

సాంప్రదాయ తెలుగులో కొను అనే ఆత్మార్థక సహాయక క్రియ క్త్వార్థకం తర్వాత వచ్చేది. ఆధునిక తెలుగులో ప్రాధాన్యార్థకం తర్వాత వస్తుంది.

సా ॥ తె చేసికొన్నాను.

ఆ ॥ తె చేసుకొన్నాను.

అన్నంత రూపానికి రా + లేదు చేరిస్తే, వ్యంగ్యం అన్నంత రూపం ఏర్పడుతుంది.

చూడొచ్చాడు

చూడరాలేదు.

'లేదు' అనేది అన్నంత రూపం తర్వాత చేరిస్తే వ్యంగ్యం ఎతికాలం ఏర్పడుతుంది.

చేశాను	చేయలేదు.
చేశేశాను.	చేయలేదు/చేసెయ్యలేదు.

'వద్దు' అనేది నిషేధార్థకంలో ఉపయోగిస్తాం. వ్యతిరేక హార్టేటివ్, వ్యతిరేక నిశ్చయార్థకంలో కూడ 'వద్దు' అనే రూపాన్ని ఆతుపుకు చేరుస్తాం,

చూడకు	చూడొద్దు
చూద్దాం	చూడొద్దు
చూడాలి	చూడొద్దు

'కూడదు' అనే పదం క్రియకు చేరిస్తే వ్యతిరేక నిశ్చయార్థకం ఏర్పడుతుంది.

చూడాలి	చూడకూడదు

'కాదు' అనేది క్రియలు లేని వాక్యాల్ని, నామపదబంధాల్ని వ్యతిరేకంగా మార్చటంలో ఉపయోగపడుతుంది.

అదిచెట్టు	అది చెట్టుకాదు
నేను మనిషిని	నేను మనిషినికాను
వాడు రాముడు	వాడు రాముడు కాదు/కాడు
మంచి పుస్తకం	మంచి పుస్తకం కాదు
పెద్ద కథ	పెద్ద కథ కాదు

'లే' యొక్క రూపాలు 'ఉండు' అనే క్రియారూపాలకు వ్యతిరేకాలుగా వాడుతాం.

పుస్తకం ఉంది	పుస్తకం లేదు

'వద్దు' అనేది కోరికను కాదనడానికి కూడ ఉపయోగిస్తాం :

ఈ పుస్తకం కావాలి	ఈ పుస్తకం వద్దు

'అక్కరలేదు' అనేది చేరిస్తే ఎప్పుడు ఎక్కడ ఎలాంటి వ్యతిరేకత ఏర్పడుతుంది.

నాకు వాలి నాకక్కరలేదు.

కొన్ని సర్వనామాలు, అంగీకార సూచకంగా చెప్పేటప్పుడు, వ్యతిరేకార్థాన్ని సూచించేటప్పుడు వాటి చివరి అచ్చులు దీర్ఘాన్ని పొందుతాయి. ఇటువంటి దీర్ఘాన్ని పొందినప్పుడు వ్యతిరేకత గాని, అంగీకారం గాని ఇంకా ఎక్కువగా చెప్పినట్లౌతుంది.

ఆయనతో ఏమీ అనలేదు
అక్కడ ఏమీ లేదు.

అప్పుడు	ఇప్పుడు
ఎక్కడ	అన్ని
ఎక్కడ	ఏమి

ప్రశ్నార్థకం :

4.28 : ప్రశ్నార్థకాలు ఐదు విధాలుగా ఉన్నట్లు కనిపిస్తాయి.

1. ప్రశ్నార్థక రూపాలు ఉపయోగించడం వల్ల
2. ప్రశ్నార్థక ప్రత్యయమైన 'ఆ' చేర్చడం వల్ల
3. వాక్యం యొక్క చివరి అచ్చుకు దీర్ఘాన్ని చేర్చడం వల్ల
4. రాతలో వాక్యంయొక్క చివర ప్రశ్నార్థక గుర్తు ఉంచడం వల్ల
5. అనిశ్చిత ప్రత్యయమైన ఓ చేర్చడం వల్ల.

ఇందులో మొదటి నాలుగు విధాల తయారైనవి ప్రత్యక్ష ప్రశ్నలు. అనిశ్చిత ప్రత్యయం చేర్చడం వల్ల తయారైన ప్రశ్నలు పరోక్ష ప్రశ్నలు.

ప్రత్యక్ష ప్రశ్నల్లో ఎవరు, ఎప్పుడు, ఎన్ని, ఏమిటి మొదలైనవి ఉపయోగించడం వల్ల నిశ్చయార్థకమైన ప్రశ్నలు ఏర్పడుతాయి :

అది ఏమి పుస్తకం?
ఎక్కడికెళ్తున్నాడు?
ఆ పని అయిందా?
ఆయన చూశారా?
మీరూ వెళ్తున్నారా?
ఆయన చూశారో లేదో?
ఆ పని కాలేదా?
ఆయన చూడలేదా?

4.29 : అవ్యయాలు : పరానుబంధాలు :

విభక్తి ప్రత్యయాన్ని, కాల ప్రత్యయాన్ని తీసుకోలేనివి అవ్యయాలు వాటిలో కొన్ని ప్రత్యయాలు కూడ ఉన్నాయి.

(i) వీడార్థక ప్రత్యయం : శత్రర్థకమైన తూ ప్రత్యయంతో న్ అనేది. మిగతా చోట్ల ఏ అనేది వ్యాప్తిలో ఉన్నాయి.

చూస్తూనే పోతున్నాను.
వాడే చచ్చాడు

(ii) సముచ్చయార్థక ప్రత్యయం : ను, దీర్ఘం అనేవి రెండూ సముచ్చయార్థకాలు. న్ను అనేది అర అనే దాని ముందు, మ్ అనేది పావు అనే దాని ముందు చేరుతాయి.

వాడూ వీడూ వస్తారు
ఒకటీ రెండూ కలసి మూడు
రెండున్నర
రెండుంబావు

(iii) అనిశ్చితార్థక ప్రత్యయం : ఓ అనే ది అనిశ్చితార్థక ప్రత్యయం :

అవునో కాదో
మంచో చెడో

(iv) ప్రశ్నార్థక ప్రత్యయం : ఆ అనేది ప్రశ్నార్థక ప్రత్యయం :

నువ్వు వెళ్తున్నావా?

మరికొన్ని పదాలు : ఇక/ఇంక రెండు సామాన్య వాక్యాల్ని కలపడానికి ఉపయోగపడుతుంది. వాక్యం మొదట్లో వీన్ని ఉపయోగించినప్పుడు – అంతకు ముందే కొంతపని జరిగింది అనే అర్థాన్ని సూచిస్తుంది.

మనం మద్రాసు చేరుకున్నాం 'ఇక ఫర్వాలేదు.
ఇక మనం వెళ్దాం.

ఇంకా – పని యింకా జరగలేదని తెలియపరుస్తుంది.

ఆయన ఇంకా రాలేదు.
ఆ పని ఇంకా కాలేదు.

ఊరక – ఏ పని లేని కార్యం గురించి తెలియ పరుస్తుంది.

ఊరక కూర్చున్నాను
ఊరకే చూస్తున్నాను.

పై/పైన – ఈ పరానుబంధాలు స్థలాన్ని, కాలాన్ని 'మీద' అనే అర్థంలో సూచించడానికి ఉపయోగిస్తాం.

ఆ పైన చూడు పైన చూడు
తమరిపై ఫిర్యాదు.

తర్వాత : రెండు సామాన్య వాక్యాల్ని పలపడానికి ఉపయోగపడుతుంది :

ఆ పని అయింది తర్వాత ఈ పని చేయ్యాలి.

ద్వారా : పని ఎలా జరిగిందో తెలియపర్చడానికి ఉపయోగించే పదాను బంధం .

ఆ పని ఆయన ద్వారా జరిగింది.
నీరు దాని ద్వారా వస్తుంది.

చాల - ఎక్కువ యొక్క గుణాన్ని ఎక్కువ చేయడానికి ఉపయోగపడుతుంది.

పుస్తకాలు చాలా బాగున్నాయి
పని చాలా బాగా జరిగింది.
నాకు చాలా పనులున్నాయి

కనుక – ఇది సాధారణంగా హేత్వర్థక క్రియతో వస్తుంది. నమూనాయంగా కూడ ఉపయోగపడుతుంది.

ఆయన గనుక వస్తే నేను వెళ్తాను
పని కాదు కనుక నేను రాలేను.

కనుక – బదులు 'కాని కూడ' కొన్ని చోట్ల ఉపయోగించవచ్చు.

ఆయన గాని రాకపోతే మనం వెళ్దాం
ఆయన గనుక రాకపోతే మనం వెళ్దాం

కాని – ఆనేది భూతకాలిక హేత్వర్థక క్రియతో ఉపయోగించవచ్చు.

ఆయన వచ్చినా గాని పని జరగలేదు.

కానీ – ఏకాక్యంలో విరోధాభాసాన్ని వ్యక్తీకరించే సందర్భంలో ఉపయోగించవచ్చు.

అది కాని ఇది కాని తీసుకుపో.

కన్న/కంటె – తులనాత్మక పదాలని తెలిపే వాక్యాల్లో ఉపయోగిస్తాం.

ఆయన నాకన్నా పెద్దాయన.

కన్న, కంటె తర తమ భేదాన్ని చెప్పేటప్పుడు కూడ ఉపయోగిస్తాం. అటువంటి వాక్యంలో సాధారణంగా క్రియ వ్యతిరేకార్థంలో ఉంటుంది.

ఆయన కన్నా మంచివాడు లేడు.

కాస్తా/కొంచెం – సంఖ్యావాచకాలను ఉపయోగించకుండా. అనిశ్చితంగా కొంచెం అనే అర్థంలో వాడుతాం

కాస్త నీళ్లు పొయ్యి
కొంచెం నీళ్లు పొయ్యి
కాస్త వేగంగా రండి

కోసం – అనే పరాసబంధం చతుర్థి విభక్తిని సూచించేటప్పుడు వాడుతాం:

నా కోసం పుస్తకం కొనుకున్నాను
అది మీ కోసం కాదు

గుండా – అనే పరసబంధం పనిని సాధించే కారణంగా వాడుతాం

దొంగలు ఆ దారి గుండా రావడం ప్రారంభించారు.

బాగా –

పని బాగా చెయ్యి

ప్లస్ – పునరుక్తిని తెలిపే చోట్ల వాడతారు :

మళ్ళీ కొంటున్నాడు.
మళ్ళీ తింటున్నాడు.

నుంచి, చేత – పంచమి విభక్తి పరాసబంధం, ఉపాదాన కారకాన్ని సూచించే చోట్ల వాడుతారు :

అంచుల నుంచి కొన్ని తీసుకుని
దానితోంచి వచ్చాడు.

సహా/పాటు/తోసహా – పరాసబంధాలు.

ఆయనతో సహా వస్తాను
ఆయనతో పాటు వస్తాను.

కూడా అనేది మిగిలిన పంచమి ప్రత్యయంలో తప్ప మిగతా అన్ని ప్రత్యయాల్లోను వాడుతారు.

ఆయన్ని కూడా పిలు
ఆయనకి కూడా ఇవ్వు

సుమారు :

సుమారు ఆరు గంటలకు వస్తాను.

ఫలి – పని జరగడానికి కారణాన్ని సూచిస్తూ వాడుతారు :

చలి వల్ల బయటకి రాలేకపోయాను.

అలాగు	ఇలాగు	ఎలాగు
అట్లా	ఇట్లా	ఎట్లా

పని యొక్క రీతిని తెలియజేసే ఉపయోగాలు :

అలాగు చెయ్యి
అట్లా చెయ్యి
ఇలాగు చెయ్యి
ఇట్లా చెయ్యి

ఎలాగు చెయ్యగలవు
ఎట్లా చెయ్యగలవు

ట/ అట వాక్యంలోని విషయం చెప్పిన వానికి ఖచ్చితంగా తెలిసి. ఎవరో చెప్పినట్లు చెప్పినప్పుడు వాడుతాం.

అది మంచిదట
అది పాతదిట

ఏసి – ఇద్దరు కంటె ఎక్కువమందికి సర్ది యిచ్చేపద్ధతిని తెలియజేస్తూ వాడుతాం :

రెండేసి పుస్తకాలు ఇవ్వండి
నలుగురేసి రండి

చెరి – ఇద్దరికి న ర్దే పద్ధతిని సూచిస్తూ వాడుతాం.

చెరి రెండు రూపాయలు యివ్వండి

రా – ప్రార్థనార్థకంలో క్రియతోకు, ఆగౌరవం అమిత ఆదరాభిమానం చూపిస్తూ మనోచకాలతో వాడుతాం :

పిలు	పిలురా
పాడు	పాడురా
పుస్తకం ర్రా	

వే – స్త్రీ లింగంలో ఇద్దరు స్త్రీల మధ్య జరిగే సంభాషణలలోను, అతి సన్నిహితమైన భార్యాభర్తలమధ్య జరిగే సంభాషణలలోను వాడుతాం :

రావే వెళ్లవే చెయ్యవే

అండి – గౌరవాన్ని సూచిస్తూ ఏకవచనంలోను, సాధారణమైన బహు వచనంలోను వాడుతాం :

వెళ్లండి
పాడండి

గా – అవ్యయ ప్రత్యయం :

తెల్లగా తియ్యగా
మెల్లగా చక్కగా

గురించి – చతుర్థీ విభక్తిని తెలిపే కొన్ని చోట్ల వాడుతాం :

పరీక్షల గురించి చదివేను.

సహజశైలుల ప్రకరణం

ఆధునిక సాహిత్యభాషలో మూడు శైలులున్నాయి 1. సాంప్రదాయం: 2. ఆధునిక ప్రామాణికం. 3. వ్యవహారికం. ఈ ప్రకరణంలో వాటి మధ్య ఉండే ముఖ్యమైన భేదాలు కొన్ని గుర్తిద్దాం. చందమామ, ఎన్నెచ్చ మంచి తెలుగు సాహిత్య వివేచనుపులు, కొంచెం పరిశోధకులు సాంప్రదాయశైలిలో రాస్తుంటారు. ఆధునిక తెలుగులో 90 శాతం రచనలు ఆధునిక ప్రామాణికంలోనే జరుగుతున్నాయి. చిన్న చిన్న కథలు, నాటికలు మాత్రం శైలిలో ఉంటాయి. కొన్ని సంధి మార్పులు తప్ప రెండు మూడు శైలుల్లో వ్యత్యాసం చాలా చక్కువ.

లిపి :

5.1 : దంత్య, తాలవ్య చ, జల వివక్షతను సూచించడాన్ని పాత మీద — వుంటే వాడడం సాంప్రదాయ శైలికే పరిమితం.

చదువు	చలి
మంచు	—జూచి
—జచ్చిన	రాజు
గుంజు	

ఱు, ఱు ల వివక్షత సాంప్రదాయ శైలిలో ఖచ్చితంగాపాటిస్తారు. మిగతా రెండింట్లో రెండూ వాడుతారు.

ధృతము	దుర్గితము
దృష్టి	దుర్గిష్టులు

అర్ధానుస్వారం సాంప్రదాయిక శైలిలో పాటిస్తారు. ఆధునిక ప్రామాణికం లో ప్రతిచోటా అర్ధానుస్వారం కన్పిస్తుంది. వ్యవహార శైలిలో అరుదు. సాంప్రదాయ శైలిలో వాడినప్పుడు దాని తర్వాత హల్లు మాత్రమే ఉంటుంది. స్థూలంగా సాంప్రదాయిక శైలిలో అర్ధానుస్వారం ఈ క్రింది విధంగా వ్యాప్తిపొంది ఉంది.

ఁలో అంతమయ్యే నామవాచకాంలో డు కి ముందు, ప్రార్థనార్థక రూపాలలో ంగ ప్రత్యయం డు కి ముందు –

రాముఁడు	తమ్ముఁడు
వాఁడు	వేటకాఁడు
చేయుఁడు	

ము తో అంతమయ్యే క్రియల్లో గు ముందు (ఈ క్రింది వాటిలో)

మూలుఁగు	అడఁగు
కాఁగు	కడఁగు
అలుఁగు	వెలుఁగు
మూఁగు	ములుఁగు

త తో అంతమయ్యే క్రియా నిష్పన్న నామవాచకాలలో త ముందు :

చేఁత	మోఁత
కోఁత	

తనము, పోతు మొదలైన విశేషణ ప్రత్యయాల ముందు పెట్టు, పాడు, పారు మొదలైన సహాయక క్రియల ముందు :

చక్కఁదనము	తీయఁదనము
తాగుఁబోతు	చక్కఁబెట్టు
చక్కఁబడు	మెత్తఁబారు

సముచ్చయార్థకమైన యు తర్వాత, అవ్యయప్రత్యయమైన గ/గాల తర్వాత –

గతించుచున్నారనియుఁదెలియుచున్నది.
చేయించుచున్నవన్నియుఁదడుగకుండ
నిశ్చయముగఁ
స్పష్టముగఁ

విభక్తి ప్రత్యయాల తర్వాత పరాసఁబంధాల తర్వాత –

వానితోడఁబోయెను
వానితోఁబోయెను
నాకుఁగన్నులు
భార్గవునిఁజూచి
మూతిపైఁగొట్టెదను
కూడాఁ/కంటేఁ

సముచ్చయార్థకమైన 'ను' తర్వాత ద్వితీయా సు/ని ల తర్వాత, అన్నంత రూపంగాను, పురుషబోధక ప్రత్యయమైన ను గాను —

నేనికఁజెప్పఁజాలను
(నేనికను చెప్ప చాలను)
చుట్టఁగాల్చినవాడు
(చుట్టను కాల్చిన వాడు)
నేఁజదివితిని

శత్రర్థక ప్రత్యయం 'చు' తర్వాత, క్రియాజన్యవిశేషణం 'ఇన' తర్వాత –

చూచుచుఁబోయెను (చూచుచు పోయెను)
చేసినఁబని

ముతో అంతమయ్యే నామవాచకాలలో (రెండక్షరాల కన్న ఎక్కువ కలవి) ము – పు గా మారినప్పుడు –

శనివారపుఁబిళ్ళల సంత
రహస్యపుఁబిల్లలు

ఈ క్రింది నిచ్చిన రూపాలలో :

ఇఁక	ఈఁదు
ఏఁకు	ఊఁట
ఊఁదు	వైఁడి
పూఁట	పోఁక
ఆబోఁతు	ఈఁగ
ఏనుఁగు	వేఁడి
వైఁట	వీఁట
తాఁడి	తోఁట
కాఁపు	కాఁక
గూఁడు	దాఁటు
చూఁడు	మేఁక
మూఁక	గీఁటు
మొదఁట	వీఁపు
దాఁక	నేఁడు
నాఁడు	వేఁప
బీఁట	లేఁత
మీఁద	
మోఁకాలు	కాఁబోలు

ర్ కి బదులు ఱ వాడే పద్ధతి సాంప్రదాయ శైలిలో ఇంకా అక్కడక్కడ ఉంది. మిగతా రెండు శైలుల్లో లేదు.

షడ్దర్శనములు	షడ్దఱ్శనములు
ప్రదర్శనము	ప్రదఱ్శనము.

5.2 : ధ్వనులు :

శకట రేఫ, సాధు రేఫల వివక్షత సాంప్రదాయ శైలిలో ఖచ్చితంగా పాటిస్తారు. మిగతా రెండు శైలుల్లో యీ వివక్షత ఆసలు.

తెల్లవాఱు సరికి	తెల్లవారు సరికి
వేఱు	వేరు
తెలియబఱిచారు	తెలియబరిచారు

ఐ, ఔ లు సాంప్రదాయ శైలిలో వాడతారు. ఆధునిక ప్రామాణికంలో కూడ అక్కడక్కడ వాడతారు. కాని మూడో శైలిలో వాటిని అయి, అవుగానే వాడతారు :

ఐనది	అయినది
ఔను	అవును

మహాప్రాణాలతో కూడిన పదాలు సాంప్రదాయ శైలిలో బాగా వాడతారు. ఆధునిక ప్రామాణికంలో అక్కడక్కడ వాడతారు. మూడో శైలిలో చాల అరుదు.

పదం మొదట్లో ర తో కూడిన సంయుక్తాక్షరాలు సాంప్రదాయ శైలిలో వాడుతారు. మిగతా రెండింట్లో చాల అరుదు.

త్రాగు	తాగు
వ్రాలు	వాలు
మ్రాను	మాను
ప్రాత	పాత

ఆంగ్ల పదాలు రెండు మూడు శైలుల్లో ధారాళంగా వాడుతారు. సాంప్రదాయ శైలిలో చాల అరుదు. సాంప్రదాయ శైలిలో సంస్కృత పదాలు ఎక్కువగా వాడుతారు.

5.3 : పదాలు : సంధి

సాంప్రదాయ శైలిలో జరిగే కొన్ని సంధి మార్పులు :

అచ్చుల ముందు, అంతస్థల ముందు అర్ధానుస్వారం న గా మారుతుంది :

రాముఁడు రాముని
వానితో సనెను
అందరకూ నైక్యము కలదు.
ఏమియు నక్కరలేదు.
అనగ ననగ

అరసున్న తర్వాత, ద్వితీయా ని, ను, ఉత్తమ పురుష ఏకవచన ప్రత్యయం ను, ని పరానుబంధాల్లోను సమాసాల్లోను – నాదత లేని ధ్వనులు నాదతను పొందుతాయి.

చేయ గూడని పని (చేయ కూడని)
భక్తితో బదములకు (భక్తితో పదములకు)
లోనికి బోయి (లోనికి పోయి)
ఎప్పుడైన జెప్పెదను (ఎప్పుడైన చెప్పెదను)
వ్యవహారపు గాగితములు (వ్యవహారపు కాగితములు)
నేను బోయితిని (నేను పోయితిని)
నేను జెడగొట్టలేదు (నేను చెడగొట్టలేదు)

రెండు పదాలు కలిసినప్పుడు రెండోది అన్యదేశ్యం కాకుండా ఉంటే రెండో పదంలోని మొదటి ధ్వని నాదత్వాన్ని పొందుతుంది :

ముక్కు–నుండి గాని (ముక్కు–నుండి కాని)
కారుణ్యము గూర్చి (కారుణ్యము కూర్చి)
అన్నదమ్ములు (అన్నతమ్ములు)

సంధిలో య, వ రావడం మూడో శైలిలో చాల అరుదు. సాంప్రదాయ శైలిలో య రావడం ఎక్కువ. ఆధునిక ప్రామాణికంలో య, వ లు సంధి వశాత్తు వస్తాయి.

(i) ప్రత్యయాలైన ఆ, ఓ, ఏ ల ముందు ఆధునిక ప్రామాణికంలో య, వ, లు రావు చివరి అచ్చు లోపిస్తుంది.

(ii) ప్రశ్నార్థక గుడ్డు తర్వాత – అక్కడున్న అచ్చులు ఇ, ఎ లు అవుతాయి.

(iii) అ, ఉ ల తో ప్రారంభమైన పదాల ముందు

కలిసియేఁయున్నది
కలిసియేఉన్నది
కలిసేఉంది
సీతఉంది
బుద్ధికట్టి బింకమేది? యేనుగు తొండమును...

చతుర్థీ విభక్తి ప్రత్యయం ముందు సాంప్రదాయ శైలిలో న – మిగతా రెండిట్లో. 'ని'

గ్రహమునకు గ్రహానికి గ్రహములకు గ్రహాలకు

విభక్తుల ముందు పదాల్లో ట్ రావడం కొద్ది పదాల్లోనే కనిపిస్తుంది. మూడో శైలిలో. సాంప్రదాయ శైలిలో యీ క్రింది పదాల్లో కూడ 'ట్' ఆగమంగా కనిపిస్తుంది.

వీటిలో చివరి అక్షరం పోయి ట్ చేరుతుంది :

పిడికిలి	పిడికిట్
పొక్కలి	పొక్కిట్
చెక్కిలి	చెక్కిట్
దోసిలి	దోసిట్
కొగిలి	కొగిట్
గుప్పిలి	గుప్పిట్
నాగలి	నాగట్
రోకలి	రోకట్
లోగిలి	లోగిట్
వాకిలి	వాకిట్
సందిలి	సందిట్
ముంగిలి	ముంగిట్
ఎంగిలి	ఎంగిట్
ఆకలి	ఆకట్
కుందేలు	కుందేట్
నొసలు	నొసట్
మొదలు	మొదట్
తాబేలు	తాబేట్
బయలు	బయట్

వీటిలో చివరి లు లోపించి 'ంట్' ఆగమంగా చేరుతుంది :

ముల్లు	ముంట్
విల్లు	వింట్

ఏటిలో 'ను' లోపించి ట్ చేరుతుంది :

చన్ను	చంట్
కన్ను	కంట్
మన్ను	మంట్
పన్ను	పంట్

వీటిలో చివరి రు లోపించి ట్ చేరుతుంది :

ఎసరు	ఎసట్
ఎదురు	ఎదట్
పడమర	పడమట్
నెత్తురు	నెత్తుట్
కుదురు	కుదుట్

వీటిలో చివరి డు లోపించి ట్ ఆగమంగా చేరుతుంది :

వెరడు	వెరట్
తార్కిడు	తార్కిట్
ఏడు	ఏట్
నాడు	నాట్
నేడు	నేట్
జోడు	జోట్

నిరుగుఱలోని రెండో అక్షరములోని ఉ – ఇ గా మారుతుంది :

నిరుడు	నిరిట్
కావడి	కావిట్

మీదనిచ్చినవి కొన్ని ప్రత్యయాలు ముందు ఇ – కలిగి ఉంటాయి :

నేటికి

ఏటికి

ము తో అంతమయ్యే పదాలు, మరో పదంతో కలిసి సమాసంగా ఏర్పడినప్పుడు, ము – పుగా మారుతుంది. తర్వాత హల్లు నాదత పొందుతుంది. తర్వాత వచ్చేది అచ్చయితే 'ట్' ఆగమంగా వస్తుంది :

రహస్యపు బిల్లలు (రహస్యపు + పిల్లలు)
దారుణపు టాత్మహత్య (దారుణము + ఆత్మహత్య)
ఏలపు బాటలలో (ఏలము + పాటలలో)
రహస్యపుటాలోచన (రహస్యము + ఆలోచన)
తామరపుటాకు (తామరము + ఆకు)
సముద్రపు టెండ (సముద్రము + ఎండ)
సముద్రపుటొడ్డు (సముద్రము + ఒడ్డు)

వీటిలో కూడ ట్ ఆగమంగా కన్పిస్తుంది. :

జీలుగుటెండు టస్తరు
ముద్దుటుంగరము

ప, పు లతో అంతమయ్యే పదాలు ప, పె లతో కలిసినప్పుడు సాంప్రదాయ శైలిలో వాటిమధ్య అచ్చు లోపించదు. మిగతా రెండిట్లో లోపిస్తుంది :

కోపపడు — కోప్పడు
ఆపుపెట్టు — ఆప్పెట్టు

కు, కల తో అంతమైన పదాలు (హ ఆ అ) కాదు, కొరకు మొదలైన వాటితో కలిసినప్పుడు వాటి మధ్య అచ్చు లోపించదు. మిగతా రెండిట్లో లోపిస్తుంది :

నాకు కాదు
తమ రాకకొరకు

వలయు లోని మొదటి వ సాంప్రదాయ శైలిలో లోపించదు మిగతా రెండిట్లో లోపిస్తుంది :

చేయవలయును	చేయాలి
చేయవలెను	

కు తో అంతమయ్యే పదాలు, చిరాకు, చికాకులు అవ్యయ ప్రత్యయమైన గ తో కలిసినప్పుడు సాంప్రదాయ శైలిలో సమీకరణం జరగదు. మిగతా రెండిట్లో జరుగుతుంది.

చిరాకుగా	చిరాగ్గా
పరాకుగా	పరాగ్గా

క్రియలు, కలుగు అనే సహాయక క్రియలతో కలిసినప్పుడు సాంప్రదాయ శైలిలో వాటి మధ్య అచ్చు లోపించదు. విరుగులోని రెండో అక్షరంలో ఉ – ఆగా, మిగతా రెండిట్లో మారుతుంది.

విరుగ గలుగు	విరగ్గలదు

డు తో అంతమయ్యే క్రియలు, వ్యతిరేకార్థక రూపమైన లేదు లో కలిసినప్పుడు డ ళ లకు సమీకరణం సాంప్రదాయ శైలిలో జరగదు. మిగతా రెండిట్లో జరుగుతుంది.

చూడలేదు	చూళ్లేదు

4. బహువచన రూప నిష్పత్తి :

రు అనే బహువచన ప్రత్యయం డు తో అంతమైన మనుష్య వాచకాల తర్వాత కూడ సాంప్రదాయ శైలిలో చేరుతుంది. మిగతా రెండిట్లో ఇది సర్వనామాలకే పరిమితం.

బాలుడు, బాలురు
గోపాలుడు, గోపాలురు

సంప్రదాయశైలిలో : లు, డు లతో అంతమయ్యే కొన్ని నామవాచకాల్లో ఇ
ండ్ ఆగమంగా వస్తుంది.

చెల్లెలు	చెల్లెండ్రు
వేటకాడు	వేటకాండ్రు

కాళులు, పాళులు వంటి బహువచన రూపాలు సాంప్రదాయ శైలికే పరిమితం :

కాలు	కాళులు
పాలు	పాళులు

– ండు తో అంతమయ్యే కొన్ని పదాల చివరి ఉ లోపించి సాంప్రదాయ శైలిలో లు ప్రత్యయం చేరుతుంది. కాని మిగతా రెండిట్లో చివరి డ ల లు సమీకరణం పొంది ళ్ల గా మారుతాయి. అనునాసికం లోపిస్తుంది.

పండు	పండ్లు	పళ్ల
గుండు	గుండ్లు	గుళ్ల

ము తో అంతమయ్యే పదాల చివరి ము లోపించి లు – బహువచన ప్రత్యయంగా చేరుతుంది సాంప్రదాయ శైలిలో, ము లోపించి, దానికి ముందున్న స్వరానికి దీర్ఘం కొన్నిట్లో మాత్రమే వస్తుంది. సాంప్రదాయ శైలిలో ఈ మార్పు మిగతా రెండిట్లో నిత్యం :

బంధము	బంధములు	బంధాలు
గంధము	గంధములు	గంధాలు
పళ్లెము	పళ్లెములు	పళ్లేలు
గొళ్లెము	గొళ్లెములు	గొళ్లేలు

డు తో అంతమైన మనుష్యవాచకాలు బహువచన ప్రత్యయమైన లుతో సమీకరణం పొంది ళ్లు గా మారడం సాంప్రదాయశైలిలో అరుదు. కాని ఇది మిగతా రెండిట్లో నిత్యం :

తమ్ముడు	తమ్ముళ్లు
మొగుడు	మొగుళ్లు

5. విభక్తి ప్రత్యయాలు ;

సాంప్రదాయ శైలిలో ఆన్ని విభక్తి ప్రత్యయాలు అనునాసికంతో అంతమౌతాయి. అచ్చుతో కలిసినప్పుడు న గా మారుతుంది.

డు తో అంతమైన మనుష్య వాచకాల చివరి డు పోతుంది. విభక్తి ప్రత్యయాల ముందు ని వస్తుంది. మూడో శైలిలో పీటి చివరి అచ్చులోపించి డ న తో కలిసి ణ్ణ గా మారుతుంది. రెండో శైలిలో ఎక్కువగా చివరి అచ్చు ఇ గా మారి ని చేరుతుంది.

రాముడు	రాముని	రాముడిని, రాముణ్ణి
భీముడు	భీమునిని	భీముడిని, భీముణ్ణి

సాంప్రదాయ శైలిలో ఈక్రింది సందర్భాల్లో అచ్చులు లోపించవు.

1. డు తో అంతమైన పదాలు – ద్వితీయ ను ముందు పరానుబంధమైన తో ముందు, సప్తమి పరానుబంధమైన లో ముందు.

2. రు, రి లతో అంతమైన పదాలు – ద్వితీయ ని ముందు – సప్తమి లో ముందు.

3. లి తో అంతమైన పదాలు – పరానుబంధమైన తో ముందు

4. టు, టి, అటి తో అంతమైన పదాలు–సప్తమీ పరానుబంధమైన లో ముందు ముందు అచ్చు లోపిస్తుంది.

రాముల ను	రాముల్ని
పాల లో	పాల్లో
కారు లో	కార్లో
చేతి తో	చేత్తో
వేటి లో	వేట్లో

ద్వితీయా విభక్తి :

ద్వితీయా విభక్తి ప్రత్యయం ముందు ని అనే ఆగమం డ తో అంతమైన మనుష్య వాచకాలతో వస్తుంది. మూడోశైలిలో వీటితో ణి అనే ప్రత్యయం ప్రచురంగా కన్పిస్తుంది :

భార్గవుడు	భార్గవుని
యోగ్యుడు	యోగ్యుని
గోపాలుడు	గోపాలుణ్ణి

మూడో శైలిలో ద్వితీయా చతుర్థి విభక్తి ప్రత్యయాలు – కొన్ని సర్వనామాల్లో తప్ప మిగతా అన్నిచోట్ల ని. కి లు. అందు, ఎందు, ఇందు లకు మాత్రం కు చేరుతుంది :

లక్ష్మికి	సీతకి
లతని	చెట్టుని

ము తో అంతమయ్యే నామవాచకాల్లో చివరి ము లోపించి, న అనే సప్తమీ ప్రత్యయం సాంప్రదాయ శైలిలో ఎక్కువగా వస్తుంది. అలాగే సప్తమిలో అ అనే ప్రత్యయం కూడ కొన్నిట్లో కన్పిస్తుంది.

లోకమున	లోకములో	
కొగిట	నొసట	ఇంట

ఎదుట　　పడమట　　అంతట

ఇంతట　　ఎంతట

బహువచనంలో కొన్నిచోట్ల :

చేతుల బెట్టుకొందురు

కన్నుల

మా కడుపుల బుట్టిన

మూడో శైలిలో అక్కడక్కడ ల్లో, ఓ అనేవి సప్తమి పరాసంబంధాలుగా వాడుతారు :

1. ల్లో

చెట్లల్లో　　రాళ్లల్లో

2. టో

నోట్టో　　సందిట్టో

షష్ఠీ విభక్తి ప్రత్యయం – ఈ క్రింద సూచిన వాటిలో ఇ షష్ఠీ విభక్తి ప్రత్యయం. సాంప్రదాయ శైలిలో ఇవి ఎక్కువ. వీటిలో కొన్ని పదాలు మిగతా రెండిట్లో కూడ ఉన్నాయి :

ఊరు	ఊరి
చేను	చేని
మేను	మేని
దావల	దావలి
కాలు	కాలి
వ్రేలు	వ్రేలి
చోటు	చోటి
ఆలు	ఆలి

మనుమరాలు		మనుమరాలి
అక్కడి	ఇక్కడి	ఎక్కడి

సంబోధన ప్రథమలో పదం మొదట ఓ అనే రూపం యొక్క ఉపయోగం సంప్రదాయ శైలిలో వాడకం ఎక్కువ.

ఓ యమ్మా

మూడో శైలిలో కొన్ని పదాల చివరి అక్షరం లోపించి కొన్నింట్లో పక్క అచ్చు దీర్ఘాన్ని పొందడం, కొన్నిట్లో చివరి అక్షరం పోయి ఈ చేర్చడం జరుగుతుంది :

అరుణా	అరూ
విజయా	విజీ
రజనీ	రజీ

5.6 : సర్వనామాలు :

మధ్యమ పురుష సర్వనామం నీపు బదులు నువు, నువ్వు అనేవి మూడో శైలిలో ప్రచురంగా వాడుతారు సాంప్రదాయ శైలిలో ఈపు అనే రూపం కూడ ఉంది. ఆత్మార్థక సర్వనామమైన తాను యొక్క వాడకం రెండు మూడు శైలుల్లో తక్కువ.

ద్వితీయా విభక్తిప్రత్యయం ముందు సాంప్రదాయ శైలిలో మిమ్ము, మమ్ము అనే రూపాలుంటాయి. మిగతా రెండింట్లో మిమ్ము, మమ్ము అనే రూపాలుంటాయి :

మమ్ములను	మిమ్ములను
మమ్మల్ని	మిమ్మల్ని

5.33: ద్వితీయా, చతుర్థీ విభక్తి ప్రత్యయాల ముందు మొదటి శైలిలో ను, కు, రెండు మూడు శైలుల్లో సాధారణంగా ని, కి :

తనను	తనకు	తనకు
తనని	తమకు	తనకి

ఆతను, ఇతను, ఆయన, ఈయన అనే సర్వనామాలు సాంప్రదాయ శైలిలో అరుమ, రెండు మూడు శైలుల్లో వీటిని ప్రచురంగా వాడుతారు.

వాడు – వీడు అనే సర్వనామాలకి, సాంప్రదాయ శైలిలో వాండ్రు, వీండ్రు అనే బహువచన రూపాలు కూడ ఉన్నాయి. మూడు శైలిలో వాళ్లు – వీళ్లు అనే రూపాలు ఉన్నాయి :

సర్వనామాల్లో కూడ, డు తో అంతమయ్యే సర్వనామాలు ద్వితీయలో రూపాలు ఈ విధంగా ఉంటాయి :

వాడు	వానిని	వాడిని	వాణ్ణి
వీడు	వీనిని	వీడిని	వీణ్ణి

అన్ని, ఎన్ని, ఇన్ని, కొన్ని మొదలైన సర్వనామాల్లో సంప్రదాయ శైలిలో – ంటి అనేది విభక్తి ప్రత్యయాల ముందు మిగతా రెండిటిలో – ఈటి అనేది కూడ చేరుతుండి.

అన్ని	అన్నింటికి
కొన్ని	కొన్నింటికి

5.7 : సంఖ్యా వాచకాలు :

సాంప్రదాయక శైలిలో పది అనే దానికి పదున్ – అని 11, 16, 17, 18 లతో పండ్ అని 12 తో, పది అని 15 తో, పదు అని మిగతా చోట్ల ఉంటుంది:

పదునెనిమిది	పదిహేను

సాంప్రదాయ శైలిలో పది యొక్క రూపంగా – 20, 60 లతో వది 30 తో ప్పది 70 లో–బ్బదిమిగతా అన్నిచోట్ల–బది పర్యాయ రూపాలుగా వస్తాయి.

ఇరువది	ముప్పది
డెబ్బది	ఏబది

ఇర, అర, ఎన అనేవి సాంప్రదాయ శైలిలో ఇరు, అరు, ఎను అనే రూపాలుగా ఉన్నాయి :

ఇరువది	అరువది	ఎనుబది
ఇరవై		

సాంప్రదాయ శైలిలో ఆర్డినల్ ప్రత్యయంగా అవ అనేది చేరుతుంది. ఇది మిగతా రెండిట్లో ఓ గా మారింది :

నాలుగవ	ఆరవ/ఆరో
ఐదవ	

సాం. శై లో సంఖ్యావాచకాల చివర ంట్, ట్ అనేవి విభక్తి ప్రత్యయాల ముందు చేరుతాయి : మిగతా రెండిట్లో ఇట్/ఈట్‌లు చేరుతాయి.

ఎనిమిదింటికి	తొమ్మిదింటికి
నాలుగిటికి	ఎనిమిదీటికి

5.8 : క్రియలు :

బడు – అనే క్రియ సాంప్రదాయ శైలిలో ప్రచురంగా వాడుతారు మిగతా రెండు శైలుల్లో దీని వాడుక చాల తక్కువ.

చేయించుకొనబడు

చేయించబడు

ఆత్మార్థక సహాయక క్రియ– కొంపరి రాతల్లో రెండు మూడు శైలుల్లో మొదటి అక్షరం నాదత పొందుతుంది. సాంప్రదాయ శైలిలో ఇటువంటిది జరగదు :

తీసుగెళ్లి నోరునొక్కుగుని
చేసుగుంటానంది వెనకేసుగొస్తుంటే

క్రియా రూపాలు :

పాడుము (ఏక) పాడుడు (బహు)

సాంప్రదాయ శైలి :

	ఏక		బహు
ఉ.పు :	పాడుదురు		పాడుదుము
	పాడెదను		పాడెదము
మ.పు :	పాడుదుపు		పాడుదురు
	పాడెదడు		పాడుదురు
ప్ర.పు :	పాడును		పాడుదురు
	పాడెడుని	పుం.స్త్రీ :	పాడెదరు

రెండు మూడు శైలులు :

ఉ.పు :		పాడుతాను		పాడుతాను
మ.పు :		పాడుతాము		పాడుతారు
ప్ర.పు :	పుం:	పాడుతాడు	పుం.స్త్రీ:	పాడుతారు
	స్త్రీ.న:	పాడుతుంది	న	పాడుతయ్

సాంప్రదాయశైలి :

ఉ.పు :	పాడితిని	పాడితిమి
మ.పు :	పాడితిని	పాడితిరి
ప్ర.పు :	పాడెను	పాడిరి

రెండు మూడు శైలులు :

ఉ.పు :		పాడాను		పాడాము
మ.పు :		పాడాపు		పాడారు
ప్ర.పు :	పుం :	పాడాడు	పుం.స్త్రీ :	పాడాడు
	స్త్రీ.న :	పాడింది	న :	పాడాయి

ఉ.పు :		పాడినాను		పాడినాము
మ.పు :		పాడినావు		పాడినారు
ప్ర.పు :	పుం:	పాడినాడు	పుం.స్త్రీ :	పాడినారు
	స్త్రీ.న:	పాడింది	న :	పాడినయ్

సాంప్రదాయశైలి	రెండు, మూడు శైలులు
పాడకుము	పాడక (కా)
పాడకుడు	పాడకండి
పాడవలెను	పాడాలి
పాడుదము	పాడుదాం
పాడుచు (న్)	పాడుతూ
పాడిన (న్)	పాడిన

5.9 : సాంప్రదాయ శైలిలో ధాతువుల చివరి ఉ – అద్యతనకాల ప్రత్యయమైన ద ముందు వికల్పంగాను, డి ముందు నిత్యంగాను – ఎ – గా మారుతుంది. చు తో అంతమయ్యే ధాతువుల ముందు, ను తో అంతమయ్యే (హ) ఆహఆ ల ముందు మార్పు జరుగుతుంది. ధాతువుల చివరి ఉ – ఎ గా మారినప్పుడు, మిగిలిన రూపంలో య్ – స్ గా మారుతుంది :

వెట్టెదను	వెట్టుదును
చూచెదను	వినెదను
చేసెదను	చేసెడిని

మను తప్ప, ను తో అంతమయ్యే ధాతువుల చివరి ఉ అద్యతనకాల ప్రత్యయమైన దు ముందు వికల్పంగాను, భూతకాల ప్రత్యయం టి ముందు నిత్యంగాను లోపిస్తుంది :

వినెదను	విందును
అనెదను	అందును
వింటిని	వింటిమి

లు తో అంతమయ్యే ధాతువుల, (మూడక్షరాలు కలవి) చివరి చు వ్యతిరేకార్థ ప్రత్యయమైన అ ముందు, ప్రార్థనాద్యర్థక ప్రత్యయమైన ము ముందు వు గా మారుతుంది :

పిలువను	పిలువము	పిలువవలెను

చు తో అంతమయ్యే ధాతువుల, వ్యతిరేకార్థక రూపాల చివరి చు, అద్యతన కాల ప్రత్యయమైన తు ముందు, లోపిస్తుంది. మిగిలిన రూపంలో, చివరి హల్లు ల,ర,న అయితే చివరి అచ్చు కూడ లోపిస్తుంది :

నిలిచెదను	నిల్తును	నిల్తుము
పిల్తును	పిలిపింతుము	

చ్చు లో అంతమయ్యే ధాతువుం చివరి చ్చు అఘాతకాల ప్రత్యయమైన చ్చు ముందు లోవిస్తుంది :

తెచ్చెదను తెత్తును వత్తును

చ్చు అనే క్రియకు, వ్యతిరేకార్థక అ ప్రత్యయంతో, ప్రార్థనాద్యర్థక ప్రత్యయంతోను, నిశ్చయార్థక ప్రత్యయంలోను చావు అనే రూపం కలిగి ఉంటుంది:

చూడవలెను పాడవలెను వినవలెను.

అ – అనే క్రియకు అఘాతకాల ప్రత్యయంతో – అయ్యే అనే రూపం, వర్తమానకాల ప్రత్యయమైన – ఇలితో అయ్, ప్రథమ పురుష ప్రత్యయమైన – ఎ తో ఆయ్, అయ్యెలు ఉంటాయి :

అయ్యెదను అయితిని ఆయెను అయ్యెను

సాంప్రదాయ శైలిలో మూడక్షరాలు కలిగిన, క్రియాధాతువుల్లో వ్యతిరేకార్థక ప్రత్యయమైన – అ ముందు రెండో అక్షరంలోని ఉ – అ గా మారదు :

అలుగు	విడుగు
పిలుచు	పిలువను
	పిలవను

ఉండు లోని చివరి అక్షరం భూతకాల ప్రత్యయమైన టి ముందు లోపిస్తుంది :

ఉంటిని ఉంటిమి

సాంప్రదాయశైలిలో ఇచ్చు అనే క్రియకు ప్రార్థనాద్యర్థకము తో ఇయ్య, ఇవ్వు అని రెండు రూపాలున్నాయి :

ఇయ్యుము ఇవ్వుము

యు తో అంతమయ్యే ధాతువుల చివరి అచ్చు లోపిస్తుంది, ఇ, ఎ లలో ప్రారంభమయ్యే ప్రత్యయాల ముందు య్ – స్ గా మారుతుంది :

చేసితిని　　చేసి

5.10 : సర్వనామ ప్రత్యయాలు :

రెండు మూడు శైలుల్లో సర్వనామ ప్రత్యయాలు సమానమే. కాని నపుంసక లింగంలో మూడవ శైలిలో చివరి అచ్చు ప్రచురంగా లోపిస్తుంది :

వస్తున్నాయి	వస్తున్నాయ్
పోతున్నాయి	పోతున్నాయ్

సంప్రదాయ శైలిలో క్రియా రూపాల్లో ప్రథమ పురుషలో లింగ విభక్తి లేదు వీటికన్నిటిలో ను అనేది సర్వనామ ప్రత్యయం :

చేనెను　　తినెను

సంప్రదాయ శైలిలో సర్వనామ ప్రత్యయాలు ఇ తో అంతమయి ఉంటాయి, రెండు మూడు శైలుల్లో ఉ తో అంతమయి ఉంటాయి :

నేను చేసితిని
వారు పాడిరి
మేము పాడితిమి

ప్రార్థనార్థకానికి రెండు రూపాలున్నాయి. ఏకాచ్చులతో మ్ము అనేది మిగతా చోట్ల ము అనేది :

తీసికొమ్ము	కమ్ము	రమ్ము
తెమ్ము	పొమ్ము	ఇమ్ము
పాడుము	వెళ్ళుము	తినుము

అభూతకాలంలో ఉత్తమ, మధ్యమ పురుషలలో డ అనేది – ఏ తో అంతమయ్యే రూపాలముందు, డు – అనేది ఉతో అంతమయ్యే రూపాల ముందు, ప్రథమ పురుష పుం.స్త్రీ. లింగ ప్రత్యయాల ప్రత్యయం లేదు. కొన్నిచోట్ల డు, డి అనేవి వస్తాయి. దు అనేది ను అనే సర్వనామ ప్రత్యయం తోను, ది అనేది ని అనే సర్వనామ ప్రత్యయం లోను ఉంటాయి :

చేసెదను	చేసెను
చేసెడిని	చేసెడును

భూతకాలంలో టి అనే ప్రత్యయం, ఉత్తమ మధ్యమ పురుషల్లోను, సు తో అంతమైన క్రియలతోను, ఇలి అనేది మిగతా చోట్ల, ప్రథమ పురుషలో ఎ – అనే ప్రత్యయం ఉంటాయి :

కంటిని	చేస్తిని	చేసెను
ఉంటిని		

వ్యతిరేక ప్రార్థనాద్యర్థకం సాంప్రదాయ శైలిలో అక్ (అక్ + ఉ) అయితే మూడో శైలిలో – అక్క–

చూడకు	చూడక	చెప్పించుకోక
	వాక్క–	పలక్క–

సాంప్రదాయ శైలిలో 'వలెను' చేర్చడం వల్ల నిశ్చయార్థకం ఏర్పడుతుంది మూడో శైలిలో – ఆలితోపాటు, ఆల, ఆలెకూడ చేరుతాయి :

పిలువవలెను	చేయవలెను
వినవలెను	కావాలె
చెప్పాలె	చెప్పాల

సాంప్రదాయ శైలిలో, చు అనేది శత్రర్థక ప్రత్యయం. తూ, టూ లతో పాటు తో, టో లు కూడ మూడో శైలిలో కన్పిస్తాయి :

చూచుచు	పాడుచు
వెడుతో	వింటో

సాంప్రదాయ శైలిలో – దము – అనేది హార్ట్‌టిక్ ప్రత్యయం. దాం, ద్దాం అనేవి మిగతా శైలుల్లో వాడతాం :

పిలువించుదము.

పిలిపిద్దాం.

ప్రార్థనార్థక బహువచనంలో రా అనే రూపం స్పష్టంగా మారుతుంది కొన్నిచోట్ల మూడో శైలిలో – రా దీర్ఘాన్ని కూడ పొందుతుంది :

పదండర్రా

ఏం జేస్తుందర్రా

సాంప్రదాయ శైలిలో ప్రార్థనార్థక బహువచనంగా డు, ండు అనే ప్రత్యయాల్ని కలిగి ఉన్నాయి :

రండు	తెండు
పాడుడు	దయచేయుడు
దీవించుడు	

లిపి ప్రకరణం

6.1 : నేటి తెలుగులో 32 లిపి సంకేతాలున్నాయి. వీటిని 5 విధాలుగా విభజించవచ్చు. అవి 1. అచ్చులు : 2. హల్లులు : 3. దీర్ఘం : 4. మహాప్రాణత : 5. నగహల్లులు. వుర్ణానుసార్వం, అర్ధాను స్వారం, విసర్గ అనేవి నగహల్లులుగా పరిగణించబడ్డాయి. ఈ మూడింటికి పర్యాయ రూపతలేదు.

6.2 : తెలుగులో అచ్చులను సూచించేవి 8 సంకేతాలున్నాయి. వీటిలోనే ఋ అనే సంకేతము గూడా చేర్చవచ్చు. కాని దీని ఉచ్చారణ చాలవరకు రు మాత్రమే. అచ్చులలో ప్రతి అచ్చుకు రెండు నుండి ఐదు పర్యాయ రూపాలున్నాయి. ఐసొలేషన్ (వృధ: కరణ) లో వాడబడే లిపి సంకేతం ముఖ్యమైనదిగాను, మిగతా సంకేతాలతో కలిపి వాడబడేవి గౌణ సంకేతాలుగాను చెప్పుకోవచ్చు. ఈ లిపి సంకేతాలు వాటి వ్యాప్తి యీ అధ్యాయంలో తెలిసికొందాం.

6 3 : అచ్చుల సంకేతాలు - వాటి పర్యాయ రూపాలు :

సంకేతము :	పర్యాయ రూపాలు :	
	ప్రాథమిక రూపాలు :	గౌణ రూపాలు :
1. 'అ'	అ	◌
2. 'ఇ'	ఇ	◌ి
3. 'ఉ'	ఉ	◌ు
4. 'ఎ'	ఎ	◌ె
5. 'ఒ'	ఒ	◌ొ

6. 'ఐ'	ఐ	ై
7. 'ఔ'	ఔ	ౌ
8. 'ఋ'	ఋ	ృ

6.4 : అచ్చుల పర్యాయ రూపాల వ్యాప్తి గురించి యీ క్రింది మార్పులు గుర్తించాల్సివుంది.

6.5 , హల్లు యొక్క పర్యాయ రూపానికి దానితో వచ్చే గౌణమైన అచ్చు పర్యాయ రూపానికి మధ్య స్థలం ఉంటుంది.

మహాప్రాణతతో కూడిన 'గ' (ఘ) ఏ అచ్చుతో కూడినా సరే
హ ఏ అచ్చుతో కూడినా సరే
ప ఫ ష న లు ఒ ఓ లు తప్ప ఏ అచ్చుతో కూడినా సరే :

ఘ	ఘనము
ప	పలక
ఫ	ఫలము
ష	షరాయి
న	నరము
హ	హల్లు

6.6 : ప ఫ ష న లు ఒ ఓ,ఔ లతో కలిసినపుడు వాటి గౌణ లిపి సంకేతం హల్లు యొక్క ప్రాథమిక సంకేతానికి అడ్డంగా రాయబడుతుంది.

'ప'	పాఠం
	ఫారం
	పౌగడు
	పోలిక
	పౌరుషం

'ష'	షావు
	షోకు
'స'	సాము
	సొమ్ము
	సోడా
	సౌకర్యం

6.7 : హల్లు యొక్క ప్రాథమిక సంకేతం ఐ 'ఉ' ఋ లతో కలిస్తే ఒక ఆభాస సంకేతం ఉంటుంది. ఈ ఆభాస సంకేతం ఐ అయితే ఆది ఏ తో సరూపంగా ఉంటుంది. ఉ తోను ఋ తోను అ తో సరూపత కలిగి ఉంటుంది.

'ఐ'	కైలాసం	మైలు
'ఉ'	కుట్టు	పుట్టు
	కూత	పూత
'ఋ'	కృప	కృారము

6.8 : మ, య, సా ఌ ఔతో కలిసినపుడు అ తో సరూపమైన ఆభాస పదాంశము కలిగి ఉంటుంది.

'ఔ'	మ	మౌనము
	య	యౌవనము
		హౌసు

6.9 : ఓ అనే ప్రాథమిక లిపి సంకేతం మిగతా అచ్చులతో కలసినపుడు అ తో సరూపమైన ఆభాస సంకేతం ఉంటుంది.

ట	టీకా	టూకీ

6.10 : హల్లు యొక్క లిపి సంకేతం ఆభ్యంతర వ్యవధానం ముందు ఈ ఒక ఆభాస లిపి సంకేతం ఉంటుంది.

వాక్ భాస్కర్

6.11 : లిపి సంకేత పర్యాయ రూపాల వ్యాప్తి.

అ అనే ప్రాథమిక సంకేతానికి యీ క్రింది రూపాలున్నాయి.

ఆభ్యంతర వ్యవధానంలో దీర్ఘం లేనప్పుడు దీని రూపం (అ).

అచ్చు
అమ్మ

(ల) దీర్ఘంతో కూడినప్పుడు ఆభ్యంతర వ్యవధానంలో ఉండే రూపం.

ఆడు, ఆడు

(•) ట అనే హల్లుతో కలిసి ఉంటుంది.

టక్కు టక్కరి

ఖ బ ల గ న అ లతో అ ను సూచించే అచ్చు లేదు. ఒ, ఇ, లకు కూడా అ ను సూచించే అచ్చులేదు.

ఖరము
బడువు
లఘువు
గణము
యజ్ఞము
వేఙ్కటేశ్వరుడు

(ా) మిగతా అన్ని హల్లులతోను ఉంటుంది.

కలుపు
పడుపు
మలుపు
నలుపు

హల్లులతో కలసినపుడు దీర్ఘమైన అ కు యీ క్రింది పర్యాయ రూపాలున్నాయి.

ఱు ట మ య హా లకు తప్ప మిగతా అన్ని అక్షరాలకు ఆ దీర్ఘము వచ్చినపుడు తలకట్టు (ా) లోపిస్తుంది.

కాడు	పాడు
నాడు	వాడు

(ా) ట తోను ఱు మ య హ లతో ఉంటుంది.

టావు	మాయ
యాచన	హాలు

6.12 : ఆభ్యంతర వ్యవధానంలో ఇ అనే అచ్చుకి రెండు పర్యాయ రూపాలున్నాయి.

(ఇ) దీర్ఘము లేనప్పుడు :

ఇల్లు
ఇమ్ము

(ఈ) దీర్ఘముతో కూడినప్పుడు :

ఈడు
ఈల

దీర్ఘం లేనప్పుడు పదం మొదట్లో 'ఇ' కి ఉన్న రూపాలు నాలుగు క, జ, ఞ, డ, ణ, వ, ష, న, హ, మహాప్రాణంతో కూడిన – ప ద లతో వ్యాప్తికలిగి ఉంది.

కిటికీ	పిలుపు	సిరి
ఠీటకం	టీచరు	

(ం) చ, త, న, బ, మ, ల, ళ, ప, మహాప్రాణతతో కూడిన క, చ, బ లతో వ్యాప్తికలిగి ఉంది.

తిట్టు	చిట్టి	బిలము
చీర	నీరు	మీద

(ా) గ, ర. మహాప్రాణతతో కూడిన త, ద లతో కలిగి ఉంటుంది.

గిట్ట	రింగు	తీవి
గీరు	రీము	

(ి) ద, మహాప్రాణతతో కూడిన త, ద లతో కలిగి ఉంటుంది.

దిట్ట	ధీరుడు	దీపము

6.13 : ఆభ్యంతర వ్యవధానంలో ఉ దీర్ఘం లేనప్పుడు – దీర్ఘంతో కూడినప్పుడు ఒకే రూపం కలిగి ఉంది.

ఉప్పు	ఉక్కు
ఊరు	ఊపు

ఉ – నాలుగు రూపాల్ని కలిగి ఉంది.

(ఎ) ఓ, న, స, బ, ణ, మ, య, హ, మహాప్రాణతతో కూడిన – క, జ, బ లతో ఉంటుంది.

నుదురు	బుధుడు	ముక్కు–
మూడు	నూరు	టూరు

(ఏ) జ లో కూడినప్పుడు

జువ్వి	జూదము

(ఐ) ప, వ, మహాప్రాణతతో కూడిన ప తోను ఉంటుంది.

పువ్వు
పూర్వము

(ఒ) మిగతా అన్నిచోట్ల

కుక్క–	చుట్టు	సూర్యుడు
తూర్పు	దూరు	

6.14 : ఎ కి ఆభ్యంతర వ్యవధానంలో ఒకే రూపం కలిగి ఉంది.

ఎద	ఎద్దు
ఏరు	ఏడు

(ా) హల్లులతో కలిసినప్పుడు మూడు పర్యాయ రూపాలున్నాయి. జ, బ, న, ల, ళ తోను మహాప్రాణతతో కూడిన క, జ, బ లతోను

భెబ్బులి	లెక్క–లు
ఖేలనము	భేదము

(ె) ట తోను —

టెక్కు–	టేకు

(ఎ) మిగతా చోట్ల :

గెల	వెడ
గేదె	వేద

6.15 : (ఒ) వ్యవధానం ముందు ఒకే రూపం కలిగి ఉంది.

ఒకడు	ఒకటి
ఓడ్పు	ఓడు

(ా) క, గ, చ, డ, త, ద, మహాప్రాణతతో కూడిన చ, డ, త, ద, లలోను వస్తుంది.

కొంగ	దొంగ
కోటు	చోటు

(ూ) వ, ప, స, మహాప్రాణతతో కూడిన ప తోను వస్తుంది.

పొంగు	సొంపు	పోడు

(ో) మిగతా అన్ని చోట్ల —

జోడు

6.16 : (ఔ) కి వ్యవధానం ముందు ఒకే రూపం ఉంది.

ఔన్సు	ఔను

(ౌ) న, ఱ, ల మహాప్రాణతతో కూడిన క, ఱ లతోను,

నౌకడు	బ్రౌనుదొర

(్) చ, మహాప్రాణతతో కూడిన చ, జ లతోను వస్తుంది.

చొక

(ా) మిగతా అన్ని చోట్ల —

కౌముది　　పౌను　　గౌరవము

6.17 : ఐ – వ్యవధానం ముందు ఒకే రూపం కలిగి ఉంది.

ఐక్యము　　ఐదు

(ఁ) అక్షరానికి క్రింద

కైలాసము

పైనము

6.18 : (ఋ) వర్ణానికి రెండు రూపాలు – పదం మొదట్లో ఋ మిగతా చోట్ల – ృ.

ఋణము　　ఋషి

కృషి　　కృష్ణుడు

6.19 : దీర్ఘం :

దీర్ఘానికి రూపాలు –

(ా) పదం మొదట్లో ఆ

ఆనందము　　ఆయువు

(ా) క, గ, చ, త, ణ, ద, న, బ, ర, స, ప మహాప్రాణంతో క్రూడిన చ, చ, త, బ, ద బ లతోను —

కాలము　　గాలము

తాళము　　తాణా

(ి) హ తో కూడినప్పుడు

హారము　　హాయి

(ా) మిగతా హల్లులలో —

జాలరి　　టావు　　మాసము

ఘానము　　లాయరు

(ా) ఇ, ఎ లతో

ఈగ　　ఈత

ఊరు　　ఊలు

(ీ) య కాక మిగతా అన్ని హల్లులతో ఇ

కీలు　　వీలు　　చీలు

గీడు　　ధీ

(ా) య, మలతో వికల్పంగా —

యీత　　మీద/మీద　　మీరు/మీడు

(ా) ఉ, ఊ లతో కూడి ఉంటుంది.

కూర　　నూడు

పూలు　　పిత్కాణము

(ీ) ఎ, ఒ లతోను,

ఏడు　　ఏకము

కేసు　　వేయు

ఓడ ఓవిక

కోపము గోడ

మ. యలతో కూడినప్పుడు (ా ి)

మోకాలు యోగము

6.20 : దీర్ఘంలో హల్లులకు కలిగిన రూపాన్ని బట్టి హల్లుల్ని రెండు విధాలుగా విభజించవచ్చు. (1) దీర్ఘంలో అదే సంకేతాన్ని ఉప యోగించేవి. (2) భిన్నమైన సంకేతాన్ని ఉపయోగించేవి.

గ	గద
చ	చలి
జ	జడ
ట	టక్కు-
ణ	అణా
డ	డబ్బు
ప	పడు
బ	బడి
స	సడి
ష	షరాయి
ఱ	కట్ట
ళ	కళ

చ, ప, బ, స, ళ, లలో కుడి పైపు పెరిగిన సంకేతం గుర్తించాలి.

6.21 :

	కడవ
క్-	అక్క-
	వక్క-
	నక్క-

ఒ	కన్నము
	ఆయన
◌్య	అయ్యా
	రమణ
◌్ర	కర్ర
	లక్క
◌ు	అల్లుడు
	గళము
◌ు/◌్ల	కళ్లెము
	వల
◌్వ	తువ్వాలు
ఒ	మన్నిక
◌్మ	అమ్మ
	తల
◌్త	అత్త

6.22 : క, గ, చ, జ, త, ద, ట, డ, ప, బ, లు మహాప్రాణత కలిగి ఉండగలవు. అందులో క, గ, జ, ట, తలలకు ప్రత్యేక రూపాలున్నాయి. చ, జ, ద, ప, బ లు అదే రూపాల్ని కలిగి ఉంటాయి.

ఖ	క	ఖరము
ఘ	గ	ఘడియ
		గడియ

ు	ఋ	ఋషము
		జలగ
ె	ఐ	కంఠము
		పటము
ి	త	మిథిల
		తరము
	ఛ	చదువు
		ఛలము
	ఢ	కడవ
		ధృఢము
		అదను
		రథము
	ఎ	పలుకు
		ఫలము
	ఒ	బలము
		భర్త

అక్షరాల్లో రూపసామ్యం

చాలా భాషల్లోలాగానే తెలుగు అక్షరాల్లో కూడ రూపసామ్యం ఉంది. అయితే ఒక్క దీర్ఘాక్షరాలు, ఒత్తక్షరాల్లోతప్ప, రూపసామ్యతకు ధ్వని సామ్యతకు ఎటువంటి సంబంధం కనిపించదు. తెలుగు లిపిలో విభుంటు వరుస మాత్రం ధ్వనిసామ్యాన్ని బట్టి నిర్ణయించారు. అక్షరాల్లో రూపసామ్యం లిపిబోధనలో ఉపయోగంగా ఉంటుంది. ఈ క్రింది రూపసామ్యతను గమనించండి.

అ—అ ఆ ల త

ఇ—ఇ ఈ

ఎ—ఎ, వ, ప, ష, హ, మ, ఏ, ఫ, ఘ

ఉ—ఉ డ ద ఊ, ధ, ధ, థ

ఒ—ఒ, ఓ, ఔ, జ, ఙ, బ, భ, ఱు, ఱూ

ం—ం ర య, ళ ఈ ఝ

ట—ట, ఱ

స—స, న

విరామం: గుర్తులు

పదాలమధ్య విరామాన్ని సూచించడం రెండు రకాలు. 1. పదాలమధ్య ఖాళీస్థలం ఉంచడం 2. పదాలమధ్య విరామచిహ్నం ఉంచడం. ఈ క్రింది సూత్రాలు సాధారణ్యవ్యవహారంలో ఉన్నాయి. కాని యింతకంటె భిన్నంగా వాడే రచనలు కూడ ఉండొచ్చు.

1. పదంలోని చివరి హల్లు + అచ్చు —. మరోపదంలోని మొదటి అచ్చుతో కలిసినప్పుడు సాధారణంగా మొదటి పదంలో చివరి అచ్చు లోపిస్తుంది. అటువంటప్పుడు మొదటిపదంలోని చివరి హల్లు—రెండో పదంతో కలుస్తుంది.

తమ కొక నూతన నివాసం (తమకు + ఒక)

వా రెవరూ యీ విషయం అంగీ కరించరు

(వారు + ఎవరు)

2. రెండు పదాలు కలిసినప్పుడు య గాని, వ గాని ఆగమంగా వస్తే, య, వలు సాధారణంగా రెండోపదానికి చేరుతాయి.

హరిభవాని యింకా యిలా అంది

చేసిపెడుతూ వుంటాను

3. నామ బంధంతోగాని నామవాచకంతోగాని విభక్తి ప్రత్యయం గాని, పరానుబంధంకాని కలిసినప్పుడు వాటి తర్వాత విరామం ఉంటుంది.

ఆయనకు విశ్రాంతి లేకుండా చేస్తుంది

కూతురుకోసం వెతుక్కుంటూ వచ్చాడు

ఆమె గదిలో చూశాడు

4. క్రియావిశేషణ రూపాల్లో తప్ప అసమాపక క్రియారూపం తర్వాత

నదిలో నీరుంటే కాశీదాకా వెళ్తుంది

చేస్తూ కూర్చుంది,

5. ఓ, ఏ, గా మొదలైన ప్రత్యయాల తర్వాత

మాకెంతో సంతోషంగా ఉంది

మీరే చెప్పుకోండి

కొద్దిగా త్రాగింది

6. ప్రత్యయంతో కూడినా కూడకపోయినా, కర్తకర్మల తర్వాత
శైలజ మామ్మాలుగా

7. ఊనిక కోసం పదాల చివరి అచ్చులు దీర్ఘాన్ని పొందినప్పుడు
మీరెప్పుడూ అలా చెయ్యగూడదు
అందరూ తనకు కొత్తవాళ్లు

8. సంకలనాత్మక ప్రత్యయం, ఆ, ఈ, ఏ ల తర్వాత
ఆమెకూ రమేష్‌కూ
ఈ చప్పుడ్లు, ఆ కొత్తవ్యక్తి

1. సంకలనాత్మక ప్రత్యయం తర్వాత, ప్రార్థనాద్యర్థక రూపం తర్వాత
ముందెప్పుడూ యిలా చేయనులే
నీవుకూడా తిను కమలా

విరామ గుర్తులు :

1. ఫుల్‌స్టాప్ .
వాక్యంచివర, ఎబ్రీవియేషన్స్‌లో ప్రతి అక్షరం తర్వాత ఉంటుంది.
ఆమెపేరు కమ్మల.
కో. రా (కోడూరు రామచంద్రయ్య)

2. ప్రశ్నార్థక గుర్తు
ప్రశ్నల చివర ఉంటుంది.

ఎవరు చూస్తారు ?

ఆయన అంగీకరించారా ?

3. ఆశ్చర్యార్థక చిహ్నం :

ఆశ్చర్యార్థక వాక్యం చివర

పరోక్ష ప్రశ్న చివర

ఆశ్చర్యార్థకాన్ని వ్యక్తంచేసే అవ్యయం చివర

సంబోధన ప్రథమావిభక్తి రూపం చివర

కదా, గో, మొదలైన రూపాల చివర

ఆ అమ్మాయి శ్రీమంతుని కూతురట !

అతనికి పని చేశాయో లేదో !

కాబోలు !

నాయనా ! నాన్నగారూ !

ఉన్నారుగా !

అదుగో ! వాడు ఉమేష్ !

4. కామా :

ఎ) సంకలనాత్మక పదబంధాలలో ఒకో పదాన్ని విడదీసి చూపించడానికి

బి) పర్యాయపద బంధాలను వేరు చెయ్యడానికి

సి) చేదర్థక, క్త్వార్థక ప్రత్యయాల తర్వాత

డి) అవ్యయ ప్రత్యయమైన గా తర్వాత

ఇ) అప్పుడప్పుడు సంబోధన ప్రథమ తర్వాత

ఎఫ్) సంకలనాత్మక ప్రత్యయం తర్వాత

జి) ప్రత్యేకించి ఒక పదబంధాన్నిగానీ, పదాన్నిగానీ మీగతా వాక్యంతో విడదీసి చూపినప్పుడు

హెచ్) పరానుబంధం తర్వాత, ప్రార్థనాద్యర్థకం తర్వాత,

ఐ) అప్పుడప్పుడు వ్యతిరేక క్రియాజన్య విశేషణం తర్వాత

హేమాలిని, రమేష్

ఎక్కడా జీవరాసుల ఆలికిడిగాని, చప్పుడుగాని లేదు

చాలా సేపు నిశ్శబ్దంగా ఉన్నాక, అతను ఇలా అన్నాడు

నిజంగా, బహుమతులు యిచ్చిపుచ్చుకున్న వాళ్ళు

లేదమ్మగారూ, ఇక్కడే ఉంచాను

రమేష్‌కు, హేమకు

ముందురోజు, పెరుగూ కూరలూ కొనడానికి

పథకాలను గురించి, పెద్దవాళ్ళతో ఆలోచించడంలేదు.

ఇక వెళ్ళి నిద్రపొండి, నాన్నా

ఇన్నాళ్ళూ బిగ్గరగా నవ్వని, హేమాలిని ఇప్పుడు కప్పు ఎగిరిపోయేలా నవ్వుతుంది.

5. సెమికోలన్ :

చిన్న చిన్న వాక్యాలు వరుసగా చెప్పేటప్పుడు-ఒకోవాక్యం తర్వాత

శాస్త్రము లున్నవి; పురాణము లున్నవి; సమస్త కళ లున్నవి

6. కోలన్ :

ప్రత్యక్ష కొటేషన్, ఒకవిషయం క్రింద యిచ్చిన వివరాలు యిచ్చేముందు

ఆతను యిలా అన్నాడు : వీరు మధ్యాహ్నం యచ్చిన రూపాయి.

రమేష్ నవ్వాడు : చాలమంది మనుష్యులు యిలా చెప్పారు

అవి రెండు రకాలు :

1. ప్రత్యక్షం
2. పరోక్షం

6 హైఫన్ :

గొలుసుగా చెప్తున్న విషయాల్లో ఒక్కొక్క విషయాన్ని విడదియ్యడానికి

వ్రాయగా వ్రాయగా వ్రాత-పాడగా పాడగా బదము-వాగగా-వాగగా వక్తృత్వము

7. డాష్ :

ఎ) ఒక విషయాన్ని చెప్పినప్పుడు-అందులోని వివిధ పద బంధాల్ని విడదీయడానికి

బి) ఒక ఉపవాక్యం తర్వాత—మరో ఉపవాక్యం వచ్చినప్పుడు

సి) వాక్యం తటాలున ముగిసినప్పుడు

డి) సంతకం ముందు (కొన్నిట్లో)

ఇ) ఒకర్ని సంబోధించినప్పుడు (కొన్నిట్లో)

ఎఫ్) ప్రార్థనాద్యర్థకం తర్వాత (కొన్నిట్లో)

ఎన్ని ధర్మశాస్త్రములు — ఎన్ని దీనిజానాలయ
ములు—ఎన్ని వుస్తక శాలలు
తన్ను కలుసుకోడానికి—ఇంట్లోనున్న ముసలివాళ్ళ
కంటపడకుండా
ఒకవేళ బాబాయి వస్తే :..... నువ్వు—
— రమేష్
శ్రీమతి హేమాలినికి—
అతని పేరు చెప్పు

8. పెరేంథిసిస్ (కుండలీకరణం)
వాక్యంలో ఒక పదబంధాన్ని వివరించడానికి—అయితే యిది వాక్యంలోని భాగం కాదు.
సీయోగ్యతా పత్రములు (సర్టిఫికేట్) చూపమన్నాడు.

9. రెండేసి కొటేషన్ గుర్తులు (" ")
ఎ) మిగతా వాక్యం నుంచి డైరెక్టు కొటేషన్‌ను వేరుచెయ్యడానికి
బి) కొన్ని అన్యదేశ్యాయాలను, ధ్వన్యనుకరణ రూపాలను మిగతా వాక్యంనుంచి వేరుచెయ్యడానికి
"ఏమిటి యీవేళ తొందర నాన్నగారూ," అనడిగింది హేమ
"ఖళీ" అయినప్పుడు
"రైట్" మని

10. ఒక కొటేషన్ గుర్తు : (')
ఎ) వాక్యంలో ఏదైనా పదాన్ని పరిహాసధోరణిలో వాడినప్పుడు
బి) అన్యదేశ్యాయాలను వేరుగా చూపించడానికి
సి) కొటేషన్‌ను గుర్తించడానికి

నల్లవి 'బ్లాక్ హెడ్'ను జూచుటవల్ల
'నాచురల్ థిలాఫ్'లో ఏమ్. ఏను
ఆ'చీటీనీలోనికి దీసుకొని పో''మ్మని చెప్పింది

11 రెండు లైన్లు : (॥)డబుల్ స్లేషెన్
(కొన్నిట్లో) ఇంటిపేరును వేరుపరచడానికి
పా॥ లక్ష్మీనరసింహారావు

12. ఒకలైను (।) సింగిల్ స్లేష్
ఎబ్రీవియేషన్స్‌లో రాసినప్పుడు పేరు చివర
కా॥ కె।

13. చుక్కల వరుస (...)
తటాలున ఆగిన వాక్యం చివర
మరికొంత విషయం గురించి అడిగినప్పుడు
''ఏదో.....యిదిగా ఉంది
ఇప్పుడేంటి, ఇలా అంటావు.....''

14. హైఫన్లవరస (- - - - -)
పదానుబంధం చివరి అమ్మును పొడిగించి యింకా మరి
కొంత విషయాన్ని అన్వేషించినప్పుడు
ఉమేష్ అంటాడూ - - - - ''

15. కోలన్—డాష్ (:—)
ఏదైనా విషయాన్ని వివరించి చెప్పేటప్పుడు
వేటినైనా వివరించి చెప్పేటప్పుడు వాటి వరుసక్రమాన్ని
చెప్పేటప్పుడు
ఓక విషయం గురించి చెప్పబోయే ముందు-
పర్యవసాన మేమనగా :— శస్త్ర చికిత్సవలన
నాలుగవది :—కూలికి గ్రంథమెప్పుడు రాయకూడదు
జరిగిన ఒక వృత్తాంతం చెప్తాను :—

కొన్ని వ్యాకరణ ప్రత్యయాల పౌనఃపున్యాలు
(పత్రికలలో)

1. బహువచన ప్రత్యయం	ర	- 1
	లు	- 288
	ఆలు	- 78
ల్లు + అ	ల్ల	- 9
	ల	- 215
ఇంగ్లీషు సు + అ	న	- 8
	సు	- 4
2. విభక్తి ప్రత్యయాలు :		
ద్వితీయా	ని	- 115
	ను	- 117
(ను + ఏ)	నే	- 124
చతుర్థి	కి	- 172
	కు	- 242
	కీ	- 10
	కూ	- 5
(కు + అ)	క	- 114
పంచమి	ఇ	- 59
	అ	- 224
సప్తమి	ఆ	- 13
	న	- 35

3. పరానుబంధాలు ; అవ్యయాలు

తో	- 78	ఇట్లా	- 2
లో	- 354	ఇంకా	- 13
లోన్	- 46	అయినా	- 1
చేత	- 7	ఆర్యా	- 5
కన్న	- 1	అంతా	- 1
నుండి	- 15	తాలూకా	- 3
పాటు	- 1	పై	- 2

అట్ట	- 2	వల్ల	- 21
క్రింద	- 2	వలన	- 2
ఆ	- 23	లేదు	- 9
వెలుపల	- 1	కాదు	- 9
కదా	- 3	రాదు	- 1
గుండా	- 2	ఓ	- 9
కంటె	- 1	ఊ	- 16
మీది	- 1	ఈ	- 10
గురించి	- 6	ఆ	- 32
గూర్చి	- 10	ద్వారా	- 1
కూడా	- 39	చాల	- 1
ద్వారా	- 5	చాలా	- 2
వరకు	- 10	పట్ల	- 5
అట్లు	- 15	కోసం	- 5
అట్టు	- 3	గా	- 167

4. క్రియాప్రత్యయాలు :

ఉ	- 12
అని	- 204
అసి	- 61
ఇ	- 150
తూ	- 40
టూ	- 4
చూ	- 1
ఏ	- 83
తె	- 17
తే	- 9
అకుండా	- 9
అక	- 27

ఉపయుక్తగ్రంథాలు :

చిన్నయసూరి, పరవస్తు 1857	బాల వ్యాకరణం సత్యనారాయణ బుక్ డిపో, రాజమండ్రి.
చిన సీతారామస్వామి శాస్త్రి, పట్టుల 1952	ఆంధ్ర వ్యాకరణ సంహితాసర్వస్వము వాల్యూములు- 1, 2 ఆంధ్ర విశ్వకళాపరిషత్, వాల్తేర్
1959	బాల వ్యాకరణోద్యోతం - ప్రచురణ: శ్రీమతి కాకరవర్తి వెంకటసీతమ్మ; విజయనగరం.
గురుమూర్తి శాస్త్రి రావిపాటి 1951	తెలుగు వ్యాకరణం, పోవిళ్ళ రామస్వామి శాస్త్రులు, వెన్నపట్నం.
నన్నయ భట్టారక 1987	ఆంధ్ర శబ్ద చింతామణి రామస్వామి శాస్త్రులు & సన్స్, మద్రాసు
రామకృష్ణయ్య, కోరాడ 1966	సంధి (మద్రాసు)
సత్యనారాయణ, విశ్వనాథ 1963	ఆంధ్రక్రియా స్వరూపమణి దీపిక - ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి - హైదరాబాద్
శేషగిరిశాస్త్రి ఎ యమ్.	అర్థానుస్వార తత్త్వము, ప్రచురణ: వేదం వెంకట రాయశాస్త్రి అండ్ బ్రదర్స్, మద్రాసు.
వేంకటరాయశాస్త్రి, వేదం 1951	తెలుగు లఘువ్యాకరణము - పోవిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్ మద్రాస్
వెంకటరమణ శాస్త్రి, డుప్యూరి	రమణీయము - బాలవ్యాకరణ సమీక్ష, నందినీ మందిరం, విశాఖపట్టణం
సి రామారావు - 1975	తెలుగు వాక్యం. ప్రథమ ప్రపంచ మహాసభలు ప్రచురణ
Arden : A. H. 1927	A progressive grammar of Telugu Language Society for promoting Christian knowledge Madras
Caldwell, Rev. Robert	A Comparative Grammar of the Dravidian or South Indian family of languages.

Kelly Gerald 1959 — Telugu Vowel Phonemes Indian Linguistics, Turner Jubilee volume PP. 146-158

Krishna Murty Bh. 1961 — Telugu Verbal bases. University of California, publications in Linguistics, vol. 24. University of California Press : Berkely Los Angeles.

Sandhi in Modern Colloguial Telugu, Taraporewala Memorial Volume Indian Linguistics. I. L. Vol. 17 pp. 118 - 188.

1965 — The History of vowel length in Telugu verbal bases JAOS LXXV pp. 337.

Krishna Murty, Bh, Sivananda Sarma, P. 1968 — A Basic course in Modern Telugu, Pub. Bh. Krishna Murty Hyderabad-20

Leigh Lisker 1963 — An introduction to Spoken Telugu American Council of learned Societies, New York.

Mahadeva Sastry, K — A Historical Grammar of Telugu D. Litt. Dissertation, submitted to Calcutta University, Calcutta.

1954 — Intensive and inclusive compounds, Indian Linguistics, Vol. XIV pp. 494-502 Jules Block Memorial volume.

1955 — Derivation of verbal forms in Modern Telugu, Indian Linguistics. Chatarjee Jubilee volume 290-301.

1955-56 — Telugu Language of the Inscriptions of 12th century A. D. I. L, pp. 13-18 vol. XV

1955-56 — Telugu Language of the Inscriptions 13th century A.D. I.L. pp. 19-26, vol. XV

Master Alfred 1947 — Introduction to Telugu Grammar Lazac & Co. Ltd. London.

Morris Henry 1896	Simplified Grammar of the Telugu Language Kegan Paul, Trench, Trubner and Co.' Ltd., London.
Reddy G. N.	Etymology of some Telugu words I. L. vol. XV.
1966	A study of Telugu Semantics Sri Venkateswara University, Tirupati.
1948	Telugu philology, part I verbs pub. Vedam Venkata Rama Sastry & Bros. Madras.
1949	Telugu Philology part II, Orthography & Etymology, Vedam Venkata Raya Sastry-Madras.
Suryanarayana J 1966	A Study of Telugu Compounds Sri Venkateswara University, Tirupati.
Subramaniam S. V. 1955	Telugu Loans in Tamil, Ind'an Linguistics Chaterjee Jubilee volume pp. 179-86
Shankara Bhat D N. 1963	Review, Telugu verbal bases of Krishna Murty Bh I.L vol 24 pp. 129-36.
S Joberg, Andre F 1962	Co-Existent phonemic systems in Telugu - A Socio-cultural Perspective, word vol 18, pp. 269-19.
1966	Review Telugu verbal Bases Language Dec. 43 pp. 838-46.
Venkata Rao, N.	Ellis Dissertation on the Telugu Language, Reprinted from the Annals of oriental Research, Un versity of Madras, vol. XII,

Other writings of the author

BOOKS

Telugu - An Intensive Course
Publication of the Dravidian Linguistic Association, series No. 2. 1971

Telugu Grammar - A descriptive study of the modern literary Telugu - Ph.D. Thesis Published 1971

ఆధునిక కూలిక 1981

Learn Modern Telugu, Series 1, 2 & 3 1981

ఆధునిక తెలుగు వ్యాకరణం 1981

PAPERS

A note on the Srikakulam Dialect of Telugu Linguistic Survey of India Bulletin, September, 1968 Ed. D.N.S. Bhat. 1968

"Karaka" concept and its relevance to structural semantics: Prof. P. K. Narayana Pillai Felicitation volume 1970

Is morphophoneme a pseudophoneme, Proceedings of the first All India Conference of Dravidian Linguists Ed. Prof. V. I. Subramoniam et. al 1971

Socio-linguistics - A Survey of methods seminar papers in dialectology Ed. Prof. V. I. Sudramoniam, et. al 1973

Goals of Langnage learning - Seminar Papers in Language teaching methods. Ed. Prof. V.I. Subramoniam et. al 1975

A note on the Trivandrum dialect of Telugu proceedings of the 2nd All India Conference of Dravidian Linguists 1972

Ethnographic semantics of the word 'dharma' in Kannada. Seminar-cum-workshop papers in socio-linguistics. Ed. Dr. D.P. Pattanayak 1973

తెలుగులిపి - సంస్కరణ - నవభారతి 1978

Language Loyalty of the Telugu bilinguals in Trivandrum, Functional Telugu Seminar - Telugu Akademi 1975

Cognate method : Some theoretical aspects Seminar on teaching methods CIIL, Mysore 1975

Socio - Linguistics and language teaching: Seminar on teaching methods, Dept. of Linguistics, Trivandrum 1975

Some observations on sound change - the VI all India conference of Dravidian Linguists 1976

Harijan Dialect of Srikakulam - Studies in Dialectology, Department of Linguistics, University of Kerala, 1976

On accounting Linguistic variation, Pakha Sanjam, special issue, Punjab University, Patiala 1982

Address system in a Telugu Village Class/caste consciousness, Proceedings of the Seminar on sociolinguistics, Telugu Akademi, Hyderabad 1977

Social mobility and language variation, seminar papers in Sociolinguistics, Annamalainagar. 1977

Language and Social stratification, Indian Linguistics, Poona 1978

Telugu Dialects - Telugu Vaani, International Telugu Institute (I. T. I) 1977

Modern Telugu Verb - Telugu Vaani International Telugu Institute 1978

Nominals in Modern Telugu - Telugu Vaani 1978

తిరువనంతపురంలో తెలుగు - భారతి 1978

Aadhunika praamaaNika telugu - Telugu Language, International Telugu Institute, Hyderabad 1981

daakSinaatyabhaaSalapai telugu bhaaSaa prabhaavam - Navabhaarati, March 1979

neeṭi teluguloo samaasa nirmaaNamu - presented at the seminar on grammatical theories S.V.University. Tirupati, March 1982

Teaching prose and poetry - the need for bifurcation in the educational curriculum Telugu language, I.T.I., Hyderabad 1982

తెలుగు లిపి బోధన - తెలుగు ఉపాధ్యాయుడు

అంతర్జాతీయ తెలుగు సంస్థ, హైదరాబాదు 1979

The role of Language Teachers in Nation Building 1982

Telugu Phrase, Telugu Vaani I.T.I. 1979

Telugu Sentence, Telugu Vaani I.T.I. 1979

Reviews

A Basic course in Telugu 1971
By. Prof. Bh. Krishna Murty and
Sri P. Sivananda Sarma

Karimnagar Dialect of Telugu, 1973
Ed. Dr. B. Radha Krishna, I J DL

Conversational Telugu by Sri J. V. Sastry, 1977
Etc. I J D L

Edited :

Teaching of Indian Languages, 1976
Assistant Editor. Uni. Kerala

Telugu Teacher, 1979

Telugu Language 1981
1 & 2 International Telugu Institute
Associate Editor

Proceedings of the Academic sessions of the
2nd world Telugu Conference,
Kaulalumpur, Malaysia, Editor 1983

-:o:-



లిస్తుంది. 1977లో ముగ్గురు యిటాలియన్లకు, 1978లో ఒక రష్యన్‌కు వాలు గేసి మాసాలపాటు తెలుగు బోధించాం.

ఇతర రాష్ట్రాలలోను, ఇతర దేశాలలోను తెలుగు నేర్చుకొనే తెలుగు పిల్లలకోసం 6 తెలుగు వాచకాలు, పెద్దలు తెలుగు నేర్చుకోడానికి రోమనులిపిలో 8 రీడర్లు, ఆధునిక బాలశిక్ష, ఆధునిక తెలుగు వ్యాకరణం ప్రచురించాం పండుగలు-పబ్బాలు, మారిషస్‌లో తెలుగువాణి, బర్మాలో తెలుగువాణి, పిస్తారి కల్ బేబుల్స్ మొదలైనవి సంస్థ యితర ప్రచురణలు.

సదస్సులు-సభలు :

ఇతర రాష్ట్రాల్లోని తెలుగువారి సమస్యల గురించి చర్చించడం కోసం 1971లో ఒక సదస్సు నిర్వహించింది. 1978లో తెలుగు సమాజం, సంస్కృతి, భాష విషయమ్మీద మరో సదస్సు నిర్వహించింది. 1981లో మలేషియాలో రెండో ప్రపంచ తెలుగు మహాసభలు ఘనంగా నిర్వహించింది భారతదేశం నుంచి వెయ్యిమంది. మలేషియా. సింగపూర్, బర్మా. శ్రీలంక, మారిషస్, అమెరికా మొదలైన దేశాలనుండి మరో వెయ్యిమంది యీ సభల్లో పాల్గొన్నారు. ఇతరరాష్ట్రాల్లో ముఖ్యమైన పట్టణాల్లో సంస్థ స్మారకోపన్యాసాలు నిర్వహిస్తుంది.

తెలుగువాణి - గ్రాంట్లు :

సంస్థ ప్రారంభించి నప్పటినుంచి తెలుగువాణి అన్న పేరుతో మాసపత్రిక వెలువరుస్తుంది. ఇతర రాష్ట్రాలలోను, ఇతర దేశాలలోను తెలుగువాళ్ళ స్కూలు భవనాలకోసం, ఆడిటోరియంల కోసం, గ్రంథాలయాలఅభివృద్ధికోసం, సాంస్కృతిక కార్యక్రమాలకు సంస్థ యింతవరకు 80 లక్షల రూపాయలకుపైగా గ్రాంట్లు యిచ్చింది.

గ్రంథాలయాలకు పుస్తకాలు: సాంకేతిక కోర్సుల్లో సీట్లు:

ఇతర రాష్ట్రాలలో ఉన్న గ్రంథాలయాలకు సంస్థ పుస్తకాలు కొనుగోలుకు గ్రాంట్లు యివ్వడమే కాకుండా, ప్రతి సంవత్సరం 50 నుంచి 100 లైబ్రరీలకు పుస్తకాలు పంపిస్తుంది.

యం బిబి యస్., ఇంజనీరింగు, బి.ఎ.యస్.సి., వ్యవసాయం, హోం సైన్సులో ఇతర రాష్ట్రాలలోను, ఇతర దేశాల్లోను స్థిరపడిన తెలుగువారికి సీట్లు రిజర్వు చేయించింది. ఈ సీట్ల కోసం అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ప్రభుత్వంనుంచి సీట్లు మంజూరు చెయ్యడంతో సహాయ పడుతుంది

రచయిత గురించి .....

డాక్టర్ నున్నా సోమశేఖరమూర్తి 16-9-1943 లో జన్మించారు. 1966 లో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఎమ్.ఎ. తెలుగు 1970 లో పూనా యూనివర్సిటీ నుండి ఎం.ఎ., లింగ్విస్టిక్స్ పాసయ్యారు. 1971-73 సంవత్సరాల్లో కేరళ విశ్వవిద్యాలయం లో 'సోషియాలజీ' లో శిక్షణ పొందారు. 1968 లో డక్కన్ కాలేజీ, పూనా లో లింగ్విస్టిక్స్ లో రెండేళ్ళ డిప్లమో కోర్సు పాసయ్యారు. 1970 లో పూనా యూనివర్సిటీ నుండి 'తెలుగు గ్రామర్: ఎ డిస్క్రిప్టివ్ స్టడీ ఆఫ్ మోడర్న్ లిటరరీ తెలుగు' అన్న సిద్ధాంత వ్యాసానికి పి.హెచ్.డి. పొందారు. 1968-76 లో కేరళ విశ్వవిద్యాలయం లింగ్విస్టిక్స్ డిపార్ట్‌మెంట్ లో తెలుగు-భాషా శాస్త్రాల్లో పరిశోధనకు నాయకత్వం వహించారు. 1976 ఆఖరు నుంచి అంతర్జాతీయ తెలుగు సంస్థ లో భాషా, సాహిత్య, తర్జుమా విభాగానికి డిప్యూటీ డైరక్టరుగా పనిచేస్తున్నారు. భాషా శాస్త్రం మీద, తెలుగు వ్యాకరణం మీద వివిధ పత్రికల్లో 40 వ్యాసాలు వెలువరించారు. భాషాబోధన, సామాజిక భాషాశాస్త్రం వీరి ముఖ్యాంశాలు.

అంతర్జాతీయ తెలుగు సంస్థ

హైదరాబాదు-500 027

ఇండియా